epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

16-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 286, పేజీలు : 12 వెల : 6.50

గుంటూరు

fb.com/vaartha


PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

ఘట్టమనేని కృష్ణ.. తెలుగు సినీ జగత్తులో ఐదు దశాబ్దాలు పైగా ఒక సంచలనానికి మారు పేరు. 'టాలీవుడ్ జేమ్స్‌బాండ్'గా తెచ్చుకున్న పేరుతో 'పద్మభూషణు'డుగా ఎదిగిన తీరు.. సినీ రంగంలో కొత్తతరహా ప్రయోగాలతో ఎన్నో 'ఫస్ట్'లను సొంతం చేసుకొన్న కథానాయకుడు.. నటుడుగా, దర్శకుడుగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా బహుముఖ ప్రజ్ఞాశాలి. చిత్రసీమలో అందరి మెప్పు పొందిన వక్తిత్వం, రాజకీయ రంగంలోనూ రాణించిన విభిన్నత్వం.. తెలుగువారి హృదయాలలో అల్లూరి సీతారామరాజుగా కలకాలం నిలిచిపోయిన కృష్ణ కన్నుమూత సినీరంగానికి తీరనిలోటు.



# 'సూపర్‌స్టార్' కృష్ణ ఇకలేరు

'టాలీవుడ్ జేమ్స్‌బాండ్'గా తెలుగు చిత్రసీమలో 5 దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం

'సాహసమేనా ఊపిరి' అంటూ 350 పైగా చిత్రాలతో అలరించిన 'పద్మభూషణు'డు

అస్వస్థతతో చికిత్స పొందుతూ కన్నుమూత

నేడు హైదరాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు



మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## నివాళులర్పించిన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## ఒరిగిన నటశిఖరం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 15 ప్రభాతవార్త:** తెలుగు సినీమా జెమ్స్‌బాండ్, సాహసాల నటుడు సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ(80) ఇకలేరు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన సూపర్‌స్టార్ కృష్ణ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఆదివారం అర్ధరాత్రి దాటిన గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన కృష్ణ మృత్యువుతో పోరాడి మంగళవారం ఉదయం 4.09 నిమిషాలకు తుది శ్వాస విడిచారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన కృష్ణను కాపాడేందుకు డాక్టర్లు విఫలయత్నం ≫2

## మార్గదర్శి సహా చిట్‌ఫండ్ కంపెనీల్లో రాష్ట్ర వ్యాప్తంగా సోదాలు

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాష్ట్రరిజిస్ట్రేషన్ స్టాంపులశాఖ మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీతో సహా పలు సంస్థల కార్యాలయాల్లో విస్తృతంగా మంగళవారంఉదయం నుంచే సోదాలు నిర్వహిస్తున్నారు.బాగా పొద్దుపోయిన ఈసోదాలు జరుగుతున్నాయి. మార్గదర్శి,కపిల్‌చిట్ ఫండ్, శ్రీరామ్‌చిట్‌ఫండ్ సంస్థలకు చెందిన కార్యాలయాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి.ఈనాడు రామోజీ రావు అధినేత బంధువుల కుటుంసభ్యుల ఆధ్వర్యంలో నడుస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్స్ కంపెనీల్లోను సోదాలు జరుగుతున్నాయి.చిట్‌ఫండ్ ద్వారా సేకరిస్తున్న నిధులను చిట్‌ఫండ్‌కు కాకుండా ఇతర కార్యక్రమాలకు వినియోగిస్తున్న ఆరోపణలు రావడంతో ఈ సోదాలు జరుగుతున్నట్లు సమాచార రావడంతో వాణిజ్యపన్నులశాఖ ఈ తనిఖీలు చేపట్టింది.చిట్‌పండ్ డబ్బును చిట్‌సభ్యులకు ఇవ్వకుండా ఎక్కువ ఆశలు చూపించి తమ వద్దే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లన వడ్డీలాభం వస్తోందని నమ్మిస్తున్నారు. అలా చిట్టసంస్థలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించుకున్నట్లు అభియోగాలున్నాయి.చిట్‌ఫండ్ నిర్వాహకులు చిట్టు కట్టిన వారి డబ్బు అధికవడ్డీలకు ఇస్తూ దారుణంగా దోచుకుంటున్నట్లు అభియోగాలున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్‌పై సర్కార్‌కు లోక్‌సభ నోటీసులు జారీ

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి నరసాపురం ఎంపీ కలిదిండి రఘురామకృష్ణంరాజు చేసిన ఫిర్యాదుపై లోక్‌సభ స్పందించింది.ఈ ఫిర్యాదు స్పందించిన లోక్‌సభ ఈనెల 15రోజుల్లో నివేదిక సమర్పించాలని ఏపీ ప్రభుత్వానికి నోటీసులు పంపించింది. లోక్‌సభ స్పీకర్ అనుమతి మేరకు ఈ నోటీసులు పంపుతున్నట్లు లోక్‌సభ కార్యాలయం పేర్కొంది. ఎంపీ ఫిర్యాదుపై వివరాలను అందించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఏపీ డీజీపీకి నోటీసులు పంపిన లోక్‌సభ అధికారులు ప్రభుత్వం ఇచ్చే వివరణను ఫిర్యాదుదారుకు ఇచ్చేందుకు అంగీకరిస్తారో లేదో కూడా సమాధానం ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారంటూ ఈ నెల 8న లోక్‌సభ స్పీకర్‌కు ఏపీ ఎంపి రఘురామ ఫిర్యాదు చేసారు.

## అత్యున్నత ప్రమాణాలతో విద్యాసౌకర్యాలు

### విద్య పూర్తయిన వెంటనే ఉద్యోగాలు



ఉపాధి కల్పించే దిశలో నైపుణ్యాభివృద్ధి కోర్సులు: సీఎం జగన్

**విజయవాడ.నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులు చదువులు పూర్తయిన వెంటనే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో ప్రభుత్వ కార్యచరణ ఉంటుందనిఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోను, జాతీయంగాను, అంతర్జాతీయం అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం విద్యార్థులకు అందించే దిశలో కార్యచరణ రూపకల్పనకు ఆయన అధికారులకు కీలకాదేశాలు అందజేసారు.అంతే కాకుండా ఆయా నైపుణ్యత రంగాల్లో ప్రావీణ్యత సాధించిన యువకులు రుణ సదుపాయం కల్పించి సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు సహకారం అందిస్తోంది.పారిశ్రామిక రంగంలో స్థానికంగా ఉన్న యువతకు 75శాతం అవకాశం కల్పించనున్నది వివిధరంగాల్లో మానవ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు.ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే దిశలో మన యువతను తీర్చిదిద్దాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను,పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవల ప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సీఎం జగన్మో హనరెడ్డికి అధికారులు వివరించారు.వివిధ రకాల కోర్సులకు సం బంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోరు ్సలు ఉన్నాయని అధి కారులు సీఎం జగన్‌కు వివరించారు.మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యా మ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు.పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు.పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి.కళాశాల ఉండే విధంగా రాష్ట్వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశా లల నిర్మాణం సత్వరం జరగాలి. అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు.కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉదో ్యగమో,ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇం దుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. భవ నాల నిర్మాణం అత్యంత నాణ్యంగా ఉండాలన్నారు. ఆకర్షణీయం గా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఉండే విధంగా రాష్ట్రంలో 25 కళా శాలల నిర్మాణం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కళాశాలకు తోడుగా మరో అయిదింటిని కలిపి మొత్తం 30 నైపుణ్యాభివృద్ధి కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నైపుణ్యాభివృద్ధి ≫2



## డిఇడి కాలేజీల గుర్తింపు రద్దు

### జీవోను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** డీఈడీ కాలేజీల గుర్తింపు రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోను ఏపీ హైకోర్టు కొట్టివేసింది మొత్తం 318 డీఈడీ కాలేజీలగుర్తింపును రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. కాలేజీల గుర్తింపు రద్దు ఆయా కాలేజీ యాజమాన్యాలు ఏపీ హైోర్టును ఆశ్రయించారు. ఎన్‌సీటీఈ భవిష్యత్తులో తాజా నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించి కాలేజీ యాజమాన్యాలు సకాలంలో జవాబుదారి తనాన్ని పాటించాలని హైకోర్టు సూచించింది. న్యాయసా ్థనం ప్రభుత్వం గుర్తింపు ఉత్తర్వులను కొట్టివేసినందున డీఈడీ కాలేజీలన్నింటికి గుర్తింపు లభించినట్లు తెలిపింది.ప్రభుత్వం డీఈడీ కాలేజీలను రద్దు చేయడంతో సెకండరీ గ్రేడ్ టీచింగ్‌లో అభ్యసన పొందాలనుకున్న పలువురు ఇబ్బందులు పాలయ్యే పరిస్థితి వచ్చింది.ఈ క్రమంలో డీఈడీ కాలేజీల యాజమాన్యాలను ఏపీ హైకోర్టులో ఫిర్యాదు చేసాయి. ఫిర్యాదుదారుల తరుపు న్యాయవాదుల,ప్రభుత్వ తరపు న్యాయవాదుల వాదనలను విన్న తరువాత డీఈడీ కాలేజీల గుర్తింపు రద్దు సరికాదని ఏపీ హైకోర్టు అభిప్రాయ పడింది.

## కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుందాం

### జి-20 సదస్సులో ప్రధాని మోడీ పిలుపు

ఇంధన సరఫరాపై ఆంక్షలను ప్రోత్సహించరాదన్న ప్రధాని



**బాలి, నవంబరు 15:** రష్యా దండయాత్రతో అతలాకుతలమైన ఉక్రెయిన్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొల్పేందుకు యావత్ ప్రపంచం సమష్టిగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జి-20 వేదికగా పిలుపునిచ్చారు. కొవిడ్ మహమ్మారి తర్వాత కొత్త ప్రపంచాన్ని సృష్టించే బాధ్యత మనందరిపైనా ఉందని ప్రపంచ దేశాధినేతలకు చాటిచెప్పారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జి-20 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని మోడీ మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, కొవిడ్ మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులతో పాటు పలు అంశాల గురించి వెల్లడించారు. ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ, దౌత్య మార్గాన్ని తిరిగి తీసుకురావడానికి మనంతా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని, గత శతాబ్దంలో రెండో ప్రపంచ యుద్ధం, ప్రపంచంలో పెను విధ్వంసం సృష్టించిందన్నారు. ఆ తర్వాత శాంతిని నెలకొల్పేందుకు అప్పటి ప్రపంచ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు మనవంతు వచ్చింది. వాతావరణ మార్పులు, కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులు ఇప్పుడు ప్రపంచంలో విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఈ పరిణామాలవల్ల ప్రపంచ సరఫరా శిధిలావస్థకు చేరుకున్నాయి. అందుకే మనమంతా కలిసికట్టుగా ఉండాలి. ప్రపంచంలో శాంతి, సామరస్యం, భద్రతను పటిష్టం చేసేందుకు సమష్టి సంకల్పంతో ముందుకెళ్లడం చాలా ముఖ్యం. బుద్ధుడు, గాంధీ మహాత్ముడు నడిచిన నేలపై 2023 లో జి-20 సదస్సు జరగనుంది. ఆ వేదికగా ప్రపంచ శాంతికి బలమైన సందేశం ఇస్తామని భారత్ నమ్మకంగాఉందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు.ఈ సందర్భంగా రష్యా చమురు, గ్యాస్ కొనుగోళ్లపై పశ్చిమదేశాల ఆంక్షల గురించి కూడా మోడీ ప్రస్తావించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అందువల్ల ప్రపంచ వృద్ధికి భారత ఇంధన భద్రత కూడా అత్యంత ముఖ్యమైనది.ఈ నేపథ్యంలో ≫2



మంగళవారం మీడితో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్ తదితరులు

## పేదలకు గృహ నిర్మాణం లక్ష కోట్ల మహాయజ్ఞం

### మొదటి అడుగు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిదే

రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్

**అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్తబ్యూరో:** రాష్ట్రంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం ఆషామాషీ వ్యవహారం కాదని, లక్ష కోట్ల ప్రభు త్వం చేస్తోన్న మహా యజ్ఞమని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న 21లక్షల ఇళ్ల కోసం నిర్మాణ వ్యవసాయం రూ.40,000 కోట్లు, భూసేకరణ వ్యయం రూ.25,000 కోట్లు, జగనన్న కాలనీలలో మౌలిక వసతుల కల్పన వ్యయం 34,000 కోట్లు, వెరసి దాదాపు లక్ష కోట్ల వ్యయంతో నిర్విరామంగా మహా యజ్ఞం జరుగుతోందన్నారు. రాప్తాడు మండలంలోని ఆలమూరు లే అవుట్‌ను సందర్శించిన అనంతరం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, గృహ నిర్మాణ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర, స్త్రీ శివు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీచరణ్, రాష్ట్ర హౌసింగ్ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.... ఈ మహా యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేయాలంటే అధికారుల సహకారం అవసరమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ఎన్నికలూ లేని సమయంలో ప్రభుత్వం గడపగడపకు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించే కార్యక్రమం చేపట్టిందని, అధికారులు సైతం ప్రభుత్వ అడుగుజాడల్లో నడిచి ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ-వార్డు స్థాయిలో వాలంటీరు వరకు ప్రతి ఒక్కరూ వాళ్ల స్థాయిలో క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా కోటి 30 లక్షల ఇళ్లు మంజూరైతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి కారణంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే 21 లక్షల ఇళ్లు మంజూరయ్యారు. అదే కృషి , అదే నిబద్ధత అధికారులు సైతం చూపించాలన్నారు.

**మొదటి అడుగు తోపుదుర్తిదే..** ఇళ్లు కట్టుకోలేని పేదల కోసం ప్రభుత్వమే ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకుని కాంట్రాక్టర్ల వద్దకు వెళితే గిట్టుబాటు కాదని ఒక్కరు కూడా ముందుకు రాని పరిస్థితి ఉండిందని మంత్రి తెలిపారు. అలాంటి సమయంలో రూ.2,15,000ల ఖర్చుతో ఇళ్ల నిర్మాణాలు చేపడు తామని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నిర్వహిస్తున్న సంస్థ ముందుకు రావడంతో మరో 350సంస్థలు ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యం ≫2

## వివేకా హత్యకేసు బదలీపై 21న సుప్రీం తీర్పు



**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకా నందరెడ్డి హత్యకేసును ఏపీ నుంచి వేరే రాష్ట్రానికి బదలాయించాలన్న పిటి షన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల21 తీర్పు వెలువరించనున్నది.ఈ కేసులో తమకు న్యాయం జరుగదని,సాక్షులపై తీవ్ర వత్తిడి తీసుకుని వస్తున్నా రని,ఇతర రాష్ట్రానికి బదిలీ చేయాలని హతుని కుమార్తె సునీత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే ఈ ఫిర్యాదుపై విచారించిన సుప్రీంకోర్టు తీర్పును ఈ నెల14న వెలువరించాల్సి వుంది.అయితే ఈ వ్యవహారంపై తీర్పును ఈ నెల 21న ప్రకటిస్తామని జస్టిస్ ఎంఆర్‌షా నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది.బెంచ్‌లోని మరో న్యాయమూర్తి అందుబాటులో లేనందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ ఎంఆర్‌షా తెలిపారు.మరో వైపు ఈ కేసులో కీలక నిందితుడు ఎర్ర గంగిరెడ్డికి ఇప్పటికే దిగువ కోర్టులో బెయిల్ మంజూరైంది.ఈ బెయిలను ఏపీ హైకోర్టు సమర్ధించింది.గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయా ≫2

వార్త, బుధవారం16 నవంబరు 2022



మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న పవన్ కళ్యాణ్



మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు



మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న చిరంజీవి

# 'సూపర్‌స్టార్' కృష్ణ ఇక లేరు

≫ చేసినా ఫలితం లేకపోయింది. ఆదివారం అర్ధరాత్రి 1.30 గంటలకు అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు సిపిఆర్ నిర్వహించి కార్డియాక్ అరెస్టు నుంచి బయటకు తీసుకువచ్చినా, మల్టిపుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో ఒక రోజంతా వెంటిలేటర్ మీద ఐసియులో మృత్యువుతో పోరాడారు. సూపర్‌స్టార్‌ను తిరిగి ఆరోగ్యంగా బయటకు తీసుకువచ్చేందుకు డాక్టర్లు ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మంగళవారం తెల్లవారుజామున 4.09 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా శరీరంలోని పలు అవయవాలు దెబ్బతిని, మల్టిఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆయన మృతిచెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. 1942 మే 31న గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో జన్మించిన సూపర్‌స్టార్ కృష్ణ అసలు పేరు ఘట్టమనేని శివరామకృష్ణ. 1964లో విడుదలైన తేనెమనసులుతో తన సినీ జీవితాన్ని ప్రారంభించిన కృష్ణ తెలుగు సినీచరిత్రలో నటశేఖరుడిగా, సూపర్‌స్టార్‌గా వెలుగొంది 340పైచిలుకు చిత్రాల్లో నటించారు. తెలుగు సినిమా అగ్ర కథానాయకుల్లో ఒకరైన కృష్ణ మరణంతో చిత్రపరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది. తెలుగు చలనచిత్ర రంగంలో సాహసాలకు పెట్టింది పేరు సూపర్‌స్టార్. తెలుగు చిత్రపరిశ్రమకు తొలి జేమ్స్ బాండ్‌సినిమా, తొలి కౌబాయ్ సినిమా, తొలి టెలిస్కోప్ సినిమా, తొలి 70ఎంఎం సినిమాను సూపర్‌స్టార్ కృష్ణ అందించారు. దీంతో చిత్రపరిశ్రమలో కృష్ణకు ప్రయోగాల హీరోగా, సాహసాల నటుడిగా పేరుంది. మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ప్రోద్బలంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2009లో పద్మభూషణ్ పురస్కారం అందుకున్న కృష్ణను ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్, ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, ఫిలింఫేర్ జీవితసాఫల్య పురస్కారాలు వరించాయి. సూపర్‌స్టార్ మరణవార్త తెలిసిన వెంటనే ఆయన కుటుంబసభ్యులు కుమారుడు మహేష్‌బాబు,కోడలు నమ్రత, కుమార్తెలు, సోదరుడు ఆదిశేషగిరి రావు తదితరులు మంగళవారం ఉదయమే ఆసుపత్రికి చేరుకున్నారు. డాక్టర్లతో చర్చించిన అనంతరం మధ్యాహ్నం 12.05నిమిషాలకు ఆసుపత్రి నుంచి నానక్‌రాంగూడలోని కృష్ణ నివాసం విజయకృష్ణ గార్డెన్స్‌కు పార్థీవదేహాన్ని తరలించారు. కృష్ణ మరణవార్త తెలుసుకున్న అభిమానులు భారీ ఎత్తున కాంటినెంటల్ ఆసుపత్రి వద్దకు చేరుకొని కడసారి చూసేందుకు ప్రయత్నించారు.

**ప్రముఖుల అశ్రునివాళి...**

సూపర్‌స్టార్ పార్థీవదేహానికి పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు నివాళులు అర్పించారు. నానక్‌రాంగూడలోని కృష్ణ నివాసానికి చేరుకున్న ప్రముఖులు సూపర్‌స్టార్ భౌతికకాయానికి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులు క్రిష్ణ పార్థీవదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు తెలంగాణ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాసయాదవ్, పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ, మాగంటి గోపినాథ్, మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, పవన్‌కళ్యాణ్, మోహన్‌బాబు, ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ తేజ్, అల్లు అర్జున్, రాజేంద్రప్రసాద్, నాగబాబు, దగ్గుబాటి రాణా, నాగచైతన్య, అక్కినేని అఖిల్, విజయ్ దేవరకొండ, రాఘవేంద్రరావు, సురేష్‌బాబు, దిల్‌రాజు, త్రివిక్రమ్, అడవి శేష్, తమిళ నటుడు శరత్‌కుమార్, కాసాని జ్ఞానేశ్వర్, కె.ఎ.పాల్, క్రిష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, విజయేంద్రప్రసాద్, ఆర్.నారాయణమూర్తి, గద్దర్,పలువురుసినీ,రాజకీయనాయకులు నివాళులర్పించారు.

**మంచి మిత్రుడిని కోల్పోయా: ముఖ్యమంత్రి కెసిఆర్**

సూపర్‌స్టార్ క్రిష్ణ పార్థీవదేహానికి నివాళులర్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మహేష్‌బాబును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ క్రిష్ణ మృతితో వ్యక్తిగతంగా ఓ మంచి మిత్రుడిని కోల్పోయానని అన్నారు. గతంలో ఎన్నోసార్లు క్రిష్ణ ఇంటికి వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ముక్కుసూటిగా మాట్లాడే మనిషి అని, విలక్షణ నటుడిగా గుర్తింపు పొందారన్నారు. క్రిష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని ఎన్నోసార్లు చూశా నన్నారు. క్రిష్ణ కుమారుడు మహేశ్‌బాబుతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

**నేను చూసిన మొదటి సినిమా క్రిష్ణ నటించిన తేనే మనసులు: చంద్రబాబు నాయుడు**

సూపర్‌స్టార్ క్రిష్ణ తెలుగు సినీ పరిశ్రమకు లెజెండ్ అని, తాను చూసిన మొదటి సినిమా క్రిష్ణ నటించిన తేనే మనసులు అని ఆంధ్రప్రదేశ్‌మాజీముఖ్యమంత్రి,టిడిపిఅధినేతచంద్రబాబు నాయుడు అన్నారు. నానక్‌రాంగూడలోని క్రిష్ణ నివాసం వద్ద సూపర్‌స్టార్ భౌతికకాయానికి నివాళులర్పించిన చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ఒరవడితో సినిమాలు తీయటంలో క్రిష్ణ ముందుండే వారని,తెలుగు సినిమా డేరింగ్ హీరోగా క్రిష్ణ పేరు తెచ్చుకున్నారన్నారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో తిరుపతిలో వచ్చిన కృష్ణను చూసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

**నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు...**

సూపర్‌స్టార్ కృష్ణఅంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉత్తర్వులు జారీచేశారు. జూబ్లిహిల్స్ మహాప్రస్థానంలో సూపర్‌స్టార్ అంత్యక్రియలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపడుతున్నారు. బుధవారం మధ్యాహ్నం అనంతరం క్రిష్ణ అంతిమ యాత్రప్రారంభం అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర కొనసాగింది, సాంప్రదాయ పద్ధతిలో, ప్రభుత్వ లాంఛనాలతో మహా ప్రస్థానంలో సూపర్‌స్టార్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# హీరో కృష్ణ మృతిపట్ల సీఎం జగన్ సంతాపం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** నటజీవితంలోనే కాకుండా నిజజీవితంలోను డేరింగ్, డాషింగ్ హీరోగా నిలిచిన కథానాయకుడు కృష్ణ అని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ట్విటర్ వేదికగాను,సీఎంవో నుంచి విడుదల చేసిన ప్రకటనల్లోను కృష్ణ మృతి పట్ల దిగ్భ్రాంతిని గురి చేసిందన్నారు. ఆయన మరణ వార్త అశనిపాతంలాంటిదన్నారు. కృష్ణగారు తెలుగువారి సూపర్‌స్టార్ అన్నారు.ఆయనే అల్లూరి, ఆయనే జేమ్స్‌బాండ్ అన్నారు. నిజ జీవితంలో కూడా మనసున్న మనిషి గా, సినీరంగంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న ఆయన మరణం తెలుగు సినీరంగానికి, తెలుగువారికి తీరని లోటన్నారు.మహేష్‌బాబుకు, కృష్ణగారి కుటుంబ సభ్యులందరికీ ఈ కష్టసమయంలో దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు. ఘట్టమనేని కుటుంబంతో వైఎస్ కుటుంబానికి ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైందని ఆయన గుర్తు చేసుకున్నారు. పార్లమెంటు సభ్యునిగాను ఆయన మంచి సేవలందించారన్నారు.

# డిసెంబర్‌లో పాదయాత్రకు కాంగ్రెస్ సిద్ధం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో బిజెపి అసమగ్ర విధానాలు,సీఎం జగన్ చేతగానిపాలనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో డిసెంబర్‌నుంచి పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు శాకే శైలజానాథ్ తెలిపారు.ముందుగా నిర్ణయించిన రూట్ మ్యాప్‌ను అనుసరించి ఏపీలో రాహుల్ పాదయాత్రను కొన్నిజిల్లాలకు పరిమితం చేసామన్నారు.అయినప్పటికి అనుహ్యంగా జనం తరలివచ్చారన్నారు.అధికారంచేపట్టిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని,విభజన హామీలు నేరవేస్తామని రాహుల్ హామీ ఇచ్చారన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందన్నారు. పార్టీ వచ్చే ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారుతుందన్నారు.సీఎంజగన్ ప్రధాని మోడీ చేతిలో బొమ్మలా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలుమళ్లీకాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారన్నారు.పార్టీలోకి పాతతరం నేతలు ఆహ్వానిస్తున్నామన్నారు.రాహుల్‌చర్యల్ని గమనించి యువతపార్టీకి స్వచ్ఛందంగా మద్దతును ఇస్తున్నారన్నారు.

# వివేకా హత్యకేసు బదిలీపై 21న సుప్రీం తీర్పు

≫ లంటూ సీబీఐ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.ఈ కేసు విచారణను ఈ నెల21కి జస్టిస్ ఎంఆర్‌షా వాయిదా వేశారు.

# తెలంగాణలో కొత్తగా 25 కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్15:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 25 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,914పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

## వారం - వర్జ్యం

16-11-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తీక మాసం, కృష్ణ పక్షం, కార్తె విశాఖ

అష్టమి తె.03-49; ఆశ్లేష సా.04-10

వర్జ్యం తె.05-16 ల

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# కెమికల్ లీక్‌తో అగ్నిప్రమాదం, ముగ్గురు దుర్మరణం

**కుటుంబాలను ఆదుకుంటాం: మంత్రి తానేటి వనిత**

**తూర్పుగోదావరి జిల్లా, నవంబర్ 15, ప్రభాతవార్త బ్యూరో:** దేవరపల్లి కొండగూడెం విజన్‌డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కెమికల్ లీకవ్వడంతో అగ్నిప్రమాదం సంభవించింది. ఫ్యాక్టరీలో బ్లాస్ట్ కావడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ అగ్నిప్రమాదంలో దుంగ మహిదర్, ఎంగాల రత్నబాబు, సత్యనారాయణ అనే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. పంచనామా నిమిత్తం మృతదేహాలను కొవ్వూరు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెల్సుకున్న రాష్ట్ర విపత్తుశాఖ మంత్రి, హోమ్‌శాఖ మంత్రి తానేటి వనిత ప్రభుత్వాసుపత్రికి తరలి వెళ్లారు. తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్త పరిచారు. అగ్నిప్రమాదం జరిగినట్లుగా అధికారులు మంత్రికి వివరించారు. నష్టపోయిన కుటుంబాలను ఆమె పరామర్శించారు. అగ్నిప్రమాద



ఘటన అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతిచెందిన వారి కుటుంబంలో ఒకరికి ఒక ఉద్యోగం, నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:15/11/22

| DAY - SINGAM SERIES Dr No:161 | DAY - KUIL SERIES Dr No:161 |
|---|---|
| 1st Prize Rs.100000/- 825924 | 1st Prize Rs.100000/- 326597 |
| 2nd Prize Rs.7000/- 68222 | 2nd Prize Rs.7000/- 40175 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01265 16703 39654 48479 53080 | 23522 28190 44493 47065 50639 |
| 72945 77914 78161 78382 99406 | 56389 58300 75100 85196 96465 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0030 0355 3124 3156 3489 5387 5869 | 1053 1543 1831 1927 2301 4839 5111 |
| 8855 9240 9708 | 7212 9620 9796 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0130 0853 2909 4557 6291 6357 7354 | 0115 2655 2898 4530 4656 6523 7795 |
| 7433 8342 8355 | 9068 9375 9541 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1807 3657 5511 6752 7921 8923 | 0010 1396 2717 4115 5885 7089 8486 |
| 0391 1824 3971 5549 6879 8007 8940 | 0049 1695 2817 4245 6015 7233 8611 |
| 0445 2133 4138 5550 6946 8074 8960 | 0071 1764 2824 4295 6028 7243 8709 |
| 0484 2149 4257 5712 6998 8077 9056 | 0188 1781 3014 4320 6078 7331 9042 |
| 0542 2269 4456 5871 7083 8078 9339 | 0363 1790 3182 4325 6346 7336 9115 |
| 0543 2431 4646 5916 7095 8229 9628 | 0397 2036 3185 4583 6393 7374 9391 |
| 0649 2788 4656 6082 7132 8339 9641 | 0419 2068 3363 4607 6496 7523 9455 |
| 0844 2814 4691 6274 7157 8352 9717 | 0517 2133 3393 5112 6522 7666 9518 |
| 1037 3060 4993 6368 7240 8399 9756 | 0673 2252 3419 5240 6674 7817 9767 |
| 1133 3278 5195 6384 7259 8441 9862 | 0686 2257 3494 5389 6723 7839 9812 |
| 1175 3293 5254 6462 7279 8545 | 0892 2322 3603 5459 6798 7894 |
| 1490 3309 5278 6523 7318 8568 | 0985 2333 3771 5494 6932 8015 |
| 1531 3352 5370 6544 7366 8752 | 0995 2395 3899 5750 6974 8028 |
| 1689 3497 5454 6639 7813 8773 | 1134 2537 3960 5855 7011 8123 |
| 1737 3629 5478 6696 7897 8863 | 1380 2593 4024 5861 7014 8378 |

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:15/11/22

| DAY - ROSA SERIES Dr No:161 | DAY - DEER SERIES Dr No:161 |
|---|---|
| 1st Prize Rs.100000/- 673759 | 1st Prize Rs.100000/- 942783 |
| 2nd Prize Rs.7000/- 06638 | 2nd Prize Rs.7000/- 25631 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14472 15410 20962 27304 60125 | 02609 03179 24699 33036 36136 |
| 60974 67072 79267 83966 92133 | 38059 46979 65296 90516 98182 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0202 1638 2371 2442 3605 3788 6802 | 0785 1484 2684 5466 6318 6611 7037 |
| 7532 9465 9772 | 7729 8202 8231 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0065 0262 2573 2958 3105 5796 6612 | 0394 0531 1599 1687 1716 3295 4633 |
| 7399 7471 7716 | 5740 5912 6447 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1548 2980 4031 6378 8420 9474 | 0108 1289 2831 4714 5781 7402 9249 |
| 0110 1585 3167 4171 6526 8424 9501 | 0131 1399 2835 4759 5945 7665 9425 |
| 0137 1610 3226 4605 6540 8426 9598 | 0135 1411 2842 4783 5961 7762 9491 |
| 0366 1634 3292 4655 6549 8536 9657 | 0197 1497 2879 4855 6016 7784 9537 |
| 0381 1792 3451 4666 6792 8568 9690 | 0391 1527 3048 4901 6480 7811 9569 |
| 0446 1797 3459 5079 7247 8624 9731 | 0419 1568 3125 5134 7041 7836 9641 |
| 0466 1932 3509 5168 7322 8816 9740 | 0481 1678 3163 5157 7129 7990 9666 |
| 0577 1976 3660 5234 7341 8858 9933 | 0638 1679 3222 5283 7144 8019 9786 |
| 0709 1987 3682 5495 7427 9024 9945 | 0697 1909 3352 5289 7231 8057 9907 |
| 0885 2127 3803 5997 7584 9073 9970 | 0783 1987 3353 5333 7268 8196 9984 |
| 0900 2137 3817 6093 7661 9109 | 0841 1993 3515 5353 7270 8420 |
| 1018 2468 3826 6221 7709 9161 | 0977 2269 3793 5383 7341 8566 |
| 1320 2523 3896 6291 7788 9349 | 0998 2396 3938 5448 7350 8574 |
| 1496 2608 3897 6311 8072 9410 | 1187 2533 3977 5524 7384 8581 |
| 1526 2741 4025 6319 8200 9417 | 1286 2764 4248 5553 7393 8592 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:15/11/22

| DAY - THANGAM SERIES Dr No:161 | DAY - VAIRAM SERIES Dr No:20 |
|---|---|
| 1st Prize Rs.100000/- 414935 | 1st Prize Rs.50000/- 328746 |
| 2nd Prize Rs.7000/- 10554 | 2nd Prize Rs.7000/- 22746 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22522 23699 27714 28661 29243 | 11565 14991 21889 25871 26580 |
| 36472 84795 91306 91757 94427 | 59039 77074 79232 83558 89497 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0403 0476 2191 2195 2413 5158 5756 | 0286 2732 4042 4961 4995 5717 7162 |
| 5944 6355 9638 | 7676 9262 9630 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0654 0659 2386 3101 4775 5451 5518 | 1154 1827 2945 3006 3137 3306 4132 |
| 6548 8492 9754 | 5222 5798 7865 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1462 2744 4120 5280 7230 8807 | 0002 1590 2710 4364 5648 7334 8864 |
| 0161 1540 2807 4392 5491 7235 8902 | 0004 1637 2713 4427 5737 7594 8868 |
| 0256 1597 2992 4432 5515 7260 8996 | 0132 1682 3384 4504 5835 7774 8890 |
| 0450 1646 3056 4440 5667 7345 9004 | 0503 1810 3459 4576 5978 7811 8981 |
| 0502 1737 3090 4573 5919 7410 9087 | 0602 1825 3554 4587 6175 7883 9271 |
| 0505 1897 3129 4593 5973 7465 9213 | 0722 1954 3583 4844 6269 7920 9386 |
| 0689 1934 3291 4653 6078 7493 9479 | 0751 2030 3646 4863 6398 7945 9444 |
| 0827 2047 3395 4865 6214 7737 9517 | 0936 2108 3744 5003 6493 7966 9725 |
| 0866 2332 3469 4895 6344 7800 9671 | 1199 2111 3928 5012 6556 8068 9845 |
| 1004 2487 3520 4901 6650 8181 9819 | 1228 2187 3965 5050 6562 8102 9905 |
| 1126 2490 3647 4940 6748 8533 | 1303 2286 4163 5061 6642 8311 |
| 1172 2535 3738 4945 6829 8556 | 1352 2297 4178 5073 6726 8338 |
| 1277 2582 3774 5089 6922 8587 | 1408 2346 4191 5299 6836 8449 |
| 1330 2625 3778 5092 7044 8605 | 1515 2410 4195 5352 7005 8495 |
| 1380 2692 4030 5216 7213 8625 | 1521 2441 4337 5559 7196 8829 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:15/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:161 | DAY - MANI SERIES Dr No:20 |
|---|---|
| 1st Prize Rs.50000/- 335163 | 1st Prize Rs.50000/- 561412 |
| 2nd Prize Rs.7000/- 83822 | 2nd Prize Rs.7000/- 11278 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12256 18883 24124 27711 34539 | 11400 17375 24519 27621 35475 |
| 35493 50251 68555 73150 79060 | 43274 57787 63479 65612 84362 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0746 4783 5002 6086 6092 7047 8233 | 1331 1846 3425 3660 5277 5416 5503 |
| 8482 9732 9744 | 7477 8430 8945 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2350 3268 3616 5287 5443 5761 6562 | 0101 0901 1414 2127 3232 4009 4932 |
| 7788 8963 9617 | 4985 7798 9616 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1129 2406 3922 5198 7791 8646 | 0038 2082 3325 5307 6332 7521 9187 |
| 0173 1264 2437 4103 5448 7888 8992 | 0126 2116 3379 5453 6365 7548 9204 |
| 0197 1289 2511 4156 5481 7894 9002 | 0373 2158 3440 5468 6392 7646 9375 |
| 0305 1413 2528 4203 5560 7916 9391 | 0462 2294 3495 5593 6448 7651 9479 |
| 0339 1543 2587 4222 5674 8021 9463 | 0482 2341 3524 5613 6568 8014 9526 |
| 0449 1551 2714 4394 5863 8046 9502 | 0649 2404 3618 5673 6717 8043 9535 |
| 0592 1566 2938 4492 5875 8055 9555 | 0746 2421 3777 5707 6827 8184 9623 |
| 0606 1601 3018 4499 6331 8105 9558 | 1144 2461 3786 5794 7004 8204 9863 |
| 0627 1971 3029 4528 6416 8145 9595 | 1356 2610 4241 5876 7006 8357 9895 |
| 0689 2020 3058 4598 6513 8280 9736 | 1669 3013 4273 5927 7122 8385 9957 |
| 0750 2042 3161 4786 7305 8298 | 1834 3048 4368 5979 7261 8957 |
| 0760 2075 3419 5045 7331 8455 | 1844 3151 4468 6201 7348 9008 |
| 1003 2225 3580 5068 7594 8481 | 1862 3160 4928 6225 7460 9051 |
| 1011 2354 3725 5099 7668 8543 | 2006 3201 5170 6279 7473 9055 |
| 1061 2401 3743 5144 7716 8546 | 2058 3310 5212 6310 7509 9173 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:15/11/22

| DAY - KUMARAN SERIES Dr No:161 | DAY - VISHNU SERIES Dr No:161 |
|---|---|
| 1st Prize Rs.50000/- 622918 | 1st Prize Rs.50000/- 234815 |
| 2nd Prize Rs.7000/- 42829 | 2nd Prize Rs.7000/- 73690 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25760 33353 36597 37550 43391 | 19536 22890 26609 36752 44442 |
| 45465 46004 48367 72823 81792 | 46837 70491 76284 84724 97338 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2243 3817 3843 5069 5357 5635 7612 | 0638 1032 2468 2551 2911 5008 5873 |
| 8153 9713 9787 | 6920 7191 7263 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0368 0886 1042 1576 2219 2539 3745 | 1634 2618 2634 4947 5830 6933 7559 |
| 4694 5609 9957 | 7724 8774 9003 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0127 1556 3226 4343 6097 7141 8542 | 0060 1462 3081 4346 5782 7907 9151 |
| 0167 1624 3352 4347 6129 7217 8590 | 0152 1470 3146 4378 5810 8019 9215 |
| 0271 1691 3394 4617 6231 7304 8682 | 0255 1662 3161 4403 5818 8022 9243 |
| 0343 1955 3518 4652 6387 7342 9181 | 0396 1747 3290 4462 5897 8142 9445 |
| 0352 2160 3608 4825 6446 7403 9355 | 0746 1791 3382 4543 6148 8147 9455 |
| 0501 2161 3627 4959 6574 7414 9523 | 0766 1801 3424 4622 6154 8207 9797 |
| 0727 2250 3635 5138 6659 7518 9699 | 0803 2145 3491 4702 6163 8358 9804 |
| 1124 2332 3715 5190 6781 7679 9750 | 0896 2223 3515 4737 6507 8436 9810 |
| 1188 2540 3863 5285 6817 7738 9812 | 0954 2299 3565 4833 6532 8572 9848 |
| 1231 2726 3871 5287 6838 8005 9910 | 1053 2310 3590 4912 6591 8610 9895 |
| 1266 2824 3986 5445 6877 8048 | 1084 2383 3907 5002 6823 8686 |
| 1379 2860 4061 5543 7058 8249 | 1104 2607 3996 5167 6926 8838 |
| 1402 2916 4079 5550 7088 8351 | 1220 2879 4142 5337 7005 8841 |
| 1494 3162 4295 5778 7131 8392 | 1295 2921 4146 5727 7647 8853 |
| 1495 3184 4298 5977 7136 8539 | 1342 2976 4300 5734 7658 9077 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:15/11/22

| SWARNALAXMI SERIES Dr No:161 | DAY - LION SERIES Dr No:20 |
|---|---|
| 1st Prize Rs.50000/- 795599 | 1st Prize Rs.50000/- 948272 |
| 2nd Prize Rs.7000/- 16812 | 2nd Prize Rs.7000/- 15283 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16355 27408 38739 49533 51297 | 15561 26473 37228 48383 48891 |
| 62140 62961 73859 84501 95246 | 59465 61526 72529 83804 94506 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2260 4602 4770 4925 5026 5335 5508 | 0940 2280 2681 2995 4397 5600 6395 |
| 6706 8883 9501 | 7250 7578 8210 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0129 1437 2597 4300 5430 6430 6642 | 0005 0156 5330 5536 6831 8534 8954 |
| 8492 8593 9368 | 9088 9114 9813 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1333 2646 3675 6192 7807 9158 | 0091 1730 2929 4425 5877 7302 9516 |
| 0102 1349 2742 4005 6267 7818 9166 | 0129 1789 3032 4581 6036 7458 9646 |
| 0109 1551 2801 4377 6280 7847 9226 | 0220 1881 3266 4733 6068 7734 9688 |
| 0115 1663 2925 4538 6294 8104 9253 | 0236 1912 3409 4889 6100 7955 9826 |
| 0151 1899 2952 4553 6298 8170 9311 | 0358 1992 3417 4923 6251 8060 9828 |
| 0312 1980 3007 4667 6458 8424 9373 | 0443 2157 3532 4999 6279 8225 9883 |
| 0357 1996 3090 4978 6494 8523 9398 | 0496 2177 3676 5147 6320 8356 9887 |
| 0490 2006 3234 5040 6546 8534 9545 | 0511 2183 3813 5217 6381 8512 9891 |
| 0573 2186 3390 5043 6660 8590 9569 | 0582 2232 3906 5407 6500 8694 9903 |
| 0989 2315 3420 5351 6908 8605 9705 | 0780 2263 4094 5413 6513 8721 9938 |
| 1096 2360 3449 5581 6925 8700 | 0893 2408 4095 5453 6628 9062 |
| 1145 2552 3479 5781 7197 8975 | 1044 2510 4265 5599 6703 9078 |
| 1151 2578 3565 5970 7243 8978 | 1371 2701 4288 5648 6704 9080 |
| 1307 2583 3596 5982 7246 9003 | 1402 2859 4344 5779 6757 9125 |
| 1327 2632 3668 6063 7452 9102 | 1680 2879 4360 5849 7254 9172 |

# లక్ష కోట్ల మహాయజ్ఞం

≫ కోసం ముందుకొచ్చాయన్నారు.

**శాఖల మధ్య సమన్వయం అవసరం : హౌసింగ్ స్పెషల్ సీఎస్ అజాయ్ జైన్:** 2023 డిసెంబర్ నాటికి మంజూరైన 21 లక్షల ఇళ్లను జగనన్న కాలనీలలో పూర్తి స్థాయి మౌలిక వసతులతో పూర్తి చేసేందుకు హౌసింగ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్‌శాఖ,ప్రజావైద్యం, పంచాయితీ రాజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి. గ్రామ/వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న కొందరు ఇంజినీర్లు ఇళ్ల నిర్మాణాల అంశంతమ పరిధిలోనిధికాదన్నట్టు వ్యవహరిస్తున్నారు.అలాంటి వారిపైచర్యలు తీసుకుంటాం.

**గుంతకల్లులో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సమస్యలు పరిష్కరించండి : ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి**

గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారి ఇళ్ల స్థానాల్లో తిరిగి ఇతరులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇళ్లు కోల్పోయిన వారికి గతంలో లబ్దిదారులుగా ఉన్నట్టు ఆన్‌లైన్ రికార్డులు చెబుతున్నాయి. దాంతో ఇల్లు కోల్పోయిన వారికి ఇళ్ల పట్టా ఇవలేని పరిస్థితివచ్చింది. అలాంటి కుటుంబాలు 4వేల వరకు ఉన్నాయి. వారికి న్యాయం చేయండి. కామారపల్లిలో ఇచ్చిన పట్టాల్లో భౌగోళిక కారణాల వల్ల ఇళ్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉంది. కొడిమి, ఉప్పర పల్లి గ్రామాల్లో కోర్టు కేసుల వల్ల ఇళ్ల నిర్మాణాలు జరగడం లేదు. ఇటువంటి చోట ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో పట్టాలు ఇచ్చే అవకాశం పరిశీలించాలి. మొదటి ఫేజ్‌లో ఓటిఎస్ కట్టనివారు ఇప్పుడు కడతామని ముందుకు వస్తున్నారు. వారి కోసం టతిరిగి ఓటిఎస్ సెకంట్ ఫేజ్ నిర్వహించాలి. **డంప్ యార్డులు ప్రతి మండలంలో ఉండాలి : ఎమ్మెల్సీ శివరామిరెడ్డి:** లే అవుట్‌లలో నిర్మాణ వ్యయం ఖర్చు తగ్గించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ఇసుక డిపోలు కాలనీలకు దగ్గరగా ఉండే లా చూడాలి. ఈ కార్యక్రమంలో ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, వై.వెంకట్రామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఃత, ఆహుడా చైర్ పర్సన్ మహాలక్ష్మి శ్రీవాస్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహితీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసౌకర్యాలు

≫ కళాశాలల ఏర్పాటు,వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితరంశాల ప్రగతిపై ముఖ్యమంత్రి జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లో చట్టం తీసుకుని వచ్చామన్నారు. సృజనాత్మకరంగంలో రాష్ట్రీయ, జాతీయ.అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు.సింగపూర్ పాలిటెక్నిక్, జీఐజెడ్,వాన్ హాల్ లారెన్‌స్టైన్ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఒయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఒయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్,ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు.ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు.హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఏసీలు,ప్లంబింగ్,భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.తద్వారా భారీగా ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు.ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామనా న్నరు. పారిశ్రామికాభివృద్ధి దృక ్థంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

# కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుందాం

≫ ఇంధన సరఫరాపై ఎలాంటి ఆంక్షలు, పరిమితులను మనం ప్రోత్స హించకూడదని, ఎనర్జీ మార్కెట్లో స్థిరత్వాన్ని తీసుకురావాలని కూడా ఆయన అన్నారు. ఇక పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ ఇంధనానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. 2030 నాటికి మా విద్యుత్తులో సగం పునరు త్పాదక వనరుల నుంచి ఉత్పత్తి అవుతుంది. పునరుత్పాదక వనరుల ఇంధన ఉత్పత్తి కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్థిరమైన సాంకేతికతను అందించడం, ఆర్థికంగా అండగా ఉండడం ముఖ్యం అని మోడీ వెల్లడించారు. అయితే ప్రపంచంలో నేడు చాలా చోట్ల ఆహార, ఆర్థిక సంక్షోభాలు ఏర్పడ్డాయని, దీని వల్ల ఎంతో మంది క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారని కూడా ఆయన అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు కూడా విఫలమవుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అలాంటి వారికి అండగా నిలబడేందుకు ఈ జి-20 వేదికగా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని మోడీ చెప్పారు.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణ సూచన. శుభ కార్యాలకు హాజరవుతారు.

**సింహం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివాదాలు సమసిపోతాయి.

**కన్య:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాలకు హాజరవుతారు. వృథా కాలక్షేపం మంచిది కాదు.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి సంతృప్తిని స్తుంది. కుటుంబ ఖర్చులు అధికం.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.


**మకరం:** చర్చలు ఫలిస్తాయి. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**కుంభం:** పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**మీనం:** స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం



**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.08కోట్లు

మరణాలు-66.16 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 474

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 25

మృతులు -0

# అలిపిరి వద్ద నిశిత తనిఖీలు!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠమ్ ఏడుకొండలకు ప్రధాన ప్రవేశద్వారం తిరుపతి అలిపిరి ప్రాంతంలో ఉన్న సప్తగిరి తనిఖీ కేంద్రంలో ఇకపై ప్రతి వాహనాన్ని,ప్రతి బ్యాగ్‌ను భద్రత సిబ్బంది నిశిత తనిఖీలు చేసిన తరువాత కొండకు అనుమతించేలా మరింత కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే అలిపిరి తనిఖీ కేంద్రంలో ప్రతి వాహనం, భక్తుడిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత తిరుమలకు అనుమతిస్తున్నా అడపాదడపా అవాంఛనీయసంఘటనలు, కొన్ని నిషేధిత వస్తువులు, అన్యమతస్టిక్కర్లతో ఉన్న వాహనాలు కొండపైకి చేరుకుంటున్నాయి. దీనివెనుక భద్రత సిబ్బంది పనితీరు వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇదే నేపథ్యంలో సోమవారం ఉదయం అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం దాటుకుని తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఓ కారు తిరుమలకు రావడం, ఆ వాహనం ముందు అద్దంపైభాగంలో అన్యమత దేవుని పేరుతో స్టిక్కర్ ఉండటం సంచలనం కలిగించింది. నిత్యం యాత్రికుల రద్దీతో ఉండే పాంచజన్యం ప్రాంతంలో స్థానికులు గమనించి నిఘాభద్రత సిబ్బందికి సమాచారం అందించడంతో ఆ వాహనానికి ఉన్న స్టిక్కర్‌ను తొలగించడంతో

### ఎలాంటి నిషేధిత వస్తువులు, అన్యమత స్టిక్కర్లున్నా అనుమతి 'నో'

వివాదం సద్దుమణిగింది. ఇలా తరచూ నెలలో ఒకటిరెండు సార్లు అన్యమత స్టిక్కర్లు, ప్రతిమలున్న వాహనాలు తిరుమలకు చేరుకొంటుండటంపై తనిఖీ డొల్లతనం వ్యక్తమవుతోంది. అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాల తనిఖీ, కొద్దిపాటి వైఫల్యాల చక్కదిద్దడానికి సివిఎస్‌ఓ నరసింహకిశోర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇకపై అలిపిరి వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేసిన తరువాత కొండపైకి అనుమతించాలని భద్రత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దీంతో తప్పనిసరిగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆ వాహనంలో ఎటువంటి ఇబ్బంది లేదని తెలిసిన తరువాత టోల్‌గేట్ దాటుకుని ముందుకు కదలనుంది.

**కిలోమీటర్లు బారులుతీరినప్పుడే ఇబ్బంది!:** సాధారణంగా తిరుమలకు రోజువారీగా 80వేల మంది వరకు యాత్రికులు వస్తే వారిలో 40శాతం మంది వారివారి సొంతవాహనాల్లో, అద్దె వాహనాల్లో కొండపైకి వస్తున్నట్లు అంచనా. ఈ లెక్కన ప్రతిరోజూ తిరుమలకు నాలుగుచక్రాలవాహనాలు మూడువేలవరకు వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ వాహనాలను తెల్లవారుజామున 3.30గంటల నుంచి అర్థరాత్రి 12గంటల వరకు తనిఖీ చేస్తుంటారు. వారాంతంలో, ఏదేని పర్వదినాల్లో భక్తుల రద్దీ మరింతపెరిగితే వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. అలిపిరి తనిఖీ కేంద్రంలో కిలోమీటర్లు మేర వాహనాలు బారులుతీరి నిలబడతాయి. రద్దీ ఎక్కువైనపుడు వాహనాల తనిఖీ, యాత్రికుల లగేజీల తనిఖీలు కొంత క్లిష్టమే. ఇదేగాక ఆర్టీసి బస్సులు కూడా ఈ తనిఖీలకు మినహాయింపు లేదు. వాహనాల సంఖ్య పెరిగితే తనిఖీ చేయడం భద్రత సిబ్బందికి తలకుమించిన భారమే. దీంతో అరకొర వాహనాలను నామమాత్రంగా తనిఖీ చేసి పంపేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. అయితే ఇకపై వాహనాలతనిఖీ కాస్త ఆలస్యమైనా నిశితంగా తనిఖీ చేసిన తరువాత కొండెక్కించాలని టిటిడి ఉన్నతాధికారుల ఆదేశాలు.

## రెవెన్యూ స్పోర్ట్సు పేరుతో లక్షలాది రూపాయల కుంభకోణం

**విజయవాడ, నవంబరు 15, ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా గుంటూరులో నిర్వహించిన రెవిన్యూ స్పోర్ట్సులో విఆర్ఎ నుండి డిప్యూటీ కలెక్టర్ల వరకు పాల్గొంటున్నారని తప్పుదోవలో ప్రభుత్వం నుండి 30 లక్షలు, ఎంతోమంది ఇండస్ట్రీ వ్యాపారులు, రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు మరియు రాష్ట్రంలోని పలు తహశీల్దారులు ఇతర డిపార్ట్‌మెంట్‌ల నుండి ఎపిఆర్ఎస్ఎ, ఎపిజెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు లక్షల రూపాయలు వసూలు చేసి అటు ప్రభుత్వాన్ని, ఇటు ఉద్యోగుల్ని మోసం చేశారని, ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ ఏసిబి సిఐడి అధికారులతో ఈ అవినీతిని విచారణ జరిపించాలని రెవిన్యూ జెఏసి చైర్మన్ వాస దివాకర్, ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు, ఏపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు ఎం పెద్దన్న డిమాండ్ చేశారు. రెవిన్యూ ఉద్యోగులు తీవ్ర పని వత్తిడితో ఇబ్బందులకు గురవుతుంటే డిఏ బకాయి, సరెండర్ లీవ్ అమౌంట్, దాచుకున్న డబ్బులు గురించి ప్రస్తావించకుండా, తీసేసిన మాజీల్ని కొంతమందిని తనతో తిప్పుకుంటూ సంఘ అధ్యక్షులని చెప్పుకుంటున్నారన్నారు. గతంలో కూడా విజయవాడలో రెవెన్యూ భవనం కడతానని రెవెన్యూ ఉద్యోగుల నుండి లక్షలాది రూపాయలు కాజేశారని, స్పోర్ట్సు పేరుతో 13న జరిగే సర్వే ఎగ్జామ్స్ వాయిదా వేయమనడం అసమంజ సమని, అదే రోజున మా మాట మన్నించి ఉమ్మడి కడప అనంత పురం కర్నూలు జిల్లా నుంచి 725మంది ఎగ్జామ్స్ అటెండయ్యారని, ఏ ఒక్కరూ స్పోర్ట్సులో పాల్గొనలేదని, రెవిన్యూ ఉద్యోగ సంఘ నాయకుడిగా చెలామణి అవుతూ కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరుతున్నామన్నారు.

## నేడు విజయవాడలో మార్నింగ్ షోలు బంద్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** హీరో కృష్ణ ఆకస్మిక మృతికి సూచకంగా విజయవాడలో బుధవారం ఉదయం సినిమా హాళ్లను బంద్ చేస్తున్నారు.నటశేఖరుని మృతికి సంతాపంగా ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. కృష్ణ అభిమానులు విజయవాడ బుధవారం పలు సంతాప కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, కృష్ణ మరణం పట్ల పలువురు రంగస్థల,చలనచిత్ర నటులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు.

ఉమాదేవి,వైఎస్సార్ అచివ్‌మెంట్ అవార్డు గ్రహీత నాయుడు గోపి, రంగస్థల చిత్ర నటుడు పిళ్ళా ప్రసాద్, పాతతరం కథానాయకుడు హృదయరాజ్ రంగస్థల చలనచిత్ర నటులు సంజీవి,బాకీ సంజీవరావు, ఎక్స్‌రే సాహిత్యసాం స్కృతిక సంస్థ వ్యవస్థాపకులు కొల్లూరి,నవ్యాం ధ్రరచయితల సం ఘం అధ్యక్ష,కార్యదర్శులు బిక్కి కృష్ణ, కలిమిశ్రీని, రాష్ట్ర శాసనసభ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్,ఆంధ్రా ఆర్ట్స్ గోళ్ళ నారాయణరావు,అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్,మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, మంత్రులు జోగి రమేష్, వేణుగోపాల్ తదితరులు తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ఇక కృష్ణ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు సీఎం జగన్ హైదరాబాద్ బయలుదేరి వెళ్తున్నారు.

# ఆలమూరు లేఔట్‌కు వచ్చి చూడండి!

### పవన్ కల్యాణ్ ఎక్కడ పోటీ చేసినా చిత్తుగా ఓడిపోతారు

### బాబు, లోకేష్‌లు కూడా ఓటమే: మంత్రి జోగి రమేష్

**అనంతపురం, నవంబరు 15 ప్రభాతవార్త బ్యూరో:** జగనన్న లే ఔట్లలో ఇళ్ల నిర్మాణాలు జరగలేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ ఒకసారి అనంతపురం రూరల్ మండలంలో ఆలమూరు జగనన్న లేఔట్‌కు వచ్చి చూడాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మండి పడ్డారు. మంగళవారం ఎమ్మెల్యేలు తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ప్రభుత్వ వైద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ అజయ్ జైన్, కలెక్టర్ నాగలక్ష్మి, వైకాపా నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి తదితరులతో కలిసి మంగళవారం ఆలమూరు జగనన్న లేఔట్‌ను పరిశీలించారు. ముందుగా లబ్దిదారులతో మాట్లాడారు. ఇల్లునిర్మించుకుంటున్న లబ్దిదారులతో సంతోషం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లకు అవసరమైన సిమెంట్‌పెళ్లలు తయారీకి ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీని మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సంస్థపై ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాసిందన్నారు. ఎక్కడైనా ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపిస్తారా? ఆ సత్తా మీకుందా? అని మంత్రి ప్రశ్నించారు. ఛాలెంజ్ చేస్తున్నామన్నారు. పేమెంట్లు లబ్దిదారుల అకౌంట్లలో జమ అవుతాయన్నారు. అది కూడా తెలుసుకోలేని పనికి మాలిన మీరు ఏదో జరిగిపోతోందంటూ మొదటిపేజీ వార్తలు రాయిస్తూ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రకు తెర తీశారన్నారు. ప్రజలు మిమ్మల్ని క్షమించరన్నారు. జగనన్న పేదల కోసం కొనుగోలుచేసిన లే ఔట్లలోకి వచ్చి మాట్లాడేందుకు సిగ్గు లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ అండ్‌కో ఎంత మంది కలిసి వచ్చినా జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి జగన్ ప్రభుత్వాన్ని ఇంచు కూడా కదలించలేదన్నారు. ఇది రాసిపెట్టుకోండి.. 151 నుంచి 175 స్థానాల్లో గెలవబోతున్నామన్నారు. కుప్పంలో చంద్రబాబు, వాళ్ల అబ్బాయి మంగళగిరిలో, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ భీమవరం, గాజువాకల్లో ఎక్కడ నిలబడినా చిత్తుచిత్తుగా వైకాపా అభ్యర్థుల చేతుల్లో ఓడిపోతారన్నారు.



లబ్దిదారులతో మాట్లాడుతున్న గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్

## డబ్బులిస్తే ఉద్యోగాలంటూ మోసగించే వారున్నారు జాగ్రత్త

### ఎపి హైకోర్టు రిజిస్ట్రార్ ఆలపర్తి గిరిధర్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టు పేరుతో ఒక కల్పిత సర్క్యులర్, అపాయింట్‌మెంట్ లేటరుపై అప్పటి రిజిస్ట్రార్(పరిపాలన) సంతకాన్ని పోర్జరీ చేసినట్లు గుర్తించామని,ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ ఆలపర్తి గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.వాస్తవానికి అలాంటి సర్క్యులర్,అపాయింట్ మెంట్ లేటరును హైకోర్టు జారీ చేయలేదని స్పష్టంచేసారు. సదరు మోసగాళ్ళను న్యాయస్థానం ముందు హాజరుపర్చడానికి హైకోర్టు తుళ్ళూరు పోలీసుకు పిర్యాదు చేసిందని తెలిపారు.డబ్బులిస్తే ఉద్యోగాలిపిస్తామని,రిక్రూట్‌మెంట్ ప్రక్రియను ప్రభావితం చేస్తామని చెప్పే మోసపూరిత మాటలు నమ్మి అభ్యర్థులు ఎవరు మోసపోవద్దని హైకోర్టు సూచించిందన్నారు.అభ్యర్థులను ప్రభావితం చేసేలా రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై కామెంట్లు చేయడం, పేర్లను ప్రస్తావించి డబ్బులు చెల్లించడానికి ప్రోత్సహించడం వంటి చేయడానికి ప్రయత్నించే మోసగాళ్ళప విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. ఏదైనా తప్పుడు వార్తలు, సమాచారాన్ని పోస్ట్ చేయ డం లేదా స్ప్రెడ్ చేసే వారిపై ప్రాసిక్యూషన్‌కు అవకాశం ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది.

## మరో 30 యేళ్లు మనదే అధికారం

### పార్టీ విశాఖ కార్యకర్తల సమావేశంలో సిఎం జగన్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో మూడు దశాబ్దాలకు మన ప్రభుత్వానికి డోకాలేదని వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తి ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేసారు.ఎవ్వరో, ఎవో,ఎవో విష్ప్రచారాలు చేసారని,మనకు ఎదో అవుతుందని పగటి కలలు కంటుంటారన్నారు. మనం మంచి చేస్తున్నాం,జనం మనతో ఉంటారన్నారు.పేదలకు సొంత ఇంటిని కల్పించాలనే ప్రయత్నాలకు అడ్డంగా నిలిచిన వారికి ప్రజలు నమ్మతారని వారు భ్రమల్లో మునిగి తేలుతున్నారన్నారు.కట్టుకథలు ప్రచారం చేసే వ్యక్తులను, విపక్షాల అనుకూల ప్రసార మాధ్యమాలను పట్టించుకోవద్దన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో ఇంత కన్నా ఎక్కువ చేసారని,మన మీదలేని ఆబండాలు వేసారన్నారు.మనం ప్రజలకుఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామని స్పష్టం చెప్పామన్నారు.నవరత్నాల ప్రణాళికను విడుదల చేసామన్నారు.వారు నమ్మిఓటువేసారని,మనం ఇచ్చిన హామీలనే 95శాతం పూర్తి చేసామన్నారు.వాగ్దానం చేస్తే నెరవేరుస్తామన్న ప్రజల నమ్మకాన్ని నిజంచేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో విశాఖ నార్త్ నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అయ్యారు.నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు.సంక్షేమ పథకాలుపై సవివరంగా చర్చించారు.అర్హులైన లబ్దిదారులకు వాటి ఫలాలు లభించాయా లేదా అని తెలుసుకున్నారు.మనం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శక విధానాలను అమలు చేస్తున్నామన్నారు.ప్రజలు మనం మాటలు చెప్పేవారిమి కాదని నమ్ముతున్నారన్నారు. ఆ విశ్వాసాన్ని తాము నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలని మనం వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామ న్నారు. పారదర్శకంగా పాలన చేస్తున్నామన్నారు. మన ప్రభుత్వంలో పారదర్శకవల్ల ప్రతి ఇంటికి న్యాయం జరుగుతుందన్నారు.ప్రతి ఇంటి పథకాలు చేరుతాయన్నారు.విశాఖ పట్టణం రాష్ట్రంలో అన్నింటికన్నా పెద్ద నగరం, విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కుడా 76శాతం ఇళ్ళలో మన పథకాలు కన్పిస్తాయన్నారు. దాదాపు 1.05 లక్షల ఇళ్ళ ఉంటే దాదాపు 80వేల ఇళ్ళకు పథకాలు అందాయనే పారదర్శకత కన్పిస్తోందన్నారు.మనం అంతా కలిసికట్టుగా అంటే నేను,మీరు ఒక్కటై పనిచేస్తే 175కు 175 సీట్లు సాధిస్తామన్నారు. మనం బలీయంగా ఉన్నామని, ఎక్కడ మనలో ఆత్మస్థయిర్యం చెదరకుడదన్నారు.

## వైభవంగా తిరుచానూరు పద్మావతి కార్తీక బ్రహ్మోత్సవాలు

### 24న గజవాహనం, 25న గరుడవాహనం, 28న పంచమీతీర్థం



**తిరుమల,నవంబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలో సప్తగిరులైప కొలువైన కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాలు జరిపించే తరహాలోనే ,స్వామివారి దేవేరి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు టిటిడి సిద్ధమైంది. ఈ కార్తీకమాస బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. ఈనెల 20వతేదీ నుంచి 28వతేదీ వరకు ఎంతో పవిత్రంగా, అంగరంగవైభవంగా జరగనున్న పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు శుభ సూచకంగా మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపట్టారు. ఎంతో భక్తిశ్రద్ధలతో, పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని ముగించడంతో అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం అంకురార్పణ, ఆదివారం 20వ తేదీ ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాల ఘట్టం మొదలవుతుంది. తొలిరోజు సాయంత్రం తొలి వాహనంగా పద్మావతిఅమ్మవారికి చిన్నశేషవాహనం నిర్వహిస్తారు. ఐదుతలల బంగారు శేషునిపై అమ్మవారు విహరిస్తారు. ఈనెల 21వతేదీ సోమవారం ఉదయం పెద్దశేషవాహనం, రాత్రి హంసవాహనం, 22న ఉదయం ముత్యపుపందిరివాహనం, రాత్రి సింహవాహనం, 23న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి హనుమంత వాహనం, 24న ఉదయం పల్లకీ ఉత్సవం, సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తికి వసంతోత్సవం, రాత్రి గజవాహనం, 25న ఉదయం సర్వభూపాలవాహనం, రాత్రి గరుడవాహనం,26న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 27న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 28న సోమవారం ఉదయం పంచమీతీర్థం, రాత్రి ధ్వజావరోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. తిరుమలేశునికి జరిపించే తరహాలోనే తిరుచానూరు పద్మావతి అమ్మవారికి కూడా తొమ్మిదిరోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఐదవరోజు రాత్రి గజవాహనం, ఆరవ రోజురాత్రి గరుడసేవ, చివరగా తొమ్మిదవరోజు ఉదయం పద్మపుష్కరిణిలో పంచమీతీర్థం ఎంతో విశిష్టమైనవి. ఈ మూడు రోజులు తిరుపతి పరిసరాల్లోని గ్రామాలనుంచేగాక తమిళనాడు, నెల్లూరు, కడప జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. గత మూడు సంవత్సరాలుగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఏకాంతంగా జరిపించడంతో ఈ ఏడాది భక్తుల మధ్య అమ్మవారి వాహనసేవలు జరగనున్నాయి.తిరుచానూరును టిటిడి అంగరంగవైభవంగా ముస్తాబుచేస్తోంది. భక్తులను ఆకట్టుకునేలా విద్యుద్దీపాలంకరణ, పచ్చనితోరణాలు, స్వాగతద్వారాలు ఏర్పాటుపనులు చురుగ్గా సాగుతు న్నాయి. అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై స్వయంగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం,సివిఎస్‌ఓ నరసింహ కిశోర్, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం పర్యవేక్షిస్తున్నారు.ఈ ఏడాది అశేషసంఖ్యలో భక్తులు తరలిరానున్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు, అన్నప్రసాదం తదితర వాటిని చేపడుతున్నారు.

## కొండపై పెరిగిన భక్తులు

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సెలవులుముగిసినా మంగళవారం ఉదయానికి మళ్ళీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఉదయం 7గంటల సమయానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతోంది. సమయ నిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఆరు గంటల సమయం పడుతోంది. సాయంత్రానికి సర్వదర్శనంలో 52వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు.

## మినీని ఢీకొట్టిన లారీ, ఇద్దరు కూలీలు దుర్మరణం



ప్రమాదానికి గురైన మినీ లారీ, గాయాలైన వారు చికిత్స పొందుతున్న దృశ్యం

**కావలి రూరల్(నెల్లూరు), నవంబరు 15 ప్రభాత వార్త:** బతుకుదెరువు కోసం పొట్టచేతపట్టుకొని తమ స్వస్థాలాలను వదిలి జీవనోపాధి కోసం వెళ్లిన 20 మంది కూలీలు మినీ లారీలో తిరిగి స్వగ్రామాలకు వస్తుండగా శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నుండి ఒంగోలువైపు వెళ్తున్న గుర్తుతెలియని లారీ అతివేగంగా మినీలారీని వెనుక నుంచి కావలి జాతీయ రహదారి తుమ్మలపెంట ఫ్లైవోవర్ బ్రిడ్జి సమీపంలో ఢీకొట్టింది. ఈప్రమాదంలో కూలీలుకొండమోది ఆదాము (45), దగ్గుమళ్ళ యోకోబులకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మంగళవారం వేకువజామున ఈ ప్రమాదం జరిగింది. కూలీల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. బాపట్లజిల్లా పర్చూరు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన 20మంది వ్యవసాయకూలీలు తమ స్వగ్రామానికి మినిలారీలో బయలుదేరారు. మినీలారీలో నాయుడుపేటకు చెందిన లారీడ్రైవర్ గిరిబాబుతో కలిసి వెళ్తుండగా మార్గమధ్యంలోని కావలిజాతీయరహదారి తుమ్మలపెంట ఫ్లైవోవర్ బ్రిడ్జి సమీపంలో మంగళవారం వేకువజామున 2.30గంటల సమయంలో కాలకృత్యాల కోసం ఆపారు. ఆ సమయంలో నెల్లూరు నుండి ఒంగోలు వైపు వెళ్తున్న గుర్తు తెలియని లారీ అతివేగంగా వచ్చి మినీలారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొండమోది ఆదాము, దగ్గుమళ్ల యోకోబులకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. కొండమోది జ్యోతి, సారమ్మ, బాలయపల్లి దావీదు, బల్లాపల్లి పరిశుద్ధ, దాసరి పాప, దాసరి పోలయ్య, కనపర్తి బుల్లెమ్మ, చీకటి రత్నకుమారి, కొండమోది లూధియాలను బలమైన గాయాలయ్యాయి. వీరిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న కావలి డిఎస్పీ యం.వెంకట రమణ, కావలి రూరల్ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ రాజేష్, వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మంగళవారం సమావేశంలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## వంద ఎకో టూరిజం ప్రాజెక్టులు: మంత్రి పెద్దిరెడ్డి

**సచివాలయం, నవంబరు15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి అటవీశాఖ డివిజన్ పరిధిలో కనీసం అయిదు ఎకో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. వెలగపూడిలోని సచివాలయంలో అటవీ శాఖ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ ఎకో టూరిజం గైడ్ లైన్స్‌కు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వంద ఎకో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించాలనే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. ఇందుకు సంబంధించి త్వరలోనే డిఎఫ్‌ఓల స్థాయిలో వర్క్ షాప్‌ను నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని విశాఖ, తిరుపతి జూలలో ప్రజలను ఆకర్షించే కొత్త జంతువులనఉ తీసుకురావాలని సూచించారు. కపిల తీర్థం నుంచి తిరుపతి జూ పార్క్ వరకు ట్రామ్ లేదా రోప్ వేను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను సిద్ధంచేయాలని ఆదేశించారు. అటవీశాఖ జారీచేసే ఎన్‌వోసీల విషయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీడింగ్స్‌ను రూపొందించాలని కోరారు.ఇష్టారాజ్యంగా డిఎఫ్‌వోల పరిధిలో ఎన్‌వోసీల జారీవల్ల అటవీ భూములపై కొన్ని సందర్భాలలో హక్కులుకోల్పోతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,005జగనన్నలేఅవుట్లు ఉన్నాయని మొదటి ఫేజ్‌లో 15.6లక్షల ఇళ్లనిర్మిస్తున్నామన్నారు. అనంతరం అటవీశాఖ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రి భేటీఅయ్యారు.పదోన్నతలు,బదిలీలు, పునర్వ్యవస్థీకరణ, ఖాళీపోస్టుల భర్తీ, ఇతర సదుపాయాలపై యూనియన్ నేతలు తమ సమస్యలను తెలపగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032
Ref: BDL/CC/OT/GT/005/2022-23 తేది:16/11/2022
స్వదేశీ పోటీతత్వ బిడ్డింగ్ ఆహ్వాన ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

| క్ర. సం. | టెండరు ID | వివరణ | అంచనా (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | 64556 | BDL, KBU వద్ద ప్రహరీగోడ వెంట జీప్ యందు వెళ్ళగలిగే ప్రస్తుతం ఉన్న వాటకు మరమ్మతులు మరియు వెడల్పీకరణ. | 141.31 లక్షలు |
| 2 | 64774 | BDL-KBU వద్ద APP పొడవు 4 మి.మీ. మందంతో వాటర్ ప్రూఫింగ్ పనులు. | 674.99 లక్షలు |

మరిన్ని వివరములకు దయచేసి వెబ్‌సైటు https://bdltenders.abcprocure.com ను చూడగలరు. బిడ్‌లను ఆన్‌లైన్ యందు మాత్రమే సమర్పించవలెను. "ఏదేని సవరణ ఉన్నట్లయితే వార్తాపత్రికలలో కాకుండా మా యొక్క ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది".
• బిడ్డర్లు (సివిల్ కాంట్రాక్టర్లు/సర్వీసు ప్రొవైడర్లు/సబ్-కాంట్రాక్టర్లు/సరఫరాదారులు) BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.Php యందు వ్యాపార ప్రతిపాదనల కోసం దరఖాస్తు చేసుకోగలరని కోరుచున్నాము.
డిప్యూటీ జనరల్ మేనేజరు (కార్ప్ కమర్షియల్)

# తెలుగులో మల్టీస్టారర్ చిత్రాల మొనగాడు కృష్ణ

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/తడ**



ఆంధ్రా జేమ్స్‌బాండ్‌గా, సూపర్‌స్టార్‌గా పేరుప్రఖ్యాతులు పొందిన నటశేఖర కృష్ణ తెలుగు సినిమా చరిత్రలో మల్టీస్టారర్ మొనగాడుగా గుర్తింపు పొందారు. సాధారణంగా హిందీ చిత్రాలలో ఎక్కువమంది హీరోలు కలిసి నటిస్తుంటారు. అయితే తెలుగులో ఈ ఒరవడిని కొనసాగించిన వారిలో కృష్ణ ముందున్నారు. తెలుగు సినిమా రంగంలో ఎన్నో సంచలనాలకు ప్రథముడుగా చెప్పుకుంటున్న కృష్ణ మల్టీస్టారర్ల సినిమాలలోనూ మొనగాడే. తనకన్నా ఎక్కువ ప్రజాదరణ కలిగిన హీరోలతోపాటు తనతో సమానమైన హీరోలతోనూ, తనకన్నా తక్కువ ప్రజాదరణ కలిగిన హీరోలతోనూ కలిసి ఆయన నటించారు. రామారావు, రంగారావుల నుంచి రవితేజ దాకా, అక్కినేని నుంచి ఆది, ఆలీల దాకా ఆయన ఇతర హీరోలతో అనేక చిత్రాల్లో నటించారు. తెలుగు చలనచిత్రాల్లో కృష్ణకు ఉన్న ప్రత్యేకతలలో తాను హీరోగా నటించిన మూడో వంతు సినిమాల్లో ఇతర హీరోలతో కలిసి నటించడం ఒకగొప్ప విషయం ఎన్‌టీఆర్‌తో స్త్రీజన్మ, నిలువు దోపిడి, విచిత్ర కుటుంబం, దేవుడు చేసిన మనుషులు, వయ్యారి భామలు వగల మారి భర్తలు చిత్రాల్లో కృష్ణ కలిసి నటించారు. ఏఎన్ఆర్‌తో మంచికుటుంబం, అక్కాచెల్లెలు, హేమాహేమీలు,గురుశిష్యులు, ఊరంతా సంక్రాంతి, రాజకీయచదరంగం సినిమాలలో నటించారు.

**శోభన్‌బాబు జోడీ హిట్ కాంబినేషన్:** తన సమకాలీకుడైన శోభన్‌బాబుతో కృష్ణ అనేక మల్టీస్టారర్ సినిమాల్లో నటించారు. మంచిమిత్రులు, పుట్టినిల్లు మెట్టినిల్లు, గంగామంగ, కురుక్షేత్రం, మండేగుండెలు, కృష్ణార్జునులు, ముందడుగు, ఇద్దరు దొంగలు, మహాసంగ్రామం వంటివి ఇందులో ఉన్నాయి. కాంతారావుతో ఇద్దరూ హీరోలుగా ఇద్దరు మొనగాళ్లు, బొమ్మలు చెప్పిన కథ, ప్రేమజీవులు వంటి సినిమాల్లో కృష్ణ నటించారు. కృష్ణంరాజుతో మనుషులు చేసిన దొంగలు, అడవి సింహాలు, యుద్ధం, విశ్వనాథ నాయకుడు, ఇంద్రభవనం, సుల్తాన్ వంటి మల్టీస్టారర్ చిత్రాల్లో నటించారు. తనతో ఒకప్పుడు సరిసమానంగా హీరోలుగా నటిస్తున్న హరనాథ్ (మాఇంటి దేవత), రామకృష్ణ (మల్లమ్మకథ) వంటి సినిమాల్లో నటించారు. అసలు కృష్ణహీరోగా తన ప్రస్థానం మొదలుపెట్టిన తొలి సినిమా తేనెమనసులు కూడా ఇద్దరు హీరోల తోనే వచ్చింది. అందులో కృష్ణతో పాటు నటించిన రామమోహన్ ఆ తర్వాత కన్నెమనసులు, ప్రైవేటు మాస్టారు,అన్నదమ్ములు వంటి సినిమాల్లో నటించారు.మురళీమోహన్ (దొంగలదోపిడీ), చంద్రమోహన్ (పాడిపంటలు), శ్రీధర్ (కృష్ణావతారం), గిరిబాబు (సింహగర్జన) తదితర సహనటులతోనూ ఆయన అనేక సినిమాలు చేశారు.

**పాత తరంతో:** కృష్ణ సినిమా హీరో అయ్యేటప్పటికే ఒక వెలుగు వెలుగుతున్న ఎస్‌వీ రంగారావుతోనూ ఆయన మల్టీస్టారర్ చిత్రాల్లో చేయడం విశేషం. అందులో కత్తుల రత్తయ్య, బందిపోటు భీమన్న, జగత్ కిలాడీలు, లక్ష్మీనివాసం వంటివి ఉన్నాయి. గుణచిత్ర నటుడు గుమ్మడి ప్రధాన పాత్రధారులుగా వచ్చిన నేనూ మనిషినే, ఏకలవ్యలలోనూ నాగభూషణం ప్రధానపాత్రగా వచ్చిన ప్రజానాయకుడులోనూ, కైకాల సత్యనారాయణ తనతోపాటు ఢీ అంటే ఢీ అన్న పాత్రలో మామా అల్లుళ్ల సవాల్, తండ్రీ కొడుకుల ఛాలెంజ్ తదితర చిత్రాల్లోనూ కృష్ణ నటించారు.

**శివాజీ, రజనీలతో:**తెలుగు సినిమాల హీరోలతోనే కాకుండా తమిళ చిత్రాల్లో అత్యధిక ప్రజాదరణ కలిగిన హీరోలతోనూ కృష్ణ తెలుగులో మల్టీస్టారర్లు చేశారు. శివాజీ గణేశన్‌తో నివురుగప్పిన నిప్పు, బెజవాడ బొబ్బిలి, విశ్వనాథ నాయకుడు చిత్రాల్లో పోటాపోటీగా నటించగా, రజనీకాంత్‌తో అన్నదమ్ముల సవాల్, ఇద్దరూ అసాధ్యులే, రామ్ రాబర్ట్ రహీమ్ వంటి మల్టీస్టారర్స్ చేశారు. తన సినీ జీవితంలో ఏకైక పరభాషా చిత్రం అయిన మల్లన్న (తమిళంలో కందస్వామి) చిత్రంలో విక్రమ్‌తో పాటు కలిసి నటించారు.

**చిరంజీవి ఆ తర్వాత:** తెలుగు సినిమా చరిత్రలో కృష్ణ తరువాత తరం కొత్త రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ తన మల్టీస్టారర్ హవా తగ్గలేదు. అప్పుడప్పుడే సత్తా చాటుతున్న చిరంజీవితో తోడుదొంగలులో నటించారు. చిరంజీవి తమ్ముడు నాగబాబుతో విష్ణు సినిమాలో మల్టీస్టారర్ చేశారు. ఎన్‌టీఆర్ తనయులు హరికృష్ణతో శ్రావణమాసంలోనూ, బాలకృష్ణతో సుల్తాన్‌లోనూ కృష్ణ కలిసి నటించారు. మరో తరం నందమూరి వంశానికి చెందిన తారకరత్నతో తారక్‌లో కలిసి నటించడం విశేషం. అక్కినేని వారసుడు నాగార్జునతో వారసుడు మల్టీస్టారర్ చేశారు. వెంకటేష్‌తో హీరోగా నటించకపోయినా త్రిమూర్తులు అనే చిత్రంలో ఒక పాటలో వెంకటేష్‌తో కలిసి చేశారు. ఇక హీరో, విలన్ పాత్రల్లో అనేక చిత్రాల్లో కృష్ణతో నటించిన మోహన్‌బాబుకు కూడా కొన్ని మల్టీస్టారర్స్ ఉన్నాయి. అందులో దొంగలకు దొంగ, అల్లుడు దిద్దిన కాపురం వంటివి గుర్తుంచుకోదగ్గవి. ఇక రాజశేఖర్‌తో రవన్న, సుమన్‌తో సంభవం, దాదాగిరి, చంద్రవంశం, వడ్డే నవీన్‌తో అయోధ్య, హాస్య నటులు రాజేంద్రప్రసాద్‌తో బ్రహ్మాస్త్రం, రవితేజతో బలాదూర్ వంటి సినిమాల్లో కృష్ణ నటించారు. అదేవిధంగా భానుచందర్‌తో రైతు భారతం, శ్రీకాంత్‌తో సేవకుడు, రాజకుమార్‌తో పచ్చని సంసారం, ఆలీతో గుండమ్మగారి మనవడు, ఆది సాయికుమార్‌తో సుకుమారుడు తదితర సినిమాలు ఉన్నాయి.

**తనయులతో మల్టీస్టారర్లు:** హీరో కృష్ణ ఇండస్ట్రీని ఏలుతున్నప్పుడే హీరోలుగా ఆరంగేట్రం చేసిన తనయులతోనూ మల్టీస్టారర్లు చేశారు. తన జీవన సహచరిణి విజయనిర్మల కుమారుడు నరేష్‌తో సాహసమే నా ఊపిరి, ప్రజల మనిషి, కృష్ణ పరమాత్మ, రెండు కుటుంబాల కథతో పాటు కృష్ణ సినీ జీవితంలో చివరి చిత్రం శ్రీశ్రీలో కలిసి నటించారు. కృష్ణ పెద్దకుమారుడు రమేష్‌బాబుతో కలియుగ కర్ణుడు, ఆయుధం, నా ఇల్లే నా స్వర్గం, ఎన్‌కౌంటర్ చిత్రాలు చేశారు. చిన్న కుమారుడు, నేటి సూపర్‌స్టార్ మహేష్‌బాబుతోనూ ఆయన హీరోగా చేశారు. వీటిలో మహేష్ బాలనటుడుగా ఉన్నప్పుడు ముగ్గురు కొడుకులు, గూఢచారి 117, కొడుకు దిద్దిన కాపురం, అన్నాతమ్ముడు గుర్తుంచుకోవాల్సినవి. వీటిలో ముగ్గురు కొడుకులులో తన ఇద్దరు కుమారులతో కలిసి కృష్ణ పెద్దన్నగా నటించడం విశేషం. మహేష్‌బాబు హీరో అయిన తర్వాత రాజకుమారుడులో ప్రత్యేక పాత్రలోనూ, వంశీలో మల్టీస్టారర్‌గానూ నటించారు. మొత్తం మీద తెలుగు సినిమా రంగంలో దాదాపు అందరు హీరోలతో కలిసి నటించిన అత్యధిక మల్టీస్టారర్ చిత్రాలు చేసిన హీరోగా కృష్ణ కలకాలం గుర్తుండిపోతారు.

వార్త

ప్రతి విషయాన్ని స్పష్టంగా చూడగలవాడే మేధావి.
-జాన్ లాసెటర్

-జాన్సన్

# వందకోట్లు పెరిగిన జనాభా!


ప్రపంచంలో అత్యంత అరుదైన చరిత్ర నేడు నమోదయింది. గడచిన వారం రోజులుగా ప్రపంచదేశాల్లో ఆసక్తిని పెంచుతున్న జనాభా నమోదు మంగళవారంతో ముగిసింది. బ్రిటన్‌లో ఒకచిన్నారి జన్మించడంతో ప్రపంచజనాభా 800 కోట్లకు చేరుకుంది. ఐక్యరాజ్యసమితి అధికారికంగా ఈ ప్రకటనచేసింది. ఇదేతీరులో జనాభా పెరుగుతూ పోతోంది. ప్రపంచదేశాల్లో కొన్నింట జనాభాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుండగా మరికొన్ని దేశాల్లో ఎలాంటిపరిమితులు లేవు. వృద్ధజనాభా పెరిగిపోతున్న దేశాల్లో ఇప్పటివరకూ ఉన్న ఆంక్షలను సడలించి ఇద్దరు ముగ్గురు పిల్లలవరకూ అనుమతులిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనాలప్రకారం చూస్తే మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు బ్రిటన్‌లో జన్మించిన చిన్నారితో ప్రపంచ జనాభా 800 కోట్లకు నమోదయింది. గడచిన 24 ఏళ్లుగాచూస్తే ప్రపంచ జనాభా 200కోట్లకుపైగా పెరిగింది. 1998లో 600కోట్లుగా ఉన్న ఈ జనాభా 2010 నాటికి 700కోట్లకు చేరింది. ఆ తర్వాత 12ఏళ్లకు అంటే ఈ ఏడాదినాటికి 100కోట్లు జనాభా పెరిగి నేటికి 800 కోట్లకు చేరుకున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదికలు వెల్లడిస్తున్నాయి. జనాభా 100 కోట్లు పెరగడానికి 1800 సంవత్సరాలు పట్టిందని అంతర్జాతీయ అంచనాలున్నాయి. ప్రపంచంలోని అగ్ర రాజ్యాలతోపాటు అభివృద్ధి చెందిన దేశాల్లో ఆరోగ్యవనరులు పెరగడం, ఆర్థికవృద్ధి, ప్రగతి ఆధారంగాపారిశ్రామిక విప్లవాలు చోటుచేసుకోవడం వంటి వాటితో జనాభా కూడా వృద్ధిచెందుతోంది. ఆరోగ్యకరమైన శిశువులు జన్మిస్తున్నారు. ప్రసవసమయాల్లో మహిళలు మృతి చెందడం వంటి సంఘటనలు కూడా తగ్గాయి. అదేస్థాయిలో జనాభాకూడా పెరిగింది. రానున్న 30 ఏళ్లలో ప్రపంచ జనాభా 300 కోట్లు పెరుగుతుందని అంచనా. అంటే కేవలం 12నుంచి 14 ఏళ్లకాలంలోనే 100 కోట్ల మంది చిన్నారులు జన్మించినట్లు అధ్యయనాలు చెపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అధ్యయనాలను చూస్తే మరో ఎనిమిదేళ్లకు 850కోట్లకు చేరుతుందని అంచనా. అంతేకాకుండా వచ్చే 28 ఏళ్లలో ప్రపంచంలోని మొత్తం జనాభాలో 50శాతం ఎనిమిది దేశాల్లోనే ఉంటుందని కూడా శాస్త్రవేత్తల అంచనాలు చెపుతున్నాయి. పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, ఈజిప్టు, కాంగో, నైజీరియా, టాంజానియా, ఇథియోపియా దేశాల్లోనే ఈ జనాభా పెరుగుదల ఉంటుందని ప్రపంచజనాభాలో 50శాతం ఇక్కడే ఉంటుందని కూడా చెపుతున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనాలప్రకారంచూస్తే 61 దేశాల జనాభా 2050 నాటికి తగ్గుతుందని, ఈ దేశాలు ఎక్కువశాతం యూరోప్ ఖండంలోనే ఉంటాయని చెపుతోంది. ఆరోగ్య సంరక్షణతో పాటు జనాభా పెరుగుదలతో ఎదురయ్యే సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన నెలకొనడంతో ఈ ప్రాంతాల్లో జనాభా నియంత్రణ మరింత కఠినంగా అమలయ్యే అవకాశాలే ఎక్కువ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. అలాగే సమితిపరిధిలోని 46 దేశాల్లో జనాభా శరవేగంగా పెరుగుతోంది. వీటిలో 32 దేశాలు సబ్‌సహారా ఆఫ్రికాదేశాల్లోనే ఉంటున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే భారత్ జనాభా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న చైనాను అధిగమిస్తోంది. ప్రస్తుత భారత్‌జనాభా 141.2కోట్ల మంది అయితే చైనా 142.6 కోట్ల జనాభాతో ఉంది. 2013 నాటికి భారత్ జనాభా 142.9 బిలియన్లుగా ఉంటుందని అంచనా. అదే 2050 సంవత్సరాంతానికి ఈ సంఖ్య 166.8 కోట్లకుసైతం పెరిగే అంచనా ఉంది. చైనాజనాభా అప్పటికి కొంతమేర నియంత్రణ దశలో ఉంటుంది. 131.7 కోట్లకు మాత్రమే పరిమితమవుతుందని కూడా అంతర్జాతీయ అధ్యయనాలు చెపుతున్నాయి. వాతావరణం శిలాజ ఇంధనాలను వినియోగించడం వల్లనే ఎక్కువమంది శక్తి హరించిపోతోందని, గ్రహం వేడెక్కుతున్నప్పటికీ కర్బన ఉద్గారాల కాలుష్యంలో వాటి వాటా కంటే ముందు వాతావరణ మార్పులపై దృష్టిసారించాల్సిన అవసరం ప్రపంచదేశాలపై ఉంది. ఆ దిశగానే ఇప్పుడు అంతర్జాతీయ పర్యావరణ సదస్సు కొనసాగుతోంది. భూమి ఉష్ణోగ్రత వేడెకుతున్నప్పటికీ ఆరోగ్యసంరక్షణపట్ల అంతర్జాతీయంగా పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం శిశుమరణాలను అరికట్టడం ద్వారా జనాభా పెరుగుదలకు కారణమయింది. కర్బన ఉద్గారాలు తక్కువ విడుదలవుతున్న దేశాల్లోనే జనాభా పెరుగుతున్నట్లు అంచనా. ప్రపంచజనాభాలో 16.7శాతం వాటాతో ఉన్న ఆఫ్రికాలో కర్బన ఉద్గారాలు 3శాతం మాత్రమే విడుదలవుతున్నాయి. అదే అమెరికాలో అయితే అంతకుమించి కర్బన ఉద్గారాలు విడుదల వుతున్నాయి. కెనడా, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, పాకిస్థాన్ దేశాలు పదిరెట్లు ఎక్కువ కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నాయి. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు, వరదల కారణంగా సంభవించిన మరణాలతో కొంత మేర తగ్గిందనే చెప్పాలి. వాతావరణ మార్పులు, ఆర్థిక వృద్ధి, ప్రజల్లో తలసరి ఆదాయం పెరుగుదల, ఉపాధి పెరుగుదల వంటివి జనాభా పెరుగుదలకు కూడా దోహదం చేస్తున్నాయి. ఆరోగ్యకరమైన వాతావరణంతోనే కుటుంబాల్లో పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని ప్రపంచ శాస్త్రవేత్తలు అంచనాలువేస్తున్నాయి. ఈ ప్రకారం చూస్తే ప్రపంచ జనాభా 2080 నాటికి వెయ్యి కోట్లకు చేరుకుంటుందని అయితే ఆ మేరకు నివాసిత యోగ్యమైన భూమి కూడా తగ్గుతుందని అంచనా. జనావాసాలరద్దీ, సత్వర ఉపాధి కూడా భవిష్యత్తులో జనాభా నియంత్రణకు ప్రణాళికలు అమలుచేయకపోతే సగటు జీవి నివసించేందుకు గజం స్థలం కూడా లభించని సమస్యలు మరిన్ని ఎదురవుతాయని శాస్త్రవేత్తలుచేస్తున్న హెచ్చరికలను కూడా పాలక ప్రభుత్వాలు పరిగణనలోనికి తీసుకోకుంటే అందుకు తగ్గ మూల్యం చెల్లించకతప్పదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనదికాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

# ప్రజావాక్కు



## న్యాయమేనా?

రాజీవ్ గాంధీ హంతకులుగా నిర్ధారించబడి జీవిత ఖైదు అనుభవిస్తోన్న ఏడుగురు ముద్దాయిలను సుప్రీంకోర్టు విడుదల చేయడం విశేషం. వారు మూడు దశాబ్దాలుగా జైలు శిక్షను భవిస్తూ రావడం, వారి క్షమాభిక్షకై రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని అక్కడి గవర్నర్ ఎక్కువ కాలం సాగదీయడం వాటిపై వారు అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లడం జరిగింది. తొలుత అందులో మొదటిగా పెరారివలన్‌ని విడుదలచేస్తూ, తర్వాత మిగిలిన ఆరుగురికీ అదేన్యాయం అదే తీర్పుని వర్తింపచేసింది. అందులో నలుగురు మరణశిక్షను జీవిత ఖైదీగా మార్చబడ్డవారైతే మిగిలిన ముగ్గురూ అదే శిక్ష అనుభవిస్తున్నవారు. రాజీవ్ గాంధీని మట్టుబెట్టే కుట్ర తెలిసిన వారు. తెలిసీ పాల్గొన్నవారు. నేరం నిరూపితమై శిక్ష అనుభవిస్తున్నవారు. దేశనేతని హత్య చేయడమే కాకుండా పదుల సంఖ్యలో ప్రాణాలు తీసిన తీవ్రవాద ఘాతుకంలో పట్టుబడి, కిందికోర్టులో రుజువుకాబడ్డ 26మందిలో చివరకు ఏడుగురుజైలులో ఉన్నారు. ఇప్పుడు వారినీ విడుదల చేయడం, మన న్యాయవ్యవస్థ పనితీరులో అద్వితీయ ధోరణిని పట్టి చూపుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## అటకెక్కిన విభజన హామీలు?

రాష్ట్ర విభజన హామీల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని ప్రతిపక్ష నేతగా వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అప్పటి రాష్ట్ర ప్రభుత్వంపై పలు డిమాండ్లు చేశారు. తాము అధికారంలోకి వస్తే సాధించి తీరుతామని పాదయాత్రలో,ఎన్నికల బహిరంగ సభల్లో ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ఇప్పుడు పోరాటంవదిలేసి కేంద్రంతో మాబంధం బలీయమైంది.పవిత్రమైందిఅంటూసన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.నిజానికి గతప్రభుత్వంలోనే చాలా వరకు హామీలు అమలు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేశారు. మిత్రపక్షంగా ఉన్నా రాజీ లేని పోరాటం చేశారు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

ఈమధ్యకాలంలో నాయకుల కబ్జాలకు అడ్డులేకుండాపోతుంది. ఇటు గ్రామాల్లోనూ, అటు పట్టణాల్లోనూ పలు చెరువులను, బంజరు భూములను, చివరికి రోడ్లను కూడా వదలట్లేదు. పంట భూములుగాను, ఇళ్లస్థలాలుగా మార్చేస్తున్నారు. దీని వల్ల పశువులకు, పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. అధికారులుస్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

## రైతుల పరిస్థితి దయనీయం!

రాష్ట్రంలోరైతుల పరిస్థితి దయనీయంగా మారింది. విత్తనం కొనుగోలు,ఎరువులు,రుణాలు పొందడం పంటనమోదు, బీమా నుంచి పంట అమ్మకం,అమ్మిన పంటకు డబ్బు వచ్చేవరకు ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రగల్భాలు పలికారు. వడ్డీలేని రుణాలు అన్నారు. ఇక రైతు భరోసా కేంద్రాలు అవినీతి కేంద్రాలుగా మారాయి. విద్యుత్ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే నాణ్యమైన విద్యుత్ వస్తుందని హాస్యాస్పద ప్రకటనలు చేస్తున్నారు. అధికారం కోసం మభ్యపెట్టే బడాయి కబుర్లు, మోసపు మాటలు తప్పితే రైతుకు ఒరగబెట్టింది శూన్యం. రుణాల ఊబిలో చిక్కుకొని, ఆత్మాభిమానం దెబ్బతిని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే రైతుకుటుంబాల దయనీయ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## సమష్టి కృషి అవసరం

ఆస్ట్రేలియాలో ఇటీవల జరిగిన టి20 ప్రపంచ కప్‌లో భారత్ పేలవమైన ప్రదర్శన కనబరిచి అశేష క్రీడాభిమానులను నిరాశ పరిచింది. దక్షిణాఫ్రికాలో మ్యాచ్‌లో దారుణంగా ఓడిపోగా, పసికూన బంగ్లాదేశ్‌తో చావు తప్పి కన్నులొట్టపోయిన విధంగా గెలిచింది. ఎప్పుడు జరిగినట్లే కీలక సెమీఫైనల్స్‌లో ప్రత్యర్థి ఇంగ్లండ్‌కు నామమాత్రపు పోటీ కూడా ఇవ్వకుండా ఆదిలోనే చేతులెత్తేయ్యడాన్ని క్రీడాభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పైపెచ్చు భారత జట్టు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నందున ఆడలేకపోయిందని జట్టు కోచ్ బిసిసిఐ, ఇతర మాజీ క్రికెటర్లు ఆటగాళ్లను వెనకేసుకురావడం దారుణం. ఆప్‌పిఎల్‌టి 20 లీగ్ పోటీల్లో కాసుల కోసం చెమటోడ్చే మన ఆటగాళ్లకు దేశంకోసం ఆడదంలో ఒత్తిడి ఉంటుందనేది ఉత్తి అబద్ధం. ఈ విధంగా ఆటగాళ్లను వెనకేసుకు రావడం కంటే చిత్తశుద్ధి కనబరిచి కాస్తంత క్రమశిక్షణ తీసుకురావడం దేశానికి, భారత్ ఎంతో మంచిది.

-జి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఓటర్లు ఆలోచించాలి

నేటి రాజకీయాల్లో ఓటుకునోటే ప్రధానపాత్ర వహిస్తుంది. ఓటుహక్కు అనేది ఒకబాధ్యత. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు తమ ఓటుని వేయాలి. కానీ నేడు ఓటుకింత అని ఎవరెక్కువ ఇస్తారా అని కొంత మంది ఓటర్లు, అదే విధంగా కొందరు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ఇలా ఓటమికి విలువ కడుతూ అపహాస్యం చేస్తున్నారు. కాబట్టి ఓటు పవిత్రతని కాపాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాప్ సదస్సు ప్రకృతి వినాశనాన్ని ఆపగలదా!

**ప్రపంచ అగ్ర, సంపన్న దేశాల పాలకులు పంచభూతాలైన నేల, నింగి, గాలి, అగ్ని, నీరుల కాలుష్యాన్ని, విధ్వంసాన్ని విడనాడాలి. ఇవి ప్రపంచ మానవాళి అవసరాలు తీర్చగలవు. అభివృద్ధి, ప్రగతి పేరుతో పారిశ్రామికీకరణ మాటున భూమిని గాలిని నీరును పర్యావరణాన్ని విషతుల్యం చేయరాదు. అధునాతన శాస్త్రజ్ఞులైనా, అగ్రరాజ్యాలైనా, ఎంత ధనం వెచ్చించినా సహజ సంపదలను సృష్టించడం మనవల్లకాదనే వాస్తవాన్ని గమనించి వాటిని వాడుకోవాలి. మానవాళి, పాలకులు శాస్త్రవిజ్ఞానం పేరుతో ఉగ్రరూపుడు అయితే ప్రకృతి మహోగ్రరూపం దాల్చి, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుంది. మనిషి స్వార్థంతో తన జీవితకాలం పొందాలని ప్రయత్నిస్తుంటాడు. ప్రకృతిని రక్షించాలనే స్పృహ తగ్గుతుంది. అగ్రరాజ్యాలు శాస్త్రవిజ్ఞానాన్ని అభివృద్ధిని మానవ వికాసానికి తోడ్పడేలా చూడాలి. కాని వినాశనానికి తావు ఇవ్వరాదు.**

మేకిరి దామోదర్

విశ్వమానవాళికి సంభవిస్తున్న పెను విపత్తులకు, పర్యావరణంలో మార్పులకు స్వార్థంతో మానవాళి, పాలకులు శీఘ్రగతిన అభివృద్ధి పేరుతో మానవుడు సృష్టించ లేని సహజ వనరులను కొల్లగొట్టడమే కారణం. పెను విపత్తులు, ప్రకృతి వైపరీత్యాలు, వడగాలులు, భయంకర తుఫాన్లు, సునామీలు, భూకంపాలు,దుర్భర శీతల పవనాలు,కరవు కాటకాల లాంటి పర్యావరణ సంక్షోభంవలన భూగోళం భవిష్యత్తుకు మానవ మనుగడకే ప్రమాదం పొంచి ఉంది. పర్యావరణంలో సంభవించే ప్రతికూల మార్పులను నివారించేందుకు ప్రపంచంలోని పేద, ధనిక దేశాలు తక్షణమే ఏకమవ్వాల్సిన అవశ్యకతను ఐక్యరాజ్యసమితి ఏ యేటికాయేడు నొక్కి చెబుతున్నది. అయినప్పటికీ ఉదాసీనత కొనసాగించడం భావ్యమా! ఇలాంటివేళ ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారంతో కర్బన ఉద్గారాల తగ్గింపు దిశగా ధనిక, పేద దేశాల మధ్య సరికొత్త ఒప్పందం అవసరం ఎంతైనా ఉంది. అంతేకాదు అభివృద్ధి చెందిన చైనా, అమెరికా, ఐరోపా దేశాలు అధిక శాతం కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది. 1995 నుంచి ఐక్యరాజ్యసమితి ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం కాప్27 సదస్సును నిర్వహిస్తుంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఏడేళ్లుగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం వల్ల భూగోళం భవిష్యత్తు బీటలు వారబోతున్నవేళ మరోమారు ఈనెల నవంబరు 6 నుంచి 18 తేదీల మధ్య కాప్27 సదస్సు ఈజిప్టులోని శర్మఎల్‌షేక్ పట్టణ వేదికగా ప్రారంభమైంది. ఈ సదస్సులో జరిగే చర్చలు తీర్మానాలకు అత్యధిక ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఒప్పందాల వైఫల్యాలు, తక్షణ కర్తవ్యాలు నిర్దేశించుకుని ఆచరణలో కార్యరూపం దాల్చేలా భూతాప నియంత్రణలో అభివృద్ధి చెందిన దేశాల చిత్తశుద్ధితో కూడిన రాజకీయ సంకల్పం కీలకమ్మైందిగా పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గత ఒప్పందాలలో 2050 నాటికి సగటున భూతాపం పెరుగుదలను రెండు డిగ్రీల సెల్సియస్‌కు మించకుండా చేస్తామని 196 దేశాలు ప్యారిస్‌లో సంతకాలు చేశాయి. 2030 నాటికి 50 శాతానికి, 2050నాటికి సమూలంగా కర్బన్ ఉద్గారాల నియంత్రణకు, పర్యావరణహితమైన కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. పేద దేశాలకూ సహకారాన్ని అందిస్తాం అన్న మాటలు, చర్చలు వేదికలకే పరిమితమై సంపన్న, అగ్రదేశాల క్షేత్రస్థాయి అమలులో ఉద్దేశపూర్వక వైఫల్యాలను చూస్తున్నాం. ప్రస్తుత ప్రపంచ దేశాలు, మానవాళి పెను ప్రమాదంలో ఉన్నవేళ జరుగుతున్న కాప్27 సదస్సు మానవాళి మనుగడకు భరోసా ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఎంతో ఉంది. ఈ సదస్సు చర్చలు, వేదికపై మాటలకే కాదు? ఈ సారైనా పర్యావరణాన్ని కాపాడే చర్యలు ప్రణాళిక బద్ధంగా అమలు జరగాలి. లేదంటే మనం కూర్చున్న కొమ్మను మనమే నరికేసుకున్నట్లుగా మారుతుంది. ఆ తర్వాత అగ్ర, సంపన్న దేశాలు శవాలు దిబ్బగా మారిన భూగోళాలను ఏలుతారా! వీరు ఆశిస్తున్న శీఘ్రగత అభివృద్ధి, పారిశ్రామికీకరణ ఎవరికోసం? ఎందుకోసం! మానవాళితోపాటు సమస్త జీవకోటి




మనుగడ కోసం కాదా? అగ్ర, సంపన్న దేశాలు ఈ సదస్సును చివరి అవకాశంగా భావించాల్సి ఉంది. ప్రపంచంలో అగ్ర, ధనిక దేశాలు పర్యావరణ పరిరక్షణ అవశ్యకత, కర్బన ఉద్గారాల కట్టడిలోనూ సదస్సు వేదికలపై చెప్పున్న నీతి వాక్యాలు ఖ్యాతిని పెంచుకునే చర్యలుగా భ్రమలు కల్పిస్తూ క్షేత్రస్థాయిలో ఆచరణలో ఏ మాత్రం పొంతన లేకుండా వ్యవహరిస్తున్నాయని మరోసారి రుజువైంది. భూతాపానికి కారణం అవుతున్న కార్బన్ ఉద్గారాల (గ్రీన్ హౌస్ గ్యాస్) విడుదల ధనిక దేశాల్లో అత్యధికంగా ఉంటుందని (ఐరాస)పర్యావరణ కార్యక్రమ నివేదిక స్పష్టం చేసింది. 2020లో కర్బన ఉద్గారాల ప్రపంచతలసరి 6.3 టన్నులు, (కార్బన్ డై ఆక్సైడ్ ఈక్వాలెంట్) కాగా భారత్ సగటు 2.4టన్నులు మాత్రమేనని వెల్లడించింది. నేడు జరుగుతున్న కాప్ 27సదస్సును పురస్కరించుకొని ఎమిషన్స్ గ్యాప్ రిపోర్ట్ 2022 క్లోజింగ్ విండో పేరుతో ఓ నివేదిక ఈ మధ్యనే విడుదలైంది. భూతాపాన్ని గణనీయంగా తగ్గించుకోవాలన్న 2015లోని ప్రపంచదేశాల ఉమ్మడి లక్ష్యం ప్యారిస్ ఒప్పందం నెరవేరకపోవడం నుండి గుణపాఠంతో కూడిన స్ఫూర్తిని పొంది ముందుకు సాగాల్సి ఉంది. కాని విపత్కర పర్యావరణ పరిణామాలను వెంటనేఅరికట్టకుండా ఫలితాన్ని ఆశించడం అత్యాశే అవుతుంది. ఈ పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలనే పేద దేశాల పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తల ఆవేదన అరణ్యరోదన కారాదు. ధనిక, అగ్రరాజ్యాలు అభివృద్ధి పేరుతో చేస్తున్న చర్యలే అధిక భూతాపానికి కారణం అని హెచ్చరిస్తున్న గత, తాజా నివేదిక నుండి అయినా కళ్లు తెరిచి అభివృద్ధి పారిశ్రామికీకరణ మాటున మానవ వినాశకర విధానాలతో సహజ వనరుల దోపిడీని ఉమ్మడి కార్యాచరణతో కట్టడి చేయాలి. మానవాళి మనుగడ కోసం సహజ వనరులను పరిమితంగా అవసరాల మేరకు వినియోగిస్తూ ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ రాబోవు వినాశననివారణకు వెంటనే కార్యరూపం దాల్చాలి. కర్బన ఉద్గారాల తటస్థ స్థితిని ప్రపంచ దేశాలన్నీ సమిష్టి విధానాలతో సాధించి తీరాలి. తాజాగా జరుగుతున్న ఈజిప్టులోని కాప్27 సదస్సులో అగ్ర, సంపన్న,పేద దేశాలు విశ్వమానవాళి భద్రమైన భరోసాతో కూడిన భవిత కోసం భూతాప నియంత్రణ వ్యూహాలు, విధానాల అమలుకు పూనుకోవాలి. ఇది మానవజాతి మనుగడ కోసమేనని విస్మరించరాదు. పాలకులు చిత్తశుద్ధితో తక్షణమే అమలుకు ప్రతిన పూనాలి. 2020లో వివిధ దేశాల తలసరి కర్బన ఉద్గారాల విడుదల ఇలా ఉంది. అమెరికా 14టన్నులు, రష్యా 13 టన్నులు, చైనా 9.7 టన్నులు, బ్రెజిల్, ఇండోనేషియా 7.5టన్నులు, ఐరోపా సమాజం 7.2 టన్నులు. ప్రపంచ సగటు 6.3కాగా భారత్ 2.4 టన్నులు. ఇలా భారత్ కర్బన ఉద్గారాల కట్టడిలో బేషుగ్గా వ్యవహరిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది. ప్రపంచ మానవాళి సమస్తం సంఘటితంగా ప్రకృతికి, భూగోళానికి హాని తలపెట్టకుండా జీవనం సాగించాలి. ప్రపంచ అగ్ర, సంపన్న దేశాల పాలకులు పంచభూతాలైన నేల,నింగి, గాలి, అగ్ని, నీరుల కాలుష్యాన్ని, విధ్వంసాన్ని విడనాడాలి. ఇవి ప్రపంచ మానవాళి అవసరాలు తీర్చగలవు. అభివృద్ధి, ప్రగతి పేరుతో పారిశ్రామికీకరణ మాటున భూమిని గాలిని నీరును పర్యావరణాన్ని విషతుల్యం చేయరాదు. అధునాతన శాస్త్రజ్ఞులైనా, అగ్రరాజ్యాలైనా, ఎంత ధనం వెచ్చించినా సహజ సంపదలను సృష్టించడం మనవల్ల కాదనే వాస్తవాన్ని గమనించి వాటిని వాడుకోవాలి. మానవాళి, పాలకులు శాస్త్రవిజ్ఞానం పేరుతోఉగ్ర రూపుడు అయితే ప్రకృతి మహోగ్రరూపం దాల్చి, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుంది. మనిషి స్వార్థంతో తన జీవితకాలం పొందాలని ప్రయత్నిస్తుంటాడు. ప్రకృతిని రక్షించాలనే స్పృహ తగ్గుతుంది. అగ్రరాజ్యాలు శాస్త్రవిజ్ఞానాన్ని అభివృద్ధిని మానవ వికాసానికి తోడ్పడేలా చూడాలి. కాని వినాశనానికి తావు ఇవ్వరాదు. ●

# పౌర సమాజం ప్రగతిబాట పట్టాలి

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

ప్రజలు అందించిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వారి పక్షాన గొంతెత్తాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉంది. పౌర సమాజం అంటే ప్రజలే. స్వాతంత్ర్యం ముందు నుంచీ పౌర సమాజం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ప్రజలందరూ మెరుగైన పౌర సమాజం ధ్యేయంగా ప్రగతిశీల వైపు మళ్లేలా చేయడం ప్రధాన లక్ష్యంగా పౌర సమాజం పనిచేయాలి. రాజ్యాంగం పౌరు లందరికీ కల్పించిన మానవ హక్కులు, పని హక్కు, జీవించే హక్కు వంటి వాటి విషయంలో ప్రభుత్వాలు ఉల్లంఘనలకు పాల్పడకుండా చూసే వ్యవస్థ పౌర సమాజం. బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాలు వెన్నుదన్నుగా నిలవడం, దగా పడిన ప్రజలకు అండగా ఉండటం, వీరి హక్కులను కాపాడడం కూడా పౌర సమాజం లక్ష్యంగా ఉంటుంది. ప్రగతిశీల సమాజం కోసం ప్రజా సంఘాలు, భావస్వరూప్యత కలిగిన పౌర సంఘాలు భుజంభుజం కలిపి నడవాలి. పౌర సమాజంలో అన్ని వర్గాల ప్రజలు చెరోవైపు నిలుస్తున్నారు. అధికారంలోని వారు హక్కులను కాలరాయడం, పత్రికా స్వేచ్ఛపై దాడి చేసి భావ స్వేచ్ఛను బజారుకీడిస్తున్నాయి. ప్రభుత్వం దాడి కన్నా ప్రమాదకరమైన ధోరణి పెట్టుబడిదారీ వ్యవస్థతో పొంచి ఉన్నది. అదే పౌర సమాజాన్ని శాసిస్తోంది. మెజారిటీ ప్రజల భావాలను, మైనార్టీగా ఉన్న పెట్టుబడిదారులు శాసించే స్థాయికి చేరింది. దేశంలో ఎదుగుతున్న పౌర సమాజాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలూ, వ్యూహాలూ శరవేగంగా అమలులోకి వస్తున్నాయన్న గుర్తింపు నేటి అవసరం. ప్రజాబాహుళ్యానికి చెందిన సర్వ విభాగాలను ఈ స్పృహ ఆచరించవలసిన సమయమిది. అసలు పౌర సమాజం నిరంతరం జాగరూకం అయి ఉండవలసిన అవసరం. ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని ఇవ్వకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారంగానే ఉద్యమకారులపైకేసులు బనాయించి ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రజల పక్షాన నిలబడి, పాలకులు స్వీయ లబ్ధికోసం చేసే పనులను ప్రజలు సమూహంగా ప్రశ్నించాలి. దేశంలో సమస్యలు పెరిగాయి. ప్రజలను తట్టి లేపాల్సిన సమయం వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. వైరుధ్యాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం విద్య,వైద్యం,వ్యవసాయం, ఉపాధి, దేశ సమగ్రత, మహిళా సాధికారత, పర్యావరణం అన్నీ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్‌ల ప్రయోజనాలకు దేశాన్ని తాకట్టుపెట్టారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగం లేక నిరుద్యోగులు, సంపాదన లేక చిరు వ్యాపారస్తులు, గిట్టుబాటుకాని వ్యవసాయంతో రైతులు, ఎదుగుబొదుగూ లేని కార్మికులు, విద్యవ్యవస్థలో లోపాలతో విద్యార్థులు, భరోసా లేని అసంఘటిత రంగవృత్తిదారులు, నిండా మునిగిన చేనేతలు ఇలా అన్ని రంగాల్లో దారిద్ర్యం తాండవిస్తుంది. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్టం ఇవ్వరు. కానీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు రైటాఫ్ చేస్తారు. నోట్ల రద్దుతో ప్రజలను బజారు కీడ్చిన ఘనత మనది. జిఎస్టీతో అన్ని రంగాల ప్రజలను క్షోభకు గురిచేశారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమిషన్ అన్నీ చెప్పుచేతల్లో పెట్టుకున్నారు. ఎన్నికలు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తో, స్ట్రాటజిస్ట్‌లతో, పోల్ మేనేజ్‌మెంట్, ఎలక్షన్ ఇంజినీరింగ్, సోషియల్ ఇంజినీరింగ్‌తోపాటు డబ్బు మద్యం విచ్చలవిడిగా ఖర్చుచేస్తూ ఎవరికి ఎంత ఇచ్చారని ప్రజలతో చెప్పిస్తున్నారు. మరోవైపు పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదు. నమోదు చేసుకున్న వారు కేవలం నలభై లేదా యాభై శాతం మందిలి ఎన్నికల్లో పాల్గొంటున్నారు. కులవివక్ష, మతోన్మాదం, విలువల విధ్వంసం, దళితులపై హింస జరుగుతున్నది. వీటిని వెలికి తీసి ప్రజాక్షేత్రంలో నిలబెట్టాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉన్నది. ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌర సమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పనిచేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌర సమాజ వ్యవస్థ కార్యకలాపాలు, అటు ప్రభుత్వానికీ, ఇటు దేశపౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌర హక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీ పడింది. అయితే భావ స్వాతంత్ర్యానికి భంగం కలిగించే రీతిలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు నోటి నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి. ఈ ధోరణిని నాయకులు ఆచరణలో ప్రదర్శిస్తున్నారు. ఈ ధోరణులకు ముకుతాడు వేయాల్సిన బాధ్యత పౌర సమాజ వ్యవస్థదే. అధికార, అనధికార, పాలక ప్రతిపక్షాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు పారదర్శకంగా, జవాబుదారీతనంతో నడుచుకునే విధంగా చేయడంలో కూడా పౌర సమాజ వ్యవస్థదే కీలకపాత్ర. ప్రజలను కులం,మతం, ప్రాంతం రొంపిలోకి దింపి పబ్బం గడుపుకుంటున్నారు. ఇది ప్రమాదకర ధోరణి. ఇంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో పాలక శక్తులు పౌరజీవనంలో ప్రతికోణంలోనూ, ప్రజల ఆహార అలవాట్లు, మత విశ్వాసాలలో, వస్త్రధారణలో జోక్యం చేసుకునే విధానానికి తెరలేపి సెక్యులర్ వ్యవస్థ మౌలిక ప్రయోజనాలనే దెబ్బతీస్తున్నాయని గ్రహించాలి.పౌరప్రజాసంఘాల మధ్య కలిసిపోదాం, కలుపుకుపోదాం అన్న ధోరణి ఉండాలి. భావ స్వరూప్యత కలిగిన వ్యక్తులు, సంఘాలు, సంస్థలుపార్టీలు ఏకతాటిపైకి రావాలి.●

# మీడియా స్వేచ్ఛకు ఎన్నో సవాళ్లు



రామకిష్టయ్య సంగనభట్ల

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా రంగం కష్టకాలంలో ఉంది. భారతదేశం లో ప్రతి సంవత్సరం నవంబరు 16వ తేదీన జాతీయ పత్రికా దినో త్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్‌సిఫార్సు మేరకు 1966 నవంబరు 16వ తేదీన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్స రం నవంబర్ 16వ తేదీన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోంది. భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్‌కౌన్సిళ్లు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిలుకు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలలోని 19 ఆర్టికల్ అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎండమావే అవుతున్నది. మే3వ తేదీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం. నవంబరు 16న 'భారత పత్రికా దినం' ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పురాకపోవడం విచారకరం. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండుతరగతులు ఉండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి. రెండవ తరగతి బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామి కార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను పణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, ఛానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధర కంటే తక్కువకు లభ్యం కావడం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తమకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా?




టీవీ ఛానల్స్‌కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ ఉండదు. అందుకే నేడు నూటికి తొంభైతొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడిదారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండాపోతోంది. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియల్‌ఎస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సివస్తోంది. మీడియా యజమానులు, రాజకీయనేతలకు మధ్య ఉన్న గీత దాదాపు చెరిగిపోయింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించడంతో పత్రికా స్వేచ్ఛ హరించుకుపోతున్నది. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా ఇతర పార్టీలు వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్షిప్ అమలు జరుపుతున్నాయి. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసేలోగా అబద్ధం ముప్పై అడుగులు ముందు ఉంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడుతున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడవేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసే కుట్ర దీనిలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో గోబెల్స్ వికటాట్టహాసం చేస్తున్నారు.వెనుకా ముందూ చూడకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించడం మనకు నిత్యం అనుభవైకవేద్యమే. నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందరగోళానికి గురి అవుతున్నారు. మనదేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతియేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన,జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియాఉండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు.ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియాసంస్థలనూ సరైనదారిలో పెట్టడం దాని లక్ష్యం. లక్ష్యసాధనకు ప్రెస్‌కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలి.●



# గుంటూరు వార్త

## 18న విద్యుత్ వినియోగదారుల సదస్సు

గుంటూరు, నవంబరు 15, ప్రభాతవార్తః ఈనెల 18వ తేదీన విద్యుత్తు వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆశాఖ ఇఇ శ్రీనివాసబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు నల్లచెరువులోని విద్యుత్తు భవన్‌లోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని చెప్పారు. విద్యుత్తు వినియోగదారులు సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## నేషనల్ మీన్స్‌మెరిట్ పరీక్ష ఫీజు గడువు తేదీ పొడిగింపు

గుంటూరు విద్య, నవంబర్ 15, ప్రభాతవార్త : 2022-23సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఫీజు గడువును నవంబర్ 25వరకు పొడిగించడమైంది.మరిన్ని వివరాలకు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గానీ ప్రభుత్వ పరీక్షల వెబ్ సైటు నందుగాని సంప్రదించగలరని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు తెలిపారు.

# దివికేగిన బుర్రిపాలెం బుల్లోడు

బుర్రిపాలెం (తెనాలి), నవంబర్15, ప్రభాతవార్త : ప్రముఖ సినీనటుడు, సూపర్‌స్టార్' కృష్ణ మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కార్డియాక్ అరెస్టుకు గురైన కృష్ణను కుటుంబ సభ్యులు హైదరాబాద్ గచ్చిబౌలిలోని కాంటినెంట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు ఝూమున ఆయన తుదిశ్వాస విడిచారు. కృష్ణ మృతితో ఆయన కుటుంబ సభ్యులతో పాటు, అభిమానులు తెలుగు సినీ లోకం శోకసంద్రంలో మునిగిపోయింది. 1942 మే 31న గుంటూరు జిల్లా తెనాలి మండలంలోని బుర్రిపాలెం గ్రామంలో వీరరాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతులకు కృష్ణ జన్మించారు. ఐదుగురు సంతానంలో ఈయనే పెద్దవారు. కృష్ణ అసలు పేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి. చిన్నప్పటి నుంచి ఆయనకు సినిమాలపై



బుర్రిపాలెంలోని కృష్ణ స్వగృహం

ఎంతో ఆసక్తి ఉండేది. అయితే ఆయన తల్లిదండ్రులు మాత్రం కృష్ణను ఇంజనీర్ చేయాలనుకున్నారు. కానీ, సీటు దొరక్కపోవడంతో డిగ్రీలో చేరారు. అక్కడ చదువుతున్నపుడు ఏలూరులో ప్రఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావుకు ఘనంగా సన్మానం జరిగింది. ఆ కార్యక్రమానికి హాజరైన కృష్ణకు సినిమాలపై ఇష్టం మరింత పెరిగి ఈ రంగం వైపు వచ్చేశారు. 1965లో ఇందిరను కృష్ణ వివాహం చేసుకున్నారు. వీరికి ఐదుగురు సంతానం. రమేష్‌బాబు, మహేష్‌బాబు, పద్మావతి, ప్రియదర్శిని, మంజుల. ఆ తర్వాత సినీ నటీ దర్శకురాలు విజయనిర్మలను కృష్ణ రెండో వివాహం చేసుకున్నారు. తేనే మనసులతో మొదలు పెట్టి... డిగ్రీ తర్వాత కూడా ఇంజనీరింగ్ సీటు కోసం ప్రయత్నించినా రాకపోవడంతో కృష్ణ ఇక సినిమాలనే తన భవిష్యత్‌గా ఎంచుకున్నారు. నటులు జగ్గయ్య, గుమ్మడి, నిర్మాత చక్రపాణి తెనాలికి చెందిన వారు కావడంతో మద్రాసు వెళ్ళి వారిని కలిశారు కృష్ణ. వయసు తక్కువగా ఉందని, కొంతకాలం ఆగి మద్రాసు వస్తే సినిమాల్లో మంచి అవకాశాలు వస్తాయని వారు సలహా ఇవ్వడంతో తిరిగి వచ్చిన కృష్ణ ప్రజానాట్య మండలిలో చేరి గరికపాటి రాజారావు సహకారంతో పలు నాటకాల్లో నటించి నటనపై అవగాహన పెంచుకున్నారు. 1964లో ప్రముఖ దర్శక, నిర్మాత ఆదుర్తి సుబ్బారావు తెరకెక్కించిన తేనే మనసులు సినిమాతో కృష్ణ సినీ ప్రయాణం మొదలైంది. ఈ సినిమాలో కృష్ణ నటన బాగోలేదని, ఆయనను తొలగించాలని దర్శకుడిపై ఒత్తిడి వచ్చింది.






అయినా ఆదుర్తి సుబ్బారావు తన నిర్ణయం మార్చుకోలేదు. 1965లో విడుదలైన ఆయన సినిమా ఘన విజయం సాధించింది. గూఢచారి 116 సక్సెస్‌తో...20సినిమాల్లో ఛాన్స్:= రెండో సినిమా కన్నె మనస్సుల్లో నటిస్తుండగానే గూఢచారి 116లో కృష్ణకు అవకాశం వచ్చింది. ఆ సినిమా అఖండ విజయం సాధించి ఆయన కెరీర్‌ను మలుపుతిప్పింది. అంతేనా తెలుగు ప్రేక్షకులు ముద్దుగా ఆయనను ఆంధ్రా జేమ్స్ బాండ్‌గా పిలుచుకునే వారు. ఈ విజయంతో కృష్ణ



ఏకంగా 20 సినిమాలకు హీరోగా ఎంపికయ్యారు. గూఢచారి 116తో ఆయన ఇమేజ్ అమాంతం పెరగడమే గాక, ఆ తర్వాత రెండు దశాబ్దాల్లో ఆయన మరో 6జేమ్స్ బాండ్ తరహా చిత్రాలు చేశారు. అవన్నీ ఆయనకు విజయాన్ని తెచ్చిపెట్టాయి. బాపు తీసిన పూర్తి అవుట్ డోర్ చిత్రం సాక్షి కృష్ణ ఇమేజిని పెంచింది. మానవత్వం మీద నమ్మకం గల పల్లెటూరి అమాయకుడి పాత్రలో నటించి మెప్పించిన చిత్రమిది. విజయనిర్మలతో నటించిన మొదటి చిత్రం కూడా ఇదే.

**ఏడాదిలో 18 సినిమాలు :** 70-71దశకంలో కృష్ణ నటన తెలుగు ప్రేక్షకులకు మరుపురానిది. ఒక ఏడాదిలో పదుల సంఖ్యలో ఆయన సినిమాలు విడుదలయ్యేవి. 1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు విడుదలయ్యాయి. ఆ తరువాత 1969లో 15 సిని మాలు, 1970లో 16 చిత్రాలు, 1971లో 11 సినిమాలు, 1972 లో 18 సినిమాలు, 1973లో 15 చిత్రాలు, 1974లో



13, 1980లో 17 సినిమాలు విడుదలయ్యాయి. ఒక దశలో కృష్ణ రోజుకు మూడు షిఫ్టుల్లో పని చేసేవారు.

**కొత్త సాంకేతికతను పరిచయం..** నాలుగు దశాబ్దాల పాటు సాగిన సినీ కెరీర్‌లో కృష్ణ 340పైగా సినిమాల్లో నటించారు. సినీ ప్రస్థానంలో ఎన్నో సాహసాలు చేసిన కృష్ణ డేరింగ్ అండ్ డాషింగ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు.

**రాజీవ్‌గాంధీ స్నేహంతో రాజకీయాల్లోకి :**

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కృష్ణకు సన్నిహితులు. ఆ అభిమానంతోనే 1984లో హస్తం పార్టీ తరపున ఏలూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 1991ఎన్నికల్లో మరోసారి ఏలూరు నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ తరువాత రాజీవ్‌గాంధీ హత్యకు గురవడంతో ఏలూరులో ఓటమితో కృష్ణ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తెలుగుదేశం, ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ పలు సినిమాలు చేశారు. 2010తర్వాత క్రమంగా సినిమాల నుంచి విరామం తీసుకున్నారు. 2016లో వచ్చిన శ్రీశ్రీకృష్ణ నటించిన చివరి చిత్రం

**పురస్కారాలు :** సినీ రంగంలో విశేష సేవలందించిన కృష్ణకు పలు పురస్కారాలు వరించాయి. ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం (1997), ఎన్టీఆర్ జాతీయ పురస్కారం (2003), ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (2008), పద్మభూషణ్ పురస్కారం (2009)లభించాయి.

## సూపర్‌స్టార్ కృష్ణకు ఏఎన్‌యు నివాళి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం, నవంబరు15, ప్రభాత వార్త: తెలుగు సినీ వినీలా కాశంలో మరో తార రాలి పోయింది. తెలుగు సినీ పరి శ్రమలో అత్యధిక చిత్రాలలో హీరోగా నటించిన నటశేఖర్ కృష్ణకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. నివాళి సభకు విశ్వవిద్యాలయ వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఘట్టమనేని కృష్ణ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సినీ రంగంలో ఎటువంటి వివాదాలకు తావులేకుండా మనసున్న మారాజుగా మనగలిగిన ఏకైక వ్యక్తిగా కృష్ణ నిలుస్తారన్నారు. తెలుగు సినీ చరిత్రలో ఎన్నొ మర్చిపోలేని ముఖ్య ఘట్టాలకు కారకుడైన నటుడుగా ఉన్నారని గుర్తుచేశారు. తెలుగులో మొట్టమొదటి సినీ స్కోప్, 70ఎంఎం, డిటిఎస్ చిత్రాలకు అంకురార్పణ చేసింది కృష్ణ అని అన్నారు. రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణలు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చిత్రంలో చరిత్రలో నిలిచిందని, ఆంధ్రజేమ్స్ బాండ్‌గా కృష్ణను తప్ప మరొకరిని ఊహించుకోలేమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కృష్ణకు 2500 అభిమాన సంఘాలు ఉన్న నటుడుగా కృష్ణ తిరుగులేని కథానాయకునిగా నిలిచారని గుర్తుచేశారు. ఈ సభలో ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి, ఆచార్య గంగాధరరావు, ఆచార్య సిద్దయ్య, ఓఎస్‌డి సునీత, సిడిసి డీన్ మధుబాబు, సిడిఇ డైరెక్టర్ నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఉదయకుమార్ తదితరులు కృష్ణ నివాళులు అర్పించారు.

## పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన

గుంటూరు, నవంబరు 15, ప్రభాతవార్తః జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనకు మంచి స్పందన లభించింది. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించిన విషయం విదితమే. దీనిలో భాగంగా మంగళవారం గాయత్రి బుక్ సెంటర్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనఏర్పాటు చేశారు. ఆ ప్రదర్శనను ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఛైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడారు. పుస్తక ప్రదర్శనలో వెంకటేశ్వరబాలకుటీర్, సెయింట్ జోసఫ్ స్కూల్, కన్నా విద్యాసంస్థలు, మాజేటి గురవయ్య హైస్కూల్ విద్యార్థులు పాల్గొని వివిధ పుస్తకాలను ఆసక్తిగా పరిశీలించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి చిన్నసాని శ్రీనివాసరెడ్డి, ఉప గ్రంథపాలకులు తదితరులు పాల్గొన్నారు. ఏటుకూరు శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి పరమేశ్వరి తెలిపారు.

## నూతన సైన్స్‌ల్యాబ్ ప్రారంభం

గుంటూరు విద్య, నవంబర్ 15, ప్రభాతవార్త : ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా కరూర్ వైశ్యా బ్యాంక్ సీఎస్ఆర్ ఫండ్స్‌తో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌ను గుంటూరు పట్టాభిపురం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరూర్ వైశ్యా బ్యాంక్ విజయవాడ డివిజనల్ హెడ్ కెవిఎస్ ప్రసాద్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బాలల దినోత్సవ సందర్భంగా పట్టాభిపురం స్కూల్లో సైన్స్ ల్యాబ్ ప్రారంభించడం చాలా సంతోషదాయకమన్నారు.కరూర్ వైశ్యా బ్యాంక్ గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు.హెచ్‌సి, హెచ్ఎస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ జి.శివరామకృష్ణప్రసాద్ కరూర్ వైశ్యా బ్యాంక్ సేవలను కొనియాడారు.గుంటూరు మెయిన్ బ్రాంచ్ మేనేజర్ సీఎం అరవింద్,గుజ్జనగుండ్ల బ్రాంచ్ మేనేజర్ జి.సూర్యతేజ,మరియు పట్టాభిపురం ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జనావాసాలకు దూరంగా జగనన్న కాలనీలు

మంగళగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త : తాము అధికారంలోనికి వస్తే ఏడాదికి ఐదు లక్షల చొప్పున ఐదేళ్ళలో 25లక్షల ఇళ్ళు కట్టించి ఇస్తామని వైఎస్ జగన్మోహనరెడ్డి హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాక మాట తప్పారని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు.మంగళవారం ఉదయం నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల



సమావేశంలో చిల్లపల్లి మాట్లాడారు.మూడున్నరేళ్ళలో కేవలం 1లక్షా 52వేల ఇళ్ళు మాత్రమే కట్టించారన్నారు.మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా కేటాయించిన ఇళ్ళలో మంగళగిరి వాటా ఎంతో చెప్పాలని ప్రశ్నించారు.మండల పరిధిలోని ఆత్మకూరులో 300గృహాలు కట్టించారని అయితే ఆ కాలనీ జనావాసాలకు దూరంగా ఉందని పాములు విషసర్పాలు సంచరిస్తున్నాయని అన్నారు.అడ్రస్ ప్రూఫ్ కూడా లేని ప్రాంతంలో జంతువులు కూడా నివసించేందుకు ఆశక్తి చూపని ప్రాంతంలో జగనన్న ఇళ్ళు అంటూ కట్టించారని అన్నారు.ఆ ప్రాంతానికి సందర్శన నిమిత్తం వెళ్ళిన సందర్భంలో అక్కడ ప్రజలు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.నవులూరులో ఇళ్ళు నిర్మించి కనీస సదుపాయాలు కల్పించలేదన్నారు.మంగళగిరిలో నిర్మితమైన టిడ్కో గృహాలను రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సందర్శించేందుకు వెళ్ళామన్నారు.ఆ సమయంలో లబ్దిదారులు ముసుగులో ఉన్న కొందరు వైసీపీ కార్యకర్తలు తమను అడ్డుకొని ఆటంకం సృష్టించారన్నారు.జనసేన పార్టీ నగర కో-ఆర్డినేటర్ మునగపాటి వెంకట మారుతీరావు,చేనేత విభాగం నాయకులు జంజనం వెంకట సాంబశివరావు,రాష్ట్ర కార్యదర్శి విజయ్‌శేఖర్ నాయకులు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ఏఇల వారీగా నివేదికలు: జిఎంసి కమిషనర్ కీర్తి ఆదేశం

గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 15, ప్రభాతవార్త : నగరంలో టెండర్ పొందిన అభివృద్ధి పనులు వేగంగా జరగాలని,పనుల పురోగతిపై ప్రతిరోజు ఏఈ ల వారీగా నివేదిక ఇవ్వాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.మంగళవారం కమీషనర్ చాంబర్‌లో నగరంలో జరుగుతున్న, చేపట్టాలిస్న అభివృద్ధి పనులు,నాడు-నేడు పనులు,తదితర అంశాలపై ఇంజనీరింగ్,విద్యుత్ శాఖ,హౌసింగ్,ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే టెండర్ పొందిన పనులుఎక్కడా మందకొడిగా జరగడానికి వీల్లేదని పనుల వేగవంతంకు ఏఈల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలన్నారు.వార్డుల వారీగా ప్రజా ప్రతినిధులు లేదా ప్రజల నుండి నూతన విద్యుత్ లైన్లకోసం వచ్చిన ఆర్జీల మేరకు విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకొని లైన్ల ఏర్పాటు చేయాలన్నారు.లే అవుట్స్‌లో ఇళ్ళ నిర్మాణాలకు కాంట్రాక్ట్ తీసుకున్నవారు నిర్ధేశిత గడువులోగా పనులు చేయాలన్నారు.నాడు నేడులో భాగంగా పాఠశాలలో అభివృద్ధి పనుల వేగవంతంపై ఈఈలు నేరుగా పరిశీలించాలని పనుల వేగవంతంపై కాంట్రాక్టర్లతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలోఅసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ,ఎస్ఈ భాస్కర్,ఈఈలు కొండారెడ్డి,సుందరామిరెడ్డి,ఏపిసిపిడిసిఎల్ ఈఈ శ్రీనివాసులు,నగరపాలక సంస్థ డిఈలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తకాలు అందజేత

వట్టిచెరుకూరు, నవంబర్ 15, ప్రభాతవార్త : వట్టిచెరుకూరు మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండోరోజు పుస్తక ప్రదర్శన,దాతల ఆధ్వర్యంలో గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ,విద్యార్థులకు పుస్తక పఠనం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రంథాలయ అధికారిణి ఎస్.కనకదుర్గ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాదెండ్ల అప్పారావు మాస్టారు పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగింది.చైతన్య గోదావరి బ్యాంక్ మేనేజర్ జ్యోతి, నాదెండ్ల అప్పారావు మాస్టారు,మన్నే వెంకట తిరుపతిరావు,జెడ్పిహెచ్ స్కూల్ అసిస్టెంట్ బి.గోపినాయక్ విలువైన పాఠ్యపుస్తకాలు,వాల్ క్లాక్ గ్రంథాలయాధికారిణి ఎస్.కనకదుర్గకు అందించారు.

## మౌలిక సదుపాయాలు పక్కాగా ఏర్పాట్లు: లోకేష్ హామీ

మంగళగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త : పేదలకు మంగళగిరి నియోజకవర్గంలో 10వేల ఇళ్ళు నిర్మించి మౌలిక సదుపాయాలు అన్ని పక్కాగా ఏర్పాటుచేసే బాధ్యత తాను తీసుకుంటానని తెదేపా జాతీయ ప్రధాన



కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.ఉండవల్లి గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు.తొలుత పోలకమ్మతల్లి ఆలయంలో నారా లోకేష్ ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం ఉండవల్లిలో బాదుడే బాదుడు కార్యక్రమంలో నారా లోకేష్ మాట్లాడుతూ ప్రధాని రాష్ట్రంలో పర్యటిస్తే సార్,సార్,సార్ కేసులు మాఫీ చేయండి అంటూ ప్రధానిని వేడుకోవడం తప్ప రాష్ట్రం కోసం జగన్‌రెడ్డి సాధించింది ఏమీ లేదని విమర్శించారు.ఎమ్మెల్యే ఆర్కేని మంగళగిరిలో రెండుసార్లు గెలిపిస్తే అభివృద్ధిని గాలికొదిలారు.అవినీతి చేయడంలోనూ నటనలోను బిజీగా ఉన్నారని ఆరోపించారు.40ఏళ్ళుగా ఇరిగేషన్,అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి గెలిచిన ఏడాదిలో బట్టలు పెట్టి ఇళ్ళ పట్టాలు ఇస్తాను అని హామీ ఇచ్చారు.దేవుడి మాన్యం ప్రాంతంలో 48గంటల్లోనే రోడ్డు వేయించి జంగిల్ క్లియరెన్స్ చేయిస్తాఅన్నారు.ఉండవల్లి కొండపై గ్రావెల్ దోపిడి జరుగుతుందని,అనుమతి గోరంత దోచింది కొండంత అని వ్యాఖ్యానించారు.అనంతరం నారా లోకేష్ ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను లోకేష్ పరామర్శించారు.కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ కట్ చేశారని,ఏడాది నుండి పెన్షన్ రావడం లేదంటూ స్థానిక ఓ వృద్దురాలు నారా లోకేష్‌వద్ద ఆవేదన వ్యక్తంచేశారు.ఇరిగేషన్ భూముల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని ఎమ్మెల్యే మోసం చేశారని,కనీసం ఇప్పుడు మమ్మల్ని పలకరించడానికి కూడా రావడం లేదంటూ లోకేష్ ఎదుట స్థానికులు బాధను వ్యక్తంచేశారు.అటవీ భూముల్లో ఉన్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని అన్నారు.మూడున్నర ఏళ్ళు అయినా ఏమి నెరవేర్చలేదని స్థానికులు సమస్యలు లోకేష్ ఎదుట ఏకరువు పెట్టారు.రోడ్లు,డ్రైనేజీ,తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం.చెత్తపన్ను కట్టాలని వేదిస్తున్నారు.దేవుడి మాన్యం ప్రాంతంలో నివశిస్తున్న వారికి అనేక సమస్యలున్నా అధికారులు కనీసం మావైపు చూడటం లేదంటూ స్థానికులు అంటున్నారు.


FORM NO.14 [See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India, )
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/1228/2018 Date : 07-11-2022

State Bank of India, SARB, Visakhapatnam
*Versus*
M/S Bismillah Exports & Importers & Others

To:
CD-1: M/s. Bismillah Exports & Importers, D.No.15-13-61, 1st Line, Guntur.
CD-2: Shri Shaik Abdul Salam, D.No.15-13-61, 1st Line, Guntur.
CD-3: Smt. Jakkireddy Sivamma, W/o. Brahmareddy, D.No.26-19-178/2, 2nd Line, A.T. Agraharam, Guntur.
CD-4: Sri Jakkireddy Brahmareddy, D.No.26-19-178/2, 2nd Line, A.T. Agraharam, Guntur.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/565/2014 an amount of **Rs. 2,38,38,266.80** (Rupees Two Crore Thirty Eight Lakhs Thirty Eight Thousands Two Hundred Sixty Six And Paise Eighty Only) along with pendentellite and future interest @ 14.50% p.a. and other expenses with monthly rests on the above said amount from **17.09.2014** till realization and costs has become due to against you (Jointly and Severally / Fully / Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **19/12/2022 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay, __
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Given under my hand and seal of the Tribunal, on this date: 07/11/2022

(B.N.S.V.S.K.BANGARRAJU)
RECOVERY OFFICER

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**అమృతలూరు, నవంబరు 15, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు సందర్భంగా 100 సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బోడపాడులో 3 ప్రాథమిక పాఠశాలలు, 2 అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్థులు 50 మందికి దుస్తులు పంపిణీ చేశారు. మాజీ మం త్రి జెఆర్ పుష్పరాజ్ జ్ఞాపకార్థం బోడపాడు గ్రామ సర్పంచ్ కనగాల శ్రీనివాసరావు, కొరటాల లీలాసత్యసాయి, కంభం క్రాంతికుమార్, కొత్తపల్లి బుజ్జిబాబు చేతులమీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ల చౌదరి, మేరుగ సురేష్, జాస్తి అశోక్, మోపర్తి సంజీవరావు, మోపర్తి జక్రయ్య, బర్మా బాగ్యరాజు, మోపర్తి చంద్రయ్య, ఉపాధ్యాయులు జి శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు సత్యవతి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సూపర్‌స్టార్ కృష్ణ మృతి సినీ, కళారంగానికి తీరనిలోటు

**రేపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్ నటశేఖర కృష్ణ మృతి సినీ, కళారంగానికి తీరనిలోటని రేపల్లె కళాసమితి అధ్యక్షుడు మల్లెల రామచంద్రరావు అన్నారు. మంగళవారం సినీనటుడు కృష్ణ మృతికి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కళాకారులకు ఆయన సహాయ సహకారాలు అందించారన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన మహోన్నతవ్యక్తి కృష్ణ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడె గోరేశంకర్, శింగం వరప్రసాద్, మేకా రామకృష్ణ, యార్లగడ్డ బుచ్చిరావు, కొల్లూరు వాసు, శాంతారావు, వి మస్తాన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తకాలను రోజూ చదవాలి

**నిజాంపట్నం, నవంబరు 15, ప్రభాతవార్త:** గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నంలోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. స్థానిక జడ్‌పి ఉన్నతపాఠశాల విద్యార్థులు పుస్తకాలను పరిశీలించి కొంతసమయం చదివారు. పుస్తకాలలోని విషయాలను చర్చించుకున్నారు. ఉపాధ్యాయులు పుస్తకాల విలువను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఆర్ఇజిఎస్ కూలీలకు పలుగులు అందజేత

**చెరుకుపల్లి, నవంబరు 15, ప్రభాతవార్త:** ఎక్కువ పనిదినాలను ఉపయోగించుకున్న ఎన్ఆర్ఇజిఎస్ కూలీలకు పలుగులను అందజేశామని ఎంపిపి మత్తి దివాకరరత్నప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో 518 మంది కూలీలకు పలుగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలమ్మ, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలతో ఎంతో ఉపయోగం

**కొల్లూరు, నవంబరు 15, ప్రభాతవార్త:** స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పుస్తక ప్రదర్శన నిర్వహించామని గ్రంథాలయ అధికారి రాంబాబు తెలిపారు. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లూరు పంచాయితీ కార్యదర్శి బి మల్లికార్జున పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం కార్యదర్శి డ్రగ్స్ పై అవగాహన, పుస్తకాలు చదవటంయొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సబ్ జూనియర్ విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు అనే అంశంపై, జూనియర్ విద్యార్థులకు పుస్తకాలు చదవటం యొక్క ప్రాధాన్యత అనే అంశంపై, సీనియర్ విద్యార్థులకు సమాజం నుంచి మాదకద్రవ్యాలను ఎలా అరికట్టాలి అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వారోత్సవాల పర్యవేక్షకులుగా కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు దేవిద్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సిహెచ్ సుధాకర్‌లు ఉన్నారు.



## ప్రభుత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**కొల్లిపర, నవంబరు 15 ప్రభాతవార్త:** ప్రతి పేదవాడి ఇంట్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తూములూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని ప్రభుత్వం మూడు సంవత్స రాలుగా అందించిన సంక్షేమ పథకాలను కుటుంబాల వారీగా పొందిన లబ్ధిని మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పార్టీ నాయకులతో కలసి ప్రతి ఇంటికీ వెళ్ళి వివరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణాబాయి, ఎంపిపి భీమవరపు పద్మావతి, ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్ధార్ నాంచారయ్య, వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఈమని హరికోటిరెడ్డి, ఎంపిటీసీ సభ్యులు అవుతు బసవపున్నారెడ్డి, మర్రెడ్డి మాధవి, శ్రీలత, నాయకులు బద్దిగం శ్రీనివాసరెడ్డి, అడపా నారాయణరెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, అద్దంకి వేణుగోపాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాణాలకు తగ్గట్లుగా ఓటర్ల జాబితా ఉండాలి

**- నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్**

**పొన్నూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా రూపకల్పన ప్రమాణాలకు తగ్గట్లుగా ఉండేవిధంగా రూపొందించేందుకు మండలస్థాయి ఎన్నికల అధికారులు కృషి చేయాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణలో ఓటర్ల జనాభా నిష్పత్తి కన్నా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితా ప్రమాణాలలో ప్రతి వెయ్యి మంది జనాభాకు 750మంది మాత్రమే ఓటర్లుగా ఉండాల్సి ఉందన్నారు. అయితే ప్రస్తుతం 820గా ఉందన్నారు. ఓటర్ల జాబితా నిష్పత్తిపై కసరత్తు చేసిన అధికారులు జాబితాలో డబుల్ ఎంట్రీలు, మరణించినవారు 9,500మంది ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. త్వరలో ప్రచురించే ఓటర్ల తుదిజాబితాలో వీరిని తొలగించి ప్రచురించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని పొన్నూరు అర్బన్, పొన్నూరు రూరల్, చేబ్రోలు, పెదకాకాని మండలాల పరిధిలో డబుల్ ఎంట్రీలు, మరణించినవారిని తొలగించడం జరుగుతుందన్నారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారు చేయాలన్నదే ఎన్నికల కమిషన్ విధి అని హరిహరనాథ్ చెప్పారు. సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మోవిడి వాణి, పొన్నూరు, పెదకాకాని మండల తహశీల్దార్లు ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్, రత్నం, డిప్యూటీ తహశీల్దార్(ఎన్నికలు) సివిఎల్ ఫణికుమార్, మునిసిపల్ పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు పాల్గొన్నారు.



## వరిపైరులో పొటాష్ లోపంపై చర్యలు చేపట్టాలి

**- మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య**

**పొన్నూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:** ప్రస్తుతం వరిపైరులో పొటాష్ లోపం కనిపిస్తుందని, దీని నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య సూచించారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలోని వరిపైరులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేగల మాట్లాడుతూ పొటాష్ లోపం వల్ల చేను ఎర్రబారుతుందన్నారు. ఈ లోపాన్ని తగ్గించేందుకు 15-20కిల్లో యూరియా, 20కిలోల పొటాష్ కలిపి ఎకరానికి చల్లడం ద్వారా మొక్కకు పొటాష్‌ని అందించవచ్చని సూచించారు. దుక్కి దున్నే సమయంలో, పైరు చిరుపొట్ట దశలో ఉన్నప్పుడు పొటాష్ వేసుకోవడం వల్ల ఈ సమస్యను ముందుగానే పరిష్కరించుకోవచ్చన్నారు. పురుగు, దోమను తట్టుకునే విధంగా మొక్క బలంగా అవుతుందన్నారు. వ్యవసాయాధికారి వెంట వ్యవసాయ సలహా మండలి జిల్లా డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, దేగల శ్రీరామమూర్తి, పుప్పాల శివశంకరరావు, వ్యవసాయ అగ్రికల్చర్ అసిస్టెంట్ వై.అశ్విని, రైతులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు నాణ్యతతో చేపట్టాలి

**పొన్నూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:** పేజ్-2 మనబడి నాడు-నేడు పనులు నూరుశాతం నాణ్యతతో చేపట్టాలని నాడు-నేడు కోఆర్డినేటర్ ఎ.గోపి సూచించారు. నాడు-నేడు పనులు పరిశీలించే సభ్యుల బృందం మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను ఆకస్మికంగా పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నాడు-నేడు పనులు త్వరగా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా సంబంధిత పనులను చేపట్టాలన్నారు. అనంతరం సభ్యుల బృందం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ మోను ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలను అందజేస్తున్నారా? లేదా? రుచి, శుచిగా ఆహార పదార్థాలు ఉంటున్నాయా?లేదా? అనే విషయాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు జె.ఉమాదేవి, సిఆర్పీ అరుణ, టివి శ్రీనివాస్, బోలా కిరణ్, యానిమేటర్ కె.అమలావతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సేవే లయన్స్ ఫ్రెండ్లీ వాకర్స్‌క్లబ్ లక్ష్యం

**పొన్నూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ ఫ్రెండ్లీ వాకర్స్‌క్లబ్ లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఆ క్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ అన్నారు. మండల పరిధిలో ని వల్లభరావుపాలెం గ్రామానికి చెందిన 40మంది రోగులకు శస్త్రచికిత్సల కోసం కాటూరు మెడికల్ వైద్యశాలకు మంగళవారం తరలించారు. ఇటీవల నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపు లో వీరికి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నిర్ణయించారు. ఆ మేరకు వీరిని కాటూరి మెడికల్ కళాశాలకు తరలించారు. గ్రామానికి చెందిన కోన లక్ష్మి నరసింహారావు సౌజన్యంతో ముందుకు సాగుతు న్నట్లు సిఎస్ఆర్కే శర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు లయన్స్‌క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**రేపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయిని దేవరకొండ శ్రీలక్ష్మి అన్నారు. మంగళవారం సా ్థనిక శాఖా గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతివిద్యార్థి తప్పనిసరిగా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయటం ఎంతో మేలు అన్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన అనేక పుస్తకాలు లభిస్తాయన్నారు. వాటిని చదవటంవల్ల ఎంతో జ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ కోటేశ్వరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తాం

**-జిల్లాలో 62క్లస్టర్ల ద్వారా ధాన్యం కొనుగోలు-జాయింట్ కలెక్టర్ రాజకుమారి**

**పొన్నూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:** డిసెంబరు మాసము నుంచి రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో పది రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేపట్టనున్నట్లు చెప్పారు. రైతులు పంట వివరాలను నమోదు చేసుకున్న తర్వాత గ్రామ వ్యవసాయ సహాయకులు కూపన్ జనరేట్ చేసి తగిన తేదీని సూచిస్తారని చెప్పారు. కూపన్ జారీ చేశాక నిర్ధేశించిన తేదీలలో ధాన్యం కొనుగోలు సిబ్బంది(టి.ఏ) రైతుల యొక్క ధాన్యమును వారి యొక్క కల్లములోగాని, వారు నిల్వ చేసిన ప్రదేశంలో కానీ నిర్ధేశించిన నాణ్యతను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాలకు లోబడి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 17శాతానికి మించి తేమశాతం ఉంటే రైతు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కేంద్రానికి తీసుకురావాల్సి ఉంటుందన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని, మద్దతు ధరకు ప్రభుత్వానికి విక్రయించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. గుంటూరు జిల్లాలో 150రైతు భరోసా కేంద్రాలను 62రైతు భరోసా కేంద్రాల క్లస్టర్‌గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన గొనె సంచులు, హమాలీలను, ధాన్యం రవాణా వాహనాలను ప్రభుత్వం వారే ఏర్పాటు చేస్తారని చెప్పారు. రైతు భరించేటట్లయితే దానికి ప్రభుత్వం నిర్ణయించిన రుసుము ధాన్యం డబ్బులతో



పాటుగా రైతుకు 21రోజులలో చెల్లించడం జరుగుతుందన్నారు. 75కిలోల బస్తాకు ప్రభుత్వం రూ.1545/- ఇస్తుందన్నారు. రైతులు సొంతంగా ప్రభుత్వానికి ధాన్యం విక్రయిస్తే 21రోజుల్లో ఆ నిధులను వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు దర ఎగ్రేడు రకం క్వింటాలు రూ.2.060/- కంటే తక్కువకు కొనుగోలు చేయరాదని, అలా చేస్తే బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, మిల్లర్లు ధాన్యం సేకరణలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం పలు రైసు మిల్లులను పరిశీలించి పలు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ వెంట తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్, సిఎస్‌డిటి కంటే భువనేశ్వరి, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అనుపమ, రైస్ మిల్లర్లు ఆకుల సాంబశివరావు, బి.వి.చౌదరి తదితరులున్నారు.

## ఎస్టీ,ఎస్సీ కేసులలో సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ జరపాలి

**బాపట్లరూరల్, నవంబర్15, ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ కేసులకుసంబందించిన పోలీసు అధికారులు వృత్తి నైపుణ్యత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విచారణ జరపాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఎస్సీ,ఎస్టీ కేసులపై డీఎస్పీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ.ఎస్టీ అట్రాసిటి పిర్యాదులు అందిన వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టాలన్నారు .కేసుల విచారణ సమయంలో బాధితులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. పారదర్శకంగా నిస్పక్షపాతంగా వ్యవహరిస్తూ వృత్తి నైపుణ్యత, సాంక్షేతికపరిజ్ఞానాన్ని వినియోగించుని త్వరితగతిన విచారణ పూర్తి చేయాలన్నారు. నిర్ధేశిత కాల వ్యవదిలో కోర్టులో చార్జీషీటు దాకలు చేసిసమర్ధవంతమైన ట్రయిల్‌ద్వారా నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల నమోదు ,ధర్యాప్తులో అలసత ్వంవహించరాదని అలసత్వం వహించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లాలో ఇప్పటి వరకు ఎస్సీ.ఎస్టీ అట్రాసిటి యాక్టు ప్రకారం నమోదైన కేసుల వివరాలువాటి పురోగతి గురించి అధికారులనుఅడిగి తెలుసుకున్నారు. కేసుల ఫైల్స్‌ను స్వయంగా పరిశీలించి సదరు కేసుల్లో దర్యాప్తు నిందితుల అరెస్టు చార్జీషీటుదాకలు తదితరల విషయాల్లో సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు, చీరాల డిఎస్పీ పి.శ్రీకాంత్, డిసిఆర్‌జి డిఎస్పీ జి.లక్ష్మయ్య, డిసిఆర్‌డి ఇన్స్‌పెక్టర్ ఎన్ కిషోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



## పెర్లీ పాల ఉత్పత్తిదారుల సంఘంలో విచారణ

**కర్లపాలెం, నవంబర్15, ప్రభాతవార్త:** మండల పరిదిలోని పేర్లీ గ్రామంలో ఉన్న పేర్లీ పాల ఉత్పత్తి దారులు పరస్పర సహాకార సంఘం లో అక్రమాలు జరిగాయని అదే గ్రామానికి చెందిన జోగి భూవతిరావు, ఏడుగురు సభ్యులు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. దీనిపై విచారణ అధికారిగా కోఅపరెటీవ్ శాఖకు చెందిన ఎవి హానుమంతరావును విచారణ అధికారిగా నియమించారు. గత కొన్ని రోజులుగా ఆయన పేర్లీ గ్రామంలో పాల ఉత్పత్తి దారులను విడివిడిగా విచారించి పలు విషయాలను రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేర్లీ ఉత్పత్తిదారుల పరస్పర సహాకార సంఘానికి అధ్యక్షుడిగా ఉన్న దబ్బకూటి రవీంద్ర గత 25 సంవత్సరాలుగా ఎటుంటి ఎన్నికలు లేకుండా అతనే అధ్యక్షుడిగా ఉంటూ సభ్యులను మోసం చేశారని పిర్యాదులో పెర్కోన్నారని వివరించారు. ఒక రోజుకు 1500 లీటర్ల పాలు సేకరిస్తూన్నారని వాటికి సంబందించి లెక్కలే లేవన్నారు. బోనస్ సరిగా పంపిణి చేయడం లేదని సంఘంలో సభ్యత్వం కూడా తనకు నచ్చిన వారినిచ్చి వారిని డైరెక్టర్లుగా నియమించుకున్నారన్నారు. మిగిలిన వారిని అన్యాయం చేశారన్నారు. పై అరోపణల పై విచారణ చేయడాని రాగా విచారణ అధ్యక్షుడు రవీ ంద్ర సహాకరించటం లేదని మంగళవారం విచారణకు కూడా అయన హాజరు కాలేదన్నారు. దీనిపై జిల్లా అధికారులకు తన విచారణలో వెలుగు చూపిన విషయాలను నివేదిక ఇస్తానని తదుపరి చర్యల కోసం జిల్లా అధికారులకు నివేధిక సమర్పిస్తానన్నారు. ఈ సందర్భంగా సభ్యులు అరోపిస్తూ అధ్యక్షులు రవీంద్ర దాదాపు రూ.3కోట్ల రూపాయలు అవినీతి చేసినట్లు అరోపించారు. విచారణ చేసి అతనిని అనర్హుడిగా ప్రకటించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## సినీ ఇండ్రస్టిలో ఎప్పటికి సాహాస యోధుడు సూపర్ స్టార్ కృష్ణ

**కర్లపాలెం, నవంబర్15, ప్రభాతవార్త:** సినీ రంగంలోనే తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకుని ఎన్నో సాహసాలకు చిరునామాగా నిలిచిన సూపర్‌స్టార్ కృష్ణ మరణం తెలుగు సీని పరిశ్రమకు తీరని లోటని కర్లపాలెం మండల కృష్ణ, మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ అద్యక్షులు షేక్ హాక్ తెలిపారు. స్థానిక కర్లపాలెం సెంటర్లో సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల అయన అభిమానులు అయన చిత్రపటానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయభారత్ రెడ్డి మాట్లాడుతూ తన చలన చిత్రాల ద్వారా గొప్ప గొప్ప సందేశాలను సమాజానికి అందించి ఎంతో మంది యువతకు మార్గనిర్ధేశం చేసిన గోప్ప నటుడన్నారు. పేదరికం, రుగ ్మతలు, అసాంఘీక కార్యకలాపాల పై నిత్యం పోరాడి అటువంటి చిత్రాల ద్వారా గోప్ప సందేశాలను సమాజానికి అందించిన జేమ్స్‌బాండ్ కృష్ణ అని అన్నారు. మాజి ఎంపీటీసి సామ్యేల్‌జాన్ మాట్లాడుతూ మాయదారి మల్లిగాడు, ఆగ్ని పర్వతం, చిత్రాల్లో ఆయన నటన అమోఘం అన్నారు. రాజకీయ వేత్తగా కాంగ్రెస్‌ప్రభుత్వంలో మంచి సంభందాలు నడిపి తదనంతరం మాజి ముఖ్యమంత్రి రాజశేఖరెడ్డి, సిఎం జగన్‌తో మంచి సంభందాలు కల్గిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి, చీరంజీవి అసోసియేషన్ అద్యక్షులు తోట నారాయణ, బెనర్జీ, నాగిరెడ్డి, అప్పారావు, బాబూరావు, అట్ల వేణుమోహాన్‌రెడ్డి, కాగిత రాజేష్ తదిరులు పాల్గోన్నారు.



## మహిళా అభ్యున్నతే ధ్యేంగా పనిచేసే పార్టీ టిడిపి

**-టిడిపి పాలనలో సున్నా వడ్డీకే రుణాలు - మాటా మంతి కార్యక్రమంలో వేగేశన**

**బాపట్ల, నవంబర్15, ప్రభాతవార్త:** మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు తెలుగు మహిళా రాష్ట్ర అద్యక్షులరాలు వంగళపూడి అనిత పిలుపు మేరకు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాటా మంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మట్లాడుతూ మహిళల అభ్యున్నతి కృషి చేసిన పార్టీ టిడిపి అని ,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగభాగం వాటా కల్పించి సంచలనాత ్మక మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. మాటా మంతి కార్యక్రమం ద్వారా మహిళలు ప్రజల్లో కి వెళ్లి వైసిపి అరాచకాలను ప్రజలకు అర్ధమయ్యే రీతిలో వాస్తవాలను వివరించాలన్నారు. మధ్యపాన నిషేదం హామి ఇచ్చి అదికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసిపి ప్రభుత్వం మద్యమే ప్రధాన ఆధాయ వనరుగా చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నాశిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రం తిరిగి గాడిన పడాలంటే టిడిపి మరళా అధికారంలోకి రావాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చే విధంగా మహిళలందరూ క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. అనంతరం మహిళల మేద జరుగుతున్న దాడులకు నిరసనగా పోస్టర్ అవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు మహిళా అద్యక్షురాలు పదీ ్వలత, ఏడు నియోజకవర్గాల తెలుగు మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన**

**బాపట్ల, నవంబర్15, ప్రభాతవార్త:** విద్యార్థులు పుస్తకాలతో పాటు గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదువుకోని ఉన్నత స్థానానికి చేరుకోవాలని అదర్శ డీగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సయ్యధ్ నజీర్ ఆహ్మద్ తెలిపారు. స్థానిక బాపట్ల శాఖా గ్రంధాలయంలో మంగళవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా పుస్తక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధినీ, విద్యార్థులు తమ పాఠశాల, కళాశాల పుస్తకాలతో పాటు గ్రంధాయాల్లోని పుస్తకాలను పఠనం చేయడం ద్వారా జ్ఞానం పెంపోందుతుందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలన్నారు. ప్రతి విద్యార్థి వారి చదువు అనంతరం తప్పనిసరిగా గ్రూపు ,సివిల్స్, పోటీ పరిక్షలలకు సిద ంగా తయారు కావాలన్నారు. ప్రభుత్వం నిర్వహించే పోటీ పరిక్షల్లో గ్రంధాయాల్లో ఉన్న పుస్తకాలు చదవటం ద్వారా అ పోటీ పరిక్షల్లో అర్హత సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎ.శివాజీగణేష్, పోరం కార్యదర్శి పిసి సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అన్నదానం



**సత్తెనపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :** 463 వ రోజు భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో 40 మంది నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు దాత యొక్క దాతృత్వంతో భోజన ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. పట్టణ బిజెపి ఆధ్వర్యంలో తాడువాయి రాములు భవన్ వద్ద 40 మందికి భోజన ప్యాకెట్లను అందించారు. కమతం కాశిరెడ్డి మనవడు కమతం నాగిరెడ్డి కుమారుడు చిరంజీవి దేవాన్షరెడ్డి జన్మదినం సదర్భంగా వారి కుటుంబసభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రూరల్ పోలీస్‌స్టేషన్‌లో డిసెస్పీ తనిఖీ



**సత్తెనపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :** సత్తెనపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం డిఎస్పీ ఆర్.విజయ్‌భాస్కరరెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేసుల వివరాలు, వాటి యొక్క పురోగతి తనిఖీ చేసి పురోగతి లేని కేసుల్లోల ఎస్.ఐ.కి సూచనలు చేశారు. ఈ వార్షిక తనిఖీలో రూరల్ సి.ఐ.ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం

**సత్తెనపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :**
ధూళిపాళ్ళ స్పిన్నింగ్ మిల్ సమీపంలోని రైల్వేట్రాక్ వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ప్రమాదవశాత్తు జారపడి ఉండవచ్చని రైల్వే పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రంథాలయ వారోత్సవంలో పుస్తక ప్రదర్శన



**అమరావతి, నవంబర్ 15 ప్రభాతవార్త :** జాతీయ గ్రంథాలయ 55 వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండవ రోజు అమరావతి మండలం కేంద్రంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప సర్పంచ్ నిమ్మ విజయసాగర్‌బాబు రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి గీతాలు, చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు లైబ్రరీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి లైబ్రరియన్ వెంకాయమ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణకు అశ్రునివాళి

**సత్తెనపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :** సూపర్‌స్టార్ కృష్ణ అకాల మరణం తెలుగు పరిశ్రమకు తీరనిలోటని సత్తెనపల్లి సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం ప్రధాన కార్యదర్శి బాలనాగు శివ అన్నారు. పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. సూపర్‌స్టార్ కృష్ణ చిత్రపటానికి ప్రముఖ న్యాయవాది ఎం.వి.సుబ్బారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో కృష్ణ జన్మించారన్నారు. సినీ వినీలాకాశంలో 50 సంవత్సరాల పాటు తెలుగు సినీ పరిశ్రమకి కొత్త సొగసులు అద్ది సూపర్‌స్టార్ అనే పదానికి నేను ఒక్కడినే అర్హుడనని ప్రపంచానికి తెలియజేసి అకాల మరణం చెందడం తెలుగు చిత్ర పరిశ్రమకు ఎనలేని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరించాలి



**రాజుపాలెం, నవంబర్ 15 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలోని కొండమోడు శివారులో గల ముచికుంద మహర్షి ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ వెంకట కోటియోగి 78వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహానంది శివక్షేత్ర స్వామిజీ శ్రీశ్రీశ్రీ నిత్యనంద భారతీస్వామి వారు శ్రీశ్రీశ్రీ వెంకట కోటి యోగి స్వామివారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీశ్రీశ్రీ నిత్యానంద భారతీస్వామి మాట్లాడుతూ హిందూధర్మాన్ని, సా ంప్రదాయాన్ని పెంపొందించేందుకు అందరం కలిసి కృషి చేయాలన్నారు. అందుకు తగినట్లుగా ప్రతి ఇంట్లో ఓ గోమాతను పెంచుకునేలా దానిని పూజించే విధంగా, ఆచరించే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం అమ్మానాన్నలు అనేక పదాలు దూరమైపోయి మమ్మీ డాడీ అనే పదాలు వచ్చాయన్నారు. అయినప్పటికీ సాంప్రదాయాన్ని పెంపొందించుకునే విధంగా నడుచుకోవాలన్నారు. పిడుగురాళ్ల మున్సిపల్ ఛైర్మన్ చిన్న సుబ్బారావు, మాజీ ఛైర్మన్ భవనాసి ఎల్లారావు, ఆశ్రమం ఛైర్మన్ తోట మోహన్‌రావు, ఆశ్రమం సిద్ధాంతి శ్రీనివాసశర్మ, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెదకూరపాడు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**పెదకూరపాడు, నవంబర్ 15 ప్రభాతవార్త :** పెదకూరపాడు శాఖా గ్రంథాలయం నందు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపియుపి స్కూల్ హెచ్ఎం. థామస్, సచివాలయ మహిళా పోలీస్ విమల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పుస్తకాలు చదవడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన



**అచ్చంపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 21 (ఏ) ప్రకారం ఆరు సంవత్సరాల నుండి 14 ఏళ్ళ వయస్సు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం ద్వారా రావడం జరిగిందని అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఏపి అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.వి.స్వర్ణకుమారిలు తెలియజేశారు. ఆర్టికల్ 39 (ఎఫ్) ప్రకారం స్వేచ్ఛ, గౌరవం అన్నింటిలో సమాన అవకాశాలు, సౌకర్యాలు పొందే హక్కు పిల్లలకి ఉందన్నారు. గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, అచ్చంపేట మండల కన్వీనర్ సందెపోగు అశోక్‌లు వైస్ ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, జాన్సన్ తదితరులు మాట్లాడారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# హోంగార్డుకు ఎస్పీ సత్కారం



**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** హోంగార్డుగా సేవలందించిన ఎల్.జె.మోహన్‌రావు, ఆయన సతీమణిని మంగళవారం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. పోలీస్‌శాఖకు మోహన్‌రావు చేసిన సేవలను తెలియజేశారు. పోలీస్‌శాఖ తరపున రూ.5 లక్షల 41 వేల నగదును అందజేశారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. రవికిరణ్, అదనపు ఎస్పీ బిందుమాధవ్, రామచంద్రరాజు, డిఎస్పీ చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్ ప్రారంభం

**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** డాక్టర్ వైఎస్సార్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగం శస్త్ర చికిత్స థియేటర్‌ను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిని ప్రారంభించుకున్న అనంతరం ఓపి సంఖ్య వెయ్యికి పెరగడం సంతోషకరమన్నారు. గత నెల 26న ఆసుపత్రిని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. 200 పడకల ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగం అన్ని సౌకార్యలతో ఏర్పాటు చేశామన్నారు. పలు విభాగాలలో వైద్యులు, సిబ్బంది రావాల్సి ఉందన్నారు. వారిని కూడా రప్పించే కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఆపరేషన్ చేసిన డాక్టర్లకు ప్రభుత్వం నేరుగా వారి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు జమ చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. వైద్యరంగంలో సిఎం జగన్ విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# గజ్జల నారాయణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు



**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి మాతృమూర్తి గజ్జల నారాయణమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిబిఆర్ హాస్పుటల్ ఛైర్మన్ డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ సుధీం "భార్గవ్‌రెడ్డి, డాక్టర్ ప్రియాంకలు తెలిపారు. మంగళవారం వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా నరసరావుపేటలో విజయ నర్సింగ్‌హోమ్ పేరున, జిబిఆర్ హాస్పటల్స్ ఆధ్వర్యంలోనూ నరసరావుపేట పరిసర ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్థో ట్రామా, జాయింట్ రీ ప్లేస్‌మెంట్ సేవలను డాక్టర్ సుధీర్‌భార్గవరెడ్డి, డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో అందిస్తున్నామని తెలియజేశారు. ఇప్పటివరకు తమ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రజలకు సేవలందించేందుకు ఛారిటబుల్ ట్రస్ట్‌ను గజ్జల నారాయణమ్మ పేరుతో ప్రారంభించామన్నారు. విజయ నర్సింగ్‌హోమ్ నందు ఉచిత ఓపి సేవలు, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ చేస్తామన్నారు. అదే విధంగా పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఇప్పటికే జిబిఆర్ హాస్పటల్ నందు అర్హులైన 50 మందిని ఎంపిక చేసి మోకాళ్ళ మార్పిడి చికిత్సను ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేశామని డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి తెలియజేశారు.

# 'మంచి మనిషి సూపర్‌స్టార్ కృష్ణ'

**మాచర్ల, నవంబరు 15 ప్రభాత వార్తః**
మంచి మనిషి, మహోన్నత వ్యక్తి సూపర్‌స్టార్ కృష్ణ అని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆయన మాట్లాడారు. సినీ చరిత్రలో సంచలనం కృష్ణ అని కొనియాడారు. గౌరవ డాక్టరేట్, పద్మభూషణ్, సాఫల్య ఎన్టీఆర్ అవార్డులను ఆయన అందుకున్నారన్నారు. తెలుగు చిత్రసీమకు జేమ్స్‌బాండ్‌ను పరిచయం ఘనత కృష్ణకే దక్కుతుందన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు వీఆర్వోల వినతి



**మాచర్ల, నవంబరు 15 ప్రభాతవార్తః** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్వోలు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వీఆర్వోలకు కంప్యూటర్, ఫర్నీచర్ సదుపాయం కల్పించాలని కోరారు. వీఆర్వోలపై అధికంగా పని ఒత్తిడి పెరుగుతుందన్నారు. వినతిపత్రం పట్ల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వీఆర్వోలు చెప్పారు. వినతిపత్రం అందించిన వీఆర్వోలలో రఘునాథబాబు, నాగేశ్వరరావు, వంశీకృష్ణ, మోహనరాజు, కె రాజు, హుస్సేన్, అనిల్‌కుమార్, కోటేశ్వరరావు, నబీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**మాచర్ల, నవంబరు 15 ప్రభాతవార్తః** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రచయిత బెజ్జంకి జగన్నాథాచార్యులు మాట్లాడుతూ విజ్ఞానంతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. గ్రంథాలయంలో పుస్తకాలను చదివి జ్ఞానం పెంచుకోవాలన్నారు. సమకాలీన ప్రపంచంలో గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జేవీకేఎస్ ప్రసాద్, పోలిశెట్టి పుల్లారావు, ఆయేషా సుల్తానా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు మరో పోరాటానికి సిద్ధం కావాలి

**రెంటచింతల, నవంబరు 15 ప్రభాతవార్తః** ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధన కోసం సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన రెంటచింతలలో వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన రెంటచింతలలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎంఈఎఫ్ మండల అధ్యక్షునిగా కటికల ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌మాదిగ, లక్ష్మణరావు, రాజకుమార్, మరియదాసు, ఝాన్సన్, సిల్వరాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌స్టార్ కృష్ణకు ప్రముఖుల నివాళులు

**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :**
**వైకాపా కార్యాలయంలో...**వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళులను మంగళవారం అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుల ఎజ్రా, మల్లెల అశోక్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ మృతి బాధాకరమన్నారు. 1964లో తేనెమనసులు లో అనే సినిమాలో సినీ ప్రయాణం ఆయన ప్రారంభించారని తెలిపారు. అదే విధంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో ప్రయోగాలను కృష్ణ చేశారన్నారు. రాజకీయాలలోనూ ఆయన తనదైన ముద్ర వేశారని తెలిపారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంతో ఆయనకు మంచి అనుబంధం ఉందన్నారు.

**తెలుగుదేశం పార్టీ నివాళి...**టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కృష్ణ మృతిపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ లేకపోవడం తెలుగు చిత్ర పరిశ్రమకు ఎంతో లోటు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమాకు ఆయన ఖ్యాతిని తీసుకువచ్చారని తెలిపారు. తెలుగు సినిమాలకు 70 ఎంఎం పిక్చర్‌ను, కలర్ చిత్రాలను కృష్ణ తీసుకువచ్చారని, అదే విధంగా ఎన్నో అభ్యుదయ సినిమాలను కృష్ణ తేగలిగారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.

**మాజీమంత్రి కాసు విచారం...**మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి సూపర్‌స్టార్ కృష్ణ మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. తమ కుటుంబంతో వారికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, అటు తర్వాత వారి కుటుంబసభ్యులు తమ ఇంటికి వచ్చిపోయేవారని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జన్మించి చిత్ర పరిశ్రమను అగ్రస్థానానికి కృష్ణ చేరుకున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని కాసు వెంకట కృష్ణారెడ్డి తెలియజేశారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైకాపా పాలన.

## ...ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



**శావల్యాపురం, నవంబర్15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైకాపా పాలన చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని గుంటుపాలెం, భాస్కర్‌నగర్ గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేశారు. ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని తాము అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు వందల కోట్లు ఖర్చు చేశామని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల వైకాపా నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాపం

**వినుకొండ, నవంబర్15, ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటులు, హీరో సూపర్‌స్టార్ కృష్ణ మృతి తెలుగు ప్రజలకు, అభిమానులకు, కళాకారులకు తీరని లోటని వినుకొండ ప్రాంత కళాకారుల సంక్షేమ సంఘం సంతాప సానుభూతి వ్యక్తం చేశారు. ఆ సంఘ కార్యాలయం నందు కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో కొంపటి మహేష్, చెన్నుపల్లి గోవిందు, గోరంట్ల ఆంజనేయులు, పాపసాని చిన్న రోశయ్య, బనగానపల్లి సైదావలి పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం

## అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యే బొల్లా దోపిడి



**వినుకొండ, నవంబర్15, ప్రభాతవార్త:** వైకాపాకు అధికారం వచ్చి మూడున్నరేళ్ళు రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని చేతకాని అసమర్థ ప్రభుత్వం ప్రజలపై అధిక పన్ను భారాన్ని మోపి విచ్చలవిడిగా దోపిడి చేస్తుందని వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు గుణపాఠం నేర్పాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని జాలలపాలెం గ్ర ామంలో తెదేపా ఆధ్వర్యంలో బాదుడే-బాదుడు కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జీ.వికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. జీ.వి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. జీ.వీ మాట్లాడుతూ వైకాపాకు దోపిడి చేయడం తప్ప అభివృద్ధి చేయడం తెలీదన్నారు. నిత్యవసర ధరలు, ఆర్టిసి, విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలపై పెను భారం మోపారన్నారు. కూల్చడం, అక్రమ కేసులు బనాయించడం, బెదిరించడం వైకాపా నేతల నైజం అన్నారు. ఎన్నికల ముందు వైపాకా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. పేదలకు ఇళ్ళు ఇస్తామని మోసం చేశారన్నారు. టీడీపీ హయాంలో పేదలందరికీ ఇళ్లు కట్టించామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడికి పాల్పడుతున్నారని విమర్శించారు. పేదలకు ఇళ్ళ స్థలాల పేరిట కోట్లు సంపాదించారని ఇటువంటి ఎమ్మెలే ్యకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మాదినేని ఆంజనేయులు, మక్కెన కొండలు, ముత్తినేని ఏడుకొండలు, చల్లా ప్రసాద్, కానాల వెంకటేశ్వరరెడ్డి, యాదగిరి రామయ్య, కర్నాటి వెంకటరెడ్డి, మక్కెన రమేష్, భవనం పేరిరెడ్డి, మాదాల చిరంజీవి, జాలలపాలెం టీడీపీ నాయకులు గోనుగుంట్ల మహీంద్ర, చింత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళ పేరిట వైకాపా పేదలను మోసం చేస్తుంది



**శావల్యాపురం, నవంబర్15, ప్రభాతవార్త:** జగనన్న కాలనీలు-పేదలందరికీ కన్నీళ్ళు జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు మండలం లోని మతుకుమల్లి, బొందిలిపాలెం గ్రామాల్లోని జగనన్న కాలనీలు మంగళవారం పరిశీలించారు. జనసేన మండల అధ్యక్షులు అడపాల అనిల్‌కుమార్, వినుకొండ పట్టణ నాయకులు యూసఫ్, నూజెండ్ల నాయకులు రాజబాబు, రమేష్‌యాదవ్ తదితరులు క్షేత్రసా ్థయి పరిశీలన వైకాపా ప్రభుత్వం పేదలకు ఇళ్ళు పేరిట మోసం చేస్తుందని పలు విమర్శలు చేశారు. జనసేన ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. దుర్మార్గ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.

# ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

**ఈపూరు, నవంబర్15, ప్రభాతవార్త:** మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ పీఈటి ఉపాధ్యాయులు చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా ఎంతో మంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని విద్యార్థులు, యువత, ప్రతి ఒక్కరు పుస్తక పఠనంకు ప్రాధాన్యత ఇచ్చి అలవర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి పుస్తక పఠనం ద్వారా ఉత్తమ వ్యక్తిత్వ గుణాలను పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సలలో భాగంగా మండలంలోని ఉప్పలపాడు శాఖా గ్రంథాలయంలో మంగళవారం రెండవ రోజు పుస్తక ప్రదర్శను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జెడ్పీహైస్కూల్ ఉపాధ్యాయులు పి.వెంకటాచార్యులు, కె.శ్రీనివాసరావులు పాల్గొని విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని పుస్తకాలను తిలకించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.పెద్దపోతురాజు, సిబ్బంది పాశం నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విశ్వ విద్యాలయ మహిళా జట్టుకు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థిని నసీమా ఎంపిక

**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ మహిళా బ్యాడ్మింటన్ జట్టుకు ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థిని పఠాన్ నసీమా ఎంపికయ్యారు. యూనివర్శిటీ ఇండోర్ స్టేడియంలో జరిగిన బ్యాడ్మింటన్ ఉమెన్ టోర్నమెంట్‌లో పఠాన్ నసీమా ఎంతో ప్రతిభను ప్రదర్శించారు. డిసెంబర్‌లో జరిగే సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో నసీమా పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సోము మల్లయ్య తెలిపారు. నసీమాను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, కమిటీ సభ్యులు బత్తుల మురళి, అధ్యాపకులు వై.మధుసూదనరావు, కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు తదితరులు అభినందించారు.


# నకరికల్లులో సూపర్‌స్టార్ కృష్ణకు నివాళి



**నకరికల్లు, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులో సూపర్‌స్టార్ కృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆయనకు ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా కె.కరిముల్లా మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ మరణం బాధాకరమన్నారు. తెలుగు చిత్ర రంగానికి పెద్ద దిక్కుగా ఉన్న ఆయన లేకపోవడం బాధాకరమన్నారు. ఇండియన్ కౌ బాయ్‌గా, 70 ఎంఎం కలర్‌చిత్రాలు తీసుకువచ్చిన డేరింగ్ అండ్ డ్యాషింగ్ హీరోగా సూపర్‌స్టార్ కృష్ణ తెలుగొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాదర్, సైదా, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తెరపై ఎప్పటికీ సూపర్‌స్టారే!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సూపర్‌స్టార్ అంటేనే గుర్తుకొచ్చేపేరు కృష్ణ. అంతటి ఖ్యాతిఘడించిన అపూర్వ నటుడు గురించి ఎంత ప్రస్తావించినా తక్కువే అవుతుంది.. సూర్య,చంద్రుల గొప్పతనం, విశిష్టతలను పరిచయం చేయాల్సిన అవసరం లేదు.. అదే మాదిరిగా తెలుగు సినిమా రంగంలో కృష్ణ గురించి పరిచయం కూడ అంతే అవుతుంది. చెప్పేందుకు మాటలు కాదుకదా అక్షరాలు కూడ ఒకింత అందవు. ఆయన నటించిన చిత్రాలు నూతన రికార్డులు సృష్టించాయి. ఆయన సినీ కెరీర్ సంగతి అటుంచితే. సూక్ష్మంగా చెప్పాలంటే సినీరంగంలో కృష్ణ ఎంట్రీ, ఎదిగిన తీరు, సాధించిన విజయాలు, వ్యవహించిన తీరు డేరింగ్‌గా నిలిచాయి. ముక్కుసూటి మనస్తత్వం, ఇండస్ట్రీలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవటం, అప్పట్లోనే చిత్ర నిర్మాణంలో అధునాతన సాంకేతికతను జోడించటంలో ఆయనే ముందడుగు వేసి ఆద్యునిగా నిలిచారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెంలో రైతు కుటుంబంలో జన్మించి భారత చిత్ర పరిశ్రమలో చరిత్రలో తనకంటూ ఓ సుదీర్ఘ చరిత్ర సృష్టించిన ఆయన జీవితంలో ఆసక్తికర ఘట్టాలు, అద్భుత మజిలీలు...మీకోసం..



**బాల్యం, విద్యాభ్యాసం..**

1942 మే31న గుంటూరుజిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామస్థులు ఘట్టమనేని వీరరాఘవయ్య చౌదరి,నాగరత్నమ్మ దంపతులకు పెద్దకొడుకుగా కృష్ణ జన్మించారు. వీరిది రైతు కుటంఉబం.. తల్లిదండ్రులు పెట్టిన పేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి కాగా సినిమాలోకి రాగానే ఆదుర్తి సుబ్బారావు ఈ పేరును కృష్ణగా మార్చారు.. చిన్నతనం నుంచి ఆయన ఎన్టీఆర్‌అభిమాని.. పాతాళభైరవి కృష్ణకు అభిమాన చిత్రమని చెబుతుంటారు. కాగా కృష్ణను ఇంజనీర్‌ను చేయాలని తల్లిదండ్రుల కోరికగా ఉండేది.. అందుకోసం ఇంటర్‌లో ఎంపిసి సీటు కోసం ప్రయత్నించి గుంటూరు కళాశాలలో దొరక్కపోవటంతో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఎంపిసి గ్రూపుతో ఇంటర్‌లో చేశారు. అక్కడ మూడు నెలలే చదివి ఏలూరులోని సిఆర్‌రెడ్డి కాలేజీకి మారారు.. అక్కడే ఇంటర్ పూర్తిచేసి తర్వాత బిఎస్సీ చదివారు. సిఆర్‌రెడ్డి కళాశాలలోకృష్ణ, తర్వాతి కాలంలో సినిమాల్లో నటుడిగా ఎదిగిన మురళీమోహన్ క్లాస్‌మేట్స్... వీరిద్దరూ మంచి స్నేమితులు.. కృష్ణడిగ్రీ చదువుతుండగా, ఏలూరులో ప్రఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావుకు ఘనంగా పౌరసన్మానం జరిగింది..ఆ కార్యక్రమాన్నిచూశారు. నాగేశ్వరరావు నటుడు కావటం వల్లే ఆస్థాయిలో ప్రజాభిమానం పొందగలుతున్నారని అర్థం చేసుకుని సినీ నటుడు కావాలన్న అభిలాష పెంచుకున్నారు. డిగ్రీ పూర్తిచేశాక ఇంజనీరింగ్ కోసం ప్రయత్నించినా కృష్ణకు సీటురాలేదు..

**సినీ రంగ ప్రవేశం ఎలా జరిగిందంటే..**

డిగ్రీపూర్తిచేశాక ఇంజనీరింగ్‌సీటు రాకపోవటంతోఅప్పటికే సినిమాల్లో హీరో కావాలనే ఆశిస్తున్న కృష్ణ తండ్రి అనుమతి తీసుకుని సినీరంగ ప్రవేశ ప్రయత్నాలుచేశారు. కొడుకు ఇష్టాన్ని అనుసరించి తండ్రి తనకు తెలిసిన సినిమా వారికి పరిచయం చేస్తూ ఉత్తరాలు రాసిచ్చి మద్రాసుకు పంపారు. అప్పటి సినీ పరిశ్రమకు కేంద్రంగా ఉన్న మాద్రాసులో తన సొంత ఊరు తెనాలి పట్టణానికి చెందిన సినీ ప్రముఖులు కొంగర జగ్గయ్య, గుమ్మ్డి వెంకటేశ్వరరావు, చక్రపాణి వంటి వారిని కలిసి తన ఉద్దేశ్యాన్ని చెప్పారు. అప్పటికి ఆయన వయస్సు రీత్యాచిన్నవాడు కావటంతో కొంతకాలం ఆగి మద్రాసుకు మళ్లీ తిరిగి రమ్మని వారు సలహా ఇచ్చాచరు. దీంతో కృష్ణ నాటకాల్లో నటించి అనుభవం సంపాదించాలనుకున్నారు.. మద్రాసులోనే 'చేసిన పాపం కాశీకి వెళ్లేనా?' నాటకంలో శోభన్‌బాబుతో కలిసి నటించారు. తర్వాత గరికపాటి రాజారావు దర్శకత్వంలో ప్రజా నాట్య మండలి, విజయవాడ జింఖానా గ్రౌండ్:లో ప్రదర్శించిన చైర్మన్ నాటకంలో చైర్మన్ కుమారుడి పాత్రలో కృష్ణ నటించారు.. మళ్లీ మద్రాసుకు వచ్చి ప్రయత్నాలు ప్రారంభించగా,, ఎల్వీప్రసాద్ తీస్తున్న 'కొడుకు కోడళ్లు' సినిమాలో ఒక పాత్రకు ఎంపికయ్యారు. కానీ ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది.. మద్రాసులో సినిమా అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గంటల తరబడి అద్దం ముందు నిలబడి నటన ప్రాక్టీసు చేయమని స్నేహితులు సలహా ఇవ్వగా వేషాల కోసం కష్టాలు పడటం ఏంటి..? అదృష్టం ఉంటే వేషాలే వెతుక్కుంటూ వస్తాయని కొట్టి పారేసేవారు కృష్ణ.. సినిమా ప్రయత్నాలు చేస్తున్న దశలోనూ ఇబ్బందులేమీ పడలేదాయన.. ఎపుడు డబ్బు అవ సరమైనా ఇంటికి ఉత్తరం రాస్తే కన్నతల్లి కావాల్సినంత డబ్బు పంపేది.. రోజూ సెకండ్ షో సినిమాలు చూస్తూ, పగలు, సినిమాల్లో వేషాల కోసం తెలిసినవారిని కలుస్తూ ప్రయత్నాలు చేశారు. కొంగర జగ్గయ్య నిర్మించిన 'పదండి ముందుకు' (1962) సినిమాలో చిన్న పాత్ర లభించింది. కులగోత్రాలు(1962), పరువు ప్రతిష్ట(1963), మురళీకృష్ణ (1964) సినిమాల్లోనూ చిన్నచిన్న పాత్రలో కృష్ణ కన్పించారు. కాదలిక్క నేరమిల్లై అనే తమిళ సినిమా కోసం దర్శక,నిర్మాత సివి శ్రీధర్ కొత్త నటులను వెతుక్కుంటూ కృష్ణను కథానాయకుడిగా ఎంపిక చేశారు. అయితే కృష్ణకు తమిళంల రాకపోవటంతో అవకాశం చేజారిపోయింది. దీంతో కృష్ణ తిరిగి తెనాలికి వచ్చేశారు.


**హీరోగా తొలి అవకాశం**

1964లో ప్రముఖ దర్శక, నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్లతో ఆయన తీస్తున్న 'తేనెమనసులు' కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు స్పందించిన కృష్ణ తెనాలి నుంచి తన ఫొటోలు పంపారు.. వడపోతల తర్వాత మద్రాసు పిలిపించి కృష్ణకు స్క్రీన్ టెస్ట్‌చేసిన ఆదుర్తి కృష్ణను ఇద్దరు హీరోల్లో ఒకరిగా ఎంపిక చేశారు.. సంభాషణలు చెప్పటం, డ్యాన్స్ చేయటం వంటి అంశాల్లో శిక్షణ నిచ్చారు. దీంతో పాటు తర్వాత ఆదుర్తి తీయబోయే మరోచిత్రంలో కూడ నటించేలా కాంట్రాక్టు కుదుర్చు కున్నారు. కొత్త నటులుగా కృష్ణ, రామ్మోహన్ ,సుకన్య, సంధ్యారాణి నటించిన 'తేనె మనసులు' సినిమాకు కలర్‌లో చిత్రీకరించిన తొలి తెలుగు సాంఘిక చిత్రంగా కూడ ప్రత్యేకత ఉంది.. ఈసినిమా సాగుతుండగానే, రషెస్ చూసిన పంపిణీదారులు కృష్ణ నటన బాగోలేదని తొలగించెయ్యమని ఒత్తిడి తెచ్చినా ఆదుర్తి సుబ్బారావు తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.. 1965 మార్చి 31న ఈచిత్రం విడుదలై ఘన విజయం సాధిం చింది.. ఆరు నెలల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ప్రారంభించిన 'కన్నె మనసులు' సినిమాలో ముందస్తు ఒప్పందం ప్రకారం తేనెమనసులు లోని హీరో హీరోయిన్లతోపాటు కృష్ణ కూడ నటించారు. హీరోగా రెండోసినిమా అయిన కన్నెమనసులులో నటిస్తున్న సమయంలో గూఢచారి 116 సినిమాలో హీరోగా కృష్ణకు ప్రముఖ నిర్మాత డూండీ అవకాశం ఇచ్చారు. తేనె మనసులు సినిమాలో స్కూటర్‌తో కారు ఛేజ్ చేస్తూ, స్కూటర్‌ను వదిలేసి కారుమీదకు జంప్ చేసే సన్నివేశం చూసి డూప్ లేకుండా కృష్ణ ఆ సన్నివేశంలో నటించిన సంగతి తెలుసుకున్న డూండీ తన జేమ్స్‌బాండ్ చిత్రానికి హీరోగా ఎంపిక చేశారు.. ఈ రెండు సినిమాలూ దాదాపు ఒకే సమయంలో చిత్రీకరణ జరుపుకున్నాయి.. ఈరెండూ 1966లోనే విడుదలయ్యాయి.. కన్నెమనసులు జూలై 22 విడుదలై యావరేజ్‌గా నిలిచింది. ఆగస్టు 11న గూఢచారి 116 సినిమా సంచలన విజయం సాధించి కృష్ణ కెరీర్‌నుమలుపు తిప్పింది..ఇది తొలి తెలుగు జేమ్స్‌బాండ్ తరహా సినిమాగా నిలిచింది.. దీంతో కృష్ణకు ప్రేక్షకుల్లో ఆంధ్రా జేమ్స్‌బాండ్ అన్న పేరొచ్చింది.. ఈ విజయంతో కృష్ణ ఒకేసారి 20 సినిమాల్లో హీరోగా బుక్ అయ్యారు..1967లో కృష్ణ నటించిన ఆరు సినిమాలు విడుదల య్యాయి. వీటిలో 'ఇద్దరు మొనగాళ్లు' అన్న జానపద చిత్రం. కాగా బాపు-రమణల తొలి చిత్రం.. విజయనిర్మలతోనటించిన మొదటి సినిమా అయిన 'సాక్షి'. తర్వాతి కాలంలో కృష్ణతో అనేక విజయవంతమైన చిత్రాలు తీసిన వి.రామచంద్రరావుతో తొలి కాంబినేషన్ 'మరపునాని కథ' ఉన్నాయి. ఈ దశలోనే కృష్ణ వచ్చిన అవకాశాలన్నీ అంగీకరిస్తూ సినిమాలు చేశారు.'ఎవరికి ఏ సినిమా ఎందుకు చేస్తున్నానోచూసుకునే తీరిక కూడ ఉండేది కాదు' అని కృష్ణ చెప్పేవారు.. గూఢచారి 116 వల్ల కృష్ణకు వచ్చిన ఇమేజ్ ప్రభావం చాన్నాళ్లు ఉంది.. 2 దశాబ్దాల్లో మరో 6

## 1968-1975 తారాపథ శకం..



1968లో కృష్ణనటించిన 10 సినిమాలు రిలీజ్ అయ్యాయి. 1969లో రికార్డుస్థాయిలో19 సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి .. 1970లో 16, 1071లో 11, 1972లో 18, 1973లో 15, 1974లో 13, 1975లో 8 సినిమాల చొప్పున విడుదల అయ్యాయి.. ఈ దశలో కృష్ణకు రోజులో మూడుషిప్టులు చొప్పున విరామం లేకుండా సినిమాలు చేయటం ప్రారంభించారు. అవకాశాలమీద అవకాశాలు వస్తున్నా, విజయవంతం అవుతున్నా. అప్పటి వరకు నటునిగానే ఉన్నానని భావించిన ఆయన తనకు స్టార్‌డమ్ తెచ్చిపెట్టే విధంగా సినిమాలు తీయాలని భావించి 1970లో తన సొంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్‌ను ప్రారంభించారు.. కృష్ణ తమ్ముళ్లు హనుమంతరావు, ఆదిశేషగిరిరావులు నిర్మాతలుగా వ్యవహ రించారు. పద్మాలయా వారి మొదటి సినిమాగా 'అగ్నిపరీక్ష' సినిమానునిర్మించారు. ఇది పెద్ద విజయం సాధించలేదు.. అయితే రెండో సినిమాగా 1971లో తీసిన 'మోసగాళ్లకు మోసగాడు' భారీ విజయం అందుకుంది..అంతేకాదు సాహసిగా కృష్ణకు పేరుతెచ్చిపెట్టింది.. మోసగాళ్లకుమోసగాడు సినిమా అంగ్లంలోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది.. మంచివిజయాన్ని అందుకుంది.. కృష్ణ ఆశించినవిధంగా అతిని స్టార్ హోదా సాధించి పెట్టిందీ సినిమా.. 1972లో నటుడు ప్రభాకరరెడ్డి భాగస్వామిగా తీసుకుని కుటుంబ కథా చిత్రం 'పండంటి కాపురం' నిర్మించారు.. ఇదీ మంచి విజయం అందుకుంది.. 1974లో సొంత బ్యానర్‌పై 'అల్లూరి సీతారామరాజు' సినిమా తీశారు.. 1973లోనే కృష్ణవిజయనిర్మల కలిసి విజయకృష్ణా నిర్మాణ సంస్థను స్థాపించి విజయనిర్మాల దర్శకురాలిగా తొలిసినిమా మలయాళంలోనూ మలి చిత్రం తెలుగులోనూతీశారు.విజయ నిర్మల తెలుగులో కృష్ణ తాను ప్రధానపాత్రధారులుగా తీసిన తొలి సినిమా నవలా చిత్రం 'మీనా'.. మంచి విజయం అందకుంది.. ఈ దశలో కృష్ణకు మంచి విజయాలు సాధించిపెట్టిన మరోజోనర్ క్రైమ్ సినిమాలు 1968-70 మధ్యకాలంలో పలు క్రైమ్ సినిమాలు చేసినా, 1970లో వచ్చిన 'పగ సాధిస్తా' సినిమా ఈజానర్‌లోకృష్ణ దశను మార్చిందీచిత్రం.. దీని తర్వాత రెండేళ్లలో ఆయన నటించిన 8 క్రైమ్ చిత్రాలు విడులయ్యాయంటే దీని ప్రభావం ఏమేరకు ఉందో తెలుస్తుంది..



90వ దశకంలో ఆయన కెరీర్‌లో చాలా బిజీగాఉన్నారు. కొన్ని ఏళ్లపాటు మూడుషిఫ్టులు పనిచేశారు. ఉదయం. మధ్యాహ్నం కాకుండా మూడవ షిఫ్ట్ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది.. చివరికి నిద్రపోతున్న సమయంలో కాస్ట్యూమ్‌న వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరించుకున్న సందర్భాలు ఉండటం విశేషం.. విపరీతమైన బిజీ వల్ల కుటుంబంతోనూ ప్రధానంగా పిల్లలతోనూ సమయాన్ని అప్పట్లో గడపలేకపోయారు.



డిగ్రీ చదువుతున్న రోజుల్లో ఏలూరులోఅక్కినేని నాగేశ్వరరావుకు జరిగిన సన్మానం, ప్రజాదరణ చూసి సినిమాల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్న కృష్ణ అత్యంత వేగంగా ఆయన ఆశించిన ప్రయాణం చేరుకోవటం ఒకరంగా రికార్డే.. కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలున్నాయంటే అతిశయోక్తి కాదు.. ఆయన అత్యున్నత దశలో ఉండగా, ఒక సినిమా శతదినోత్సవ వేడుకకు ఆంధ్రప్రదేశ్ నుంచి అప్పటి మద్రాసుకు 30 వేలమంది అభిమానులు స్వచ్ఛంధంగా 400 బస్సుల్లో తరలి రావటం విశేషం.. ఆయనకు ఫిల్మ్‌ఫేర్ జీవిత సాఫల్య పురస్కారం (1997), ఎన్టీఆర్ జాతీయ పురస్కారం (2003) ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (2003), పద్మభూషణ్ పుర్కారం (2009) లభించాయి.. 1984 నుంచి కాంగ్రెస్ పార్టీ సమర్ధకుడిగా వ్యవహరించిన ఆయన ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సినిమాలుకూడ చేశారు. 1989లో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సభ్యునిగా గెలుపొందారు.



జేమ్స్‌బాండ్ తరహా చిత్రాలు చేసిన కృష్ణకు దాదాపు అన్నీ విజయాన్ని సంపాదించిపెట్టాయి.

**1976 నుంచి 1989 వరకు**

'అల్లూరి' సినిమా అత్యంత విజయవంతం కాగా, ఆ తర్వాత 1974, 75 ల్లో కృష్ణ చేసిన పలుచిత్రాలు ఫ్లాపయ్యాయి.. దీంతో అంతకు ముందు కమిట్ అయిన సినిమాలు పూర్తయ్యాక మరెవ్వరూ సినిమాలు తీయటానికి ముందుకు రాలేదు. కృష్ణ కెరీర్ ఒక్కసారిగా స్తబ్దుగా మారిన దశలో తన సొంత నిర్మాణ సంస్థలో 'పాడిపంటలు' సినిమా తీసి 1976లో సంక్రాంతి పండుగ సినిమాగా విడుదల చేయాలని నిర్ణయించారు. అప్పటి వరకు ప్రధానంగా ఎన్టీఆర్,అక్కినేని మధ్యనే నడిచిన సంక్రాంతి సినిమాల పోటీలోకి కృష్ణ పాడిపంటలు సినిమాతో దిగారు.. ఈచిత్రం కృష్ణ కెరీర్ మళ్లీ ఊపందుకునేలా చేసింది.. 1977 సంక్రాంతికి విడుదలచేయటానికి నిర్మాత ఎఎస్ఆర్ ఆంజనేయులు కృష్ణను అర్జునుడుగా 'కురుక్షేత్రం' సినిమా స్టార్ట్‌చేశారు..అదే సమయానికి విడుదల చేసేందుకు ఎన్టీఆర్ 'దానవీర శూర కర్ణ' తీస్తుండటం వివాదానికి దారితీసింది.. డిఆర్ సినిమా నిర్మాణం తన జీవితాశయమని ఇలాంటి సందర్భంలో 'కురుక్షేత్రం' తీయటం సరికాదని ఎన్టీఆర్ కృష్ణను పిలిచిచెప్పారు..అయితే 'కురుక్షేత్రం' నిర్మాత అప్పటికే పెట్టుబడి పెట్టి ఉండటంతో వెనక్కి తగ్గలేదు.. ఓ ముగ్గురు నటులను మినహాయించి కురుక్షేత్రంలో నటించేవారు ఎవరికీ దానవీరశూర కర్ణలో నటించే వీలు లేదని ఎన్టీఆర్ పట్టుబట్టారు.. కురుక్షేత్రంలో ముఖ్యపాత్రలను శోభన్ బాబు,కృష్ణంరాజు ,నాగభూషణం పోషించారు..



హాలీవుడ్ లో ప్రఖ్యాతి చెందిన కౌబాయ్ జానర్‌ను తెలుగులోకి తీసుకువస్తూ కృష్ణ సొంత నిర్మాణంలో తీసిన మోసగాళ్లకు మోసగాడు,అల్లూరి సీతారామరాజు జీవితం ఆధారంగా తీసిన 'అల్లూరి సీతారామరాజు' సినిమాలు కృష్ణ కెరీర్‌కు మరింత సాయపడ్డాయి.. భారీ బడ్జెట్‌లో తీసిన ఈసిని మాలు నిర్మాణ దశలో ఉండగా పలు అవాంతరాలు ఎదురయ్యాయి ఆయనకు. అల్లూరి సీతారామరాజు జీవితాన్ని విప్లవ జ్యోగి అల్లూరి సీతారామరాజు పేరిట సినిమాగా తీస్తానని 1957లోనే ప్రకటించి, తర్వాత స్క్రిప్టును పక్కన పెట్టి ఎన్టీఆర్ తీయకుండా తాత్సారం చేస్తుండడంతో కృష్ణ నిర్మించారు.ఎన్టీఆర్ కృష్ణను ఆ సబ్జెక్టు ప్రజాదరణ పొందలేదని, తీయవద్దని వారించినా వినలేదు.. అయితేఈ విషయంలో వీరిద్దరి మధ్యఅభిప్రాయ బేధాలు తలెత్తాయి కూడ.. మోసగాళ్లకు మోసగాడు, అల్లూరి సీతారామరాజు సినిమాలను అప్పటి సినీ పరిశ్రమ లెక్కల ప్రాకరం భార బడ్జెట్ సినిమాలకు రెట్టింపు బడ్జెట్‌తో నిర్మించారు.. మోసగాళ్లకు మోసగాడుసినిమాను థార్ ఎడారి, రాజస్థాన్ కోటలు, పాకిస్తాన్, టిబెట్ సరిహద్దులు వంటి ప్రాంతాలకు వెళ్లి చిత్రీకరించారు.. ఈసినిమాలు నిర్మాణం అవుతుండగా, పలువరు పరిశ్రమపెద్దలు ఇవి కృష్ణను,పద్మాలయాను నష్టాల్లో ముంచేస్తాయని చెప్పిన జోస్యాలు వమ్మయ్యేలా అనూహ్య విజయాలు సాధించాయి.. అల్లూరి ' భారీ విజయాన్ని అందుకున్నాక. 1974,75ల్లో ఆయన నటించిన కొన్ని చిత్రాలు పరాజయం చవిచూశాయి.. అల్లూరి సినిమా విడుదల కాకముందే తీసిన చక్రపాణి సినిమా చాలా బాగా వచ్చిందని, ఇంతటి మహోన్నతమైన పాత్రలో చూసిన కృష్ణను అంగీకరించలేరని, అలా ఓ పదిసినిమాల వరకు ఫ్లాపుతాయని ప్పిన జోస్యం నిజమైంది.. అలా 'అల్లూరి' ప్రభంజనలలో కొట్టుకుపోయిన సినిమాల్లో విజయనిర్మల దర్శకత్వంలో కృష్ణ, విజయనిర్మల ప్రధాన పాత్రల్లో తీసిన 'దేవదాసు' కూడ ఉంది.. అప్పట్లో అక్కినేని నాగేశ్వరరావు ఈసినిమా విడుదలకు కొద్దిరోజులు ముందు తన 'దేవదాసు' సినిమా హక్కులు కొని మళ్లీ విడుదల చేయటంతో నాగేశ్వరరావు దేవదాసు మళ్లీ హిట్ అయి కొత్త సినిమాను బాగా దెబ్బతీసింది.. అయితే కృష్ణ, విజయనిర్మల ఈసినిమా పరాజయం కావటం పట్ల చాలా బాధ పడ్డారు.

హాలీవుడ్‌లోఎపిక్ సిరిమాల తరహాలో భారీ సెట్టింగులు, సాంకేతిక విలువలతో అత్యంత భారీ బడ్జెట్‌తో సినిమా నిర్మాణమంది.. నిర్మాణ దశలో కృష్ణ కూడ భాగస్వామి అయ్యారు. ఈచిత్రానికి కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించారు. సాలూరి సంగీతం సమకూర్చారు. ఈ తర్వాత వరుసగా ఇంద్రధనుస్సు, భలే కృష్ణుడు, ఊరికి మొనగాడు, బంగారు భూమి, బెజవాడ బెబ్బులి, ఇద్దరు దొంగలు, అగ్నిపర్వతం, తండ్రీ కొడుకల ఛాలెంజ్, కలియుగకృష్ణుడు, రాజకీయ చదరంగం, సినిమాను సంక్రాంతి పోటీలో విడుదలయ్యాయి.

ఇక 1978-85 మధ్యకాలంలో కృష్ణ కెరీర్‌లో ఉచ్ఛదశ నడిచింది.. ఈ దశలో కూడ అత్యంత వేగంగా సినిమాలు పూర్తిచేశారు. 1977 నుంచి పదేళ్లు లెక్కవేసుకున్నా. హీరోగా మరో 117 చిత్రాల్లో నటించారు.. 1977 నుంచి 1989 మధ్యకాలంలో యాక్షన్ చిత్రాల దర్శకత్వంలో పేరుపొందిన కెఎస్ఆర్ దాస్ కాంబినేషన్‌లోనే 20 సినిమాల్లో నటించారు. ఆ కాలంలో మరో 20 పైచిలుకు సినిమాలు తన భార్య విజయనిర్మల దర్శకత్వంలో చేశారు. సీనియర్ నటుడు అక్కినేనితో హేమాహేమీలు, గురుశిష్యులు, తోటి హీరోలు శోభన్‌బాబుతో కృష్ణార్జునలు, ఇద్దరు దొంగలు, కృష్ణంరాజుతో మనుషులుచేసిన దొంగలు, అడవి సింహాలు, విశ్వనాథ సత్యనారాయణ,, రజనీకాంత్‌తో అన్నదమ్ముల సవాల్, రామ్‌రాబర్ట్ రహీం, మోహన్‌బాబుతో ముగ్గురూ ముగ్గురే, వంటి వారందరితో అనేక మల్టీస్టారర్ సినిమాలు చేయటం కొనసాగించారు. ఎన్టీఆర్‌తో విభేదాలు ఏర్పడినా అవి పక్కనపెట్టి వీరిద్దరి కాంబినేషన్‌లో వయ్యారి భామలు వగలమారి భర్తలు, సినిమాలో నటించారు. కాగా కటకటాల రుద్రయ్య, ఖైదీ వంటి సినిమాలు అసలు కృష్ణ నటించాల్సి వచ్చినా వివిధ కారణాల వల్ల వదులుకున్నారాయన.. 1982లో భవనమ్ వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించుకోవటానికి జూబ్లీహిల్స్‌లో 10 ఎకరాల స్థలాన్ని ఇచ్చింది.. 1983 నవంబర్ 21న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేతులమీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభం అయ్యింది..



**సూపర్‌స్టార్ ప్రత్యేకతలు**

కృష్ణ సినీ జీవితంలో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తెలుగు సినీరంగాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లే విషయాల్లో ఆయనే ముందడుగు వేశారు.. హాలీవుడ్ తరహాలో చిత్రాలను తొలుత తెలుగు సినిమా తెరకు ఆయనే పరిచయంచేశారు. జేమ్స్‌బాండ్ మూవీగా గూఢచారి నెం116, కౌబాయ్ మూవీగా మోసగాళ్లకు మోసగాడు, కొల్లేటి కాపురం చిత్రంతో తెలుగులో ఆర్‌ఓ సాంకేతికతను పరిచయం చేయటం, గూడుపుఠాణితో తొలి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంతికేతతో తీయటం, తొలి తెలుగు ప్యూర్‌కలర్ చిత్రంగా భలేదొంగలు, తెలుగులో తొలి 70ఎంఎంగా సింహాసనంను రూపొంది ంచారు. అంతేకాదు స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంతికేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడారు.. ఇక అల్లూరి సీతారామరాజు తెలుగులో తొలి ఫుల్‌స్కోప్ పిక్చర్‌గా ఘనతి తెక్కింది.. ఇదిలా ఉండగా బాక్సాఫీసు రికార్డుల పరంగాచూస్తే, మద్రాసులో వందరోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా 'చీకటి వెలుగులు' నిలిచింది. హైదరాబాద్‌లో ఏడాదిపాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా 'అల్లూరి సీతారామరాజు' నిలిచిపోయాయి.

ఆయనకు సినిమాల విషయంలో చాలా మంచి జడ్జిమెంట్ ఉండేది.. సినిమా వ్యాపారంపై మంచి అవగాహన, పట్టు, అంచనా ఉన్న నిర్మాత ఆయన.. తను చేసిన చిత్రాల ఫలితం ఏమవుతుందో తెలుసుకోవటానికి విడుదలయ్యాక విజయవాడకు వచ్చి సినిమా చూసి ప్రేక్షకుల స్పందన ఎప్పటికపుడు అంచనా వేసుకునేవారు.. అతిఎక్కువ మల్టీస్టారర్ సినిమాల్లో నటించిన స్టార్ హీరోగా ఆయన ప్రత్యేకత సంతరించుకున్నారు. సంక్రాంతి పోటీలో వచ్చే సినిమాల విషయంలోనూ కృష్ణ రికార్డులు సృష్టించారు.. నాలుగు దశాబ్దాల సినీకెరీర్‌లో 30 సంక్రాంతులకు ఆయన చిత్రాలు విడుదలయ్యాయి.




1992లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన ఏడాదిలోగా ఎపి ముఖ్యమంత్రి కావటం, రాజీవ్‌గాంధీ సహకారంతో కాంగ్రెస్‌తో కృష్ణతో అనుబంధం ఏర్పడటంతో కృష్ణ ఈ దశలో రాజకీయ నేపథ్యంలో పలు సినిమాల్లో నటించారు. ముఖ్యమంత్రి,ప్రజాప్రతినిధి నా పిలుపే ప్రభంజనం, సాహసమే నా ఊపిరి వంటి సినిమాలతో పాటుగా మల యాళంలో విజయవంతమైన సినిమాను తెలుగు రాజకీయ వాతావరణానికి అనుగుణంగా అడాప్ట్ చేసిన ఈనాడు సినిమా సరిగ్గా 1982లో ఎన్నికలకు ముందు విడుదలై ఘన విజయం సాధించింది.. ఈనాడు సినిమాతో కృష్ణ 200 చిత్రం మైలురాయికి చేరుకున్నారు. సొంత బ్యానర్‌లో సింహాసనం చిత్రానికి తానే దర్శకత్వం చేపట్టి భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. సాంకేతికంగా ఉన్నతంగా తీర్చిదిద్దారు.. విడుదలైన మొదటివారంలోనే రూ.కోటి.51 లక్షలకుపైగా వసూళ్లు అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆ తర్వాత అగ్నిపర్వంత, వజ్రాయుధం, ఊరికి మొనగాడు చిత్రాలు మంచి విజయం అందుకున్నారు .

**పాటల్లో మాణిక్యాలు**



తెలుగు వీర లేవరా దీక్షబూని సాగరా.. అంటూ రోమాలు నిక్కబొడిచేలా అల్లూరి సీతా రామ రాజు చిత్రంలో పాట ఎప్పటికీ ఉద్వేగ కెరటంలా నిలిస్తే,, 'అగ్నిపర్వతం'చిత్రంలో కేవలం ఒక్క ఆయన ఫొటోను ప్రయోగించి 'ఈ గాలిలో.. ఎక్కడో అలజడి.' అనే పాట రొమాటిక్ సాంగ్‌గా కీర్తించబడింది.. నీటి ప్రాజెక్టు నిర్మాణంపై 'కడతాము సరికొత్త దేవాలయం.. మా దీక్ష మాకున్న వజ్రాయుధం..'అంటూ వజ్రాయుధం చిత్రంలో ఆయన నటన స్ఫూర్తిదాయకం. అరాచకాలపై విరుచుకు పడుతూ 'ఇదే ఇదే.. రగులు తున్న అగ్నిపర్వతం.. అంటూ అగ్నిపర్వతంలో ఆయన నిలువెత్తు నట విశ్వరూపం.. 'ఊరికి మొనగాళ్లు' చిత్రంలో ఇదిగో తెల్లచీర. ఇవిగో మల్లెపూలు.. అంటూ జయప్రదతో ఆయన చేసిన పాట తెల్లచీర, మల్లెపూలు ఉన్నంతవరకూ తెలుగువారింట విన్పిస్తూనే ఉంటుంది



-కె.సురేష్‌బాబు

# వ్యవసాయం'లో సరఫరా వ్యవస్థలు స్థిరంగా కొనసాగాలి




## జి20లో ప్రధాని నరేంద్ర మోడీ

**బాలి, నవంబరు 15:** ఎరువులు, ఆహార ధాన్యాల సరఫరా వ్యవస్థలు స్థిరంగా కొనసాగాలని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. లేనిపక్షంలో నేటి ఎరువుల కొరతే రేపటి ఆహార సంక్షోభానికి దారి తీస్తుందని హెచ్చరించారు. జి20 సదస్సులో భాగంగా ఆహార, ఇంధన భద్రత అంశంపై ప్రధాని మోడీ మంగళవారం ప్రసంగించారు. కరోనా సమయంలో ఇతర దేశాలకు ధాన్యాల ఎగుమతులు చేపడుతూనే భారతీయులందరికీ ఆహార భద్రతను కల్పించామటూ ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతోన్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

ఆహార భద్రతను కల్పించే విషయంలో ఎరువుల కొరత కూడా పెద్ద సమస్యే. నేటి ఎరువుల కొరతే రేపటి ఆహార సంక్షోభానికి దారి తీస్తుంది. ఈ నేపథ్యంలో ఎరువులు, ధాన్యాల సరఫరా వ్యవస్థ స్థిరంగా కొనసాగేలా మనమంతా పరస్పర ఒప్పందాన్ని కుదుర్చుకోవాలి. భారత్‌లోనూ సుస్థిర ఆహార భద్రత కోసం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం. మినుములు వంటి పోషక, సంప్రదాయ ఆహార ధాన్యాలను తిరిగి ప్రాచుర్యంలోకి తీసుకొస్తున్నాం అని ప్రధాని మోడీ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఆకలి కేకలు, పోషకాహార లోపాలను తృణధాన్యాలు పరిష్కరించగలవని ప్రధాని అభిప్రాయపడ్డారు.

వచ్చే యేడాది అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరాన్ని ఉత్సాహంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా ప్రపంచ వృద్ధికి భారత్‌లో ఇంధన భద్రత కూడా ముఖ్యమని ప్రధాని మోడీ అన్నారు. ఇంధన సరఫరాలపై ఎటువంటి ఆంక్షలను ప్రోత్సహించకూడదు. ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని నెలకొల్పాలి. పునరుత్పాదక ఇంధనం, పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉంది అని తెలిపారు.

# రెబెల్స్ బుజ్జగింపులకు రంగంలోకి దిగిన అమిత్‌షా



**అహ్మదాబాద్, నవంబరు 15:** అసెంబ్లీ ఎన్నికల్లో తమకు టికెట్లు నిరాకరించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న రెబెల్స్‌ను ప్రేమగా ఆప్యాయంగా పలకరింపులతో బుజ్జగించేందుకు హైకమాండ్ నిర్ణయించింది. సుమారు 60 మందికిపైగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కకపోవడంతో వారంతా స్వతంత్ర అభ్యర్థులుగాపోటీకి దిగారు. గడచిన రెండురోజులుగా గుజరాత్‌లోనే పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్టీ అసమ్మతి అసంతృప్త వాదులందరినీ బుజ్జగించేపనులను పరిశీలకులకు అప్పగించారు. వారిని బెదిరింపులు, హెచ్చరికలతోకాకుండా ఆప్యాయంగా చేరదీయాలనిసూచించారు. గాంధీనగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం కమలంలో వీరందరితోను ఒకేసారి కాకుండా ముఖాముఖి చర్చలుజరిపేందుకు నిర్ణయించింది. ఇప్పటివరకూ 182 స్థానాల్లో 160 మందికి టికెట్లుప్రకటించిన బిజెపి 38 మందిని పోటీనుంచి తప్పించిన సంగతితెలిసిందే. తీవ్ర అసంతృప్తితో ఉన్న నాయకులను బుజ్జగించేందుకు రాష్ట్రకమిటీలోని ఒక బృందానికి అమిత్‌షా బాధ్యతల ప్పగించారు. 27 ఏళ్లపాటు గుజరాత్‌లో అధికారంలో ఉన్న పార్టీకి ఈ సారి అసమ్మతి పోరు పెరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హర్ష్‌సంఘ్వీని కొన్నిరోజులుగా గుజరాత్‌లోనే ఉంచింది. అయినా కనీసం నలుగురు కూడా రెబెల్స్ ఆయన్ను కలవలేదు. దీనితో కేంద్రహోంమంత్రి అమిత్‌షా వెంటనే గుజరాత్‌కు వచ్చారు. రాష్ట్రకమిటీలోని సీనియర్లతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఐదుగంటలపాటు జరిగిన ఈ సమావేశంలో అమిత్‌సా రెబెల్స్‌ను బిజెపితోనే కలిసి వెళ్లేలా బుజ్జగించాలని కోరారు. వారిని ప్రేమ అభిమానంతోనే చేరదీయాలని సూచించారు. ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన మధుభాయ్ శ్రీవాస్తవ్ మాట్లాడుతూ తాను స్వతంత్రునిగా పోటీ చేస్తానని ప్రకటించారు. నరేంద్రమోడీ, అమిత్‌షా ఒత్తిడితోనే 20 ఏళ్లక్రితం తాను బిజెపికి వచ్చానన్నారు. బిజెపికి అసెంబ్లీ ఎన్నికల్లో అసమ్మతికూడా పెరుగుతోంది. 68 స్థానాల్లోని 21 స్థానాల్లో రెబెల్స్ పోటీకి దిగారు. ప్రధానిమోడీ వారందరితోఫోన్‌లో మాట్లాడినా రెబల్స్ తమ వైఖరిని మార్చుకోలేదు. కాంగ్రెస్‌పార్టీ గత ఎన్నికల్లో బిజెపిని గణనీయంగా దెబ్బ తీయగలిగింది 182 స్థానాలున్న అసెంబ్లీలో బిజెపిని 99 స్థానాలకే కట్టడిచేసింది. కాంగ్రెస్ 77 స్థానాలకు పెరిగింది.



# రష్యాపై ఐరాస తీర్మానం ఓటింగ్‌కు భారత్ దూరం !

**కీవ్, నవంబరు 15:** ఉక్రెయిన్ యుద్ధంలో అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనకు రష్యా బాధ్యత వహించాలని, కీవ్‌కు జరిగిన నష్టాలకు తగిన పరిహారం చెల్లించాలంటూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. ఈ తీర్మానాన్ని ఉక్రెయిన్ ప్రవేశపెట్టగా, 94 దేశాలు అనుకూలంగా, 14 దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. తీర్మానం ఓటింగ్‌కు 73 దేశాలు గైర్హాజరయ్యాయి. ఓటింగ్‌కు దూరంగా ఉన్న దేశాల్లో భారత్, భూటాన్, బంగ్లాదేశ్, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇజ్రాయెల్, నేపాల్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక ఉన్నాఇయ. తీర్మానానికి వ్యతిరేకంగా ఓటింగ్ చేసిన దేశాల్లో బెలారస్, చైనా, క్యూబా, ఉత్తరకొరియా, ఇరాన్, రష్యా, సిరియా ఉన్నాయి. మొత్తం మీద ఈ తీర్మానం ఆమోదం పొందింది. ఈ తీర్మానంపై భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లా డుతూ, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం వల్ల పరిహారం లభిస్తుందా అన్నది పరిగణనలోకి తీసుకోవాలి.

# గిరిజన యోధుల త్యాగాలతో దేశం సుసంపన్నం

## బిర్సాముండా జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోడీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 15: బిర్సా ముండా జయంతి (జనజాతీయ గౌరవ దివస్) సందర్భంగా మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జాతి జీవనాన్ని సుసంపన్నం చేయడానికి గిరిజన సమాజం తమ కళలు, చేతివృత్తులతో ఎంతగానో శ్రమించిందని వారు శ్లాఘించారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఓ సందేశంలో.. దేశ సాంతంత్ర్య సంగ్రామంలో గిరిజనం, ఆయా తెగల వారు సేవలు వెలకట్టలేనివని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు, వెలుగులోకి రాని పోరాట యోధులందరికీ తాను ప్రణమిల్లుతున్నానని రాష్ట్రపతి అన్నారు. దేశానికి స్వాంతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా దేశానికి గిరిజన జాతులు వారు చేసిన సేవలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు. అలాగే వారి అభివృద్ధి, అభ్యున్నతి, శ్రేయస్సు కోసం తాను శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. అదేవిధంగా, ప్రముఖ గిరిజన నేత బిర్సా ముండా జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘన నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన వివిధ పథకాలకు గిరిజన సమాజం దేశానికి చేసిన సేవలే స్పూర్తిదాయకమని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపట్టిన వివిధ పథకాల ద్వారా కోట్లాది గిరిజన కుటుంబాలు లబ్ధి పొందాయని, అలాగే వారి జీవితాలు సాఫీగా గడిచిపోతున్నాయని విడియో ప్రసంగంలో మోడీ పేర్కొన్నారు. గిరిజన జాతులు దేశానికి చేసిన సేవలకు గుర్తుగా దేశవ్యాప్తంగా మ్యూజియంలను నిర్మించి వారికి అంకితం ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. ప్రముఖ గిరిజన నేత అయిన బిర్సా ముండా జయంతిని తమ ప్రభుత్వం జనజాతీయ గౌరవదివస్‌గా ప్రకటించిన విషయాన్ని ప్రధాని మోడీ ఉదహరించారు. అలాగే బిర్సా ముండా, ఇంకా ఎందరో గిరిజన పోరాట యోధులు కన్న కలలను సాకారం చేయడానికి దేశం ముందడుగు వేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు.



# గుజరాత్ సిఎం అభ్యర్థి భూపేంద్ర పటేల్ వెల్లడించిన అమిత్ షా

**గాంధీనగర్, నవంబరు 15:** త్వరలో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తన సిఎం అభ్యర్థి ఎవరన్న విషయంపై క్లారిటీ ఇచ్చేసింది. ఈ మేరకు బిజెపి అధినాయకుల్లో రెండో స్థానంలో ఉన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నుంచి మంగళవారం ఈ క్లారిటీ వచ్చింది. ప్రస్తుతం గుజరాత్ సిఎంగా కొనసాగుతున్న భూపేంద్ర పటేలే తమ సిఎం అభ్యర్థి అన్న అర్థం వచ్చేలా అమిత్ షా మంగళవారం ఓ కీలక వ్యాఖ్య చేశారు. ప్రస్తుతం జరుగుతున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తే భూపేంద్ర పటేల్ తన పదవిలో కొనసాగుతారు అంటూ అమిత్ షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు తనకు సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలను అమిత్ షా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం అహ్మదాబాద్ వచ్చిన ఆయన పలు జాతీయ మీడియా సంస్థలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల నుంచి ఎదురైన ఓ ప్రశ్నకు బదులిచ్చే క్రమంలో గుజరాత్‌లో బిజెపి అధికారంలోకి వస్తే భూపేంద్ర పటేల్ తన పదవిలో కొనసాగుతారంటూ అమిత్ షా చెప్పుకొచ్చారు.

# పాక్ ప్రధానికి కొవిడ్ పాజిటివ్

ఇస్లామాబాద్, నవంబరు 15: పాకిస్థాన్‌ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్‌కు కరోనా సోకింది. కొవిడ్19 అనుమానంతో నిర్వహించిన పరీక్షల్లో ఆయనకు పాజిటివ్ వచ్చినట్లు వైద్యులునిర్ధారించారు. సమాచార మంత్రి మరియం ఔరంగజేబ్ ఈ సమాచారాన్ని ఓ ట్వీట్‌లో ధృవీకరించారు. షరీఫ్ ఇటీవలే ఐదు రోజులపాటు బ్రిటన్‌లోపర్యటించారు. అనంతరం పాక్‌చేరుకున్న ప్రధాని కొన్ని రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. రెండురోజుల నుంచి ఆయన ఆరోగ్యం సజావుగా లేదని చెపుతున్నారు. ప్రధాని షెహబాజ్ ఆరోగ్యంకోసం ప్రజలు ప్రార్థించాలని మరియం పాక్‌ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ప్రస్తుతం ఆయన ఇంటినుంచే విధులునిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తనను కలిసిన వారితోపాటు ఇటీవల తనతో సన్నిహితంగా మెలిగిన వారు కూడా కరోనా నిర్ధారణ పరీక్షలుచేయించుకోవాలని, అందరూ కొవిడ్‌ప్రమాణికాలు పాటించాలని ప్రధాని సూచించినట్లు సమాచారమంత్రి తెలిపారు.

# రాష్ట్రంలో అవినీతి పాలన: బ్రహ్మారెడ్డి

**మాచర్ల, నవంబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతిలేని పాలన అందిస్తామని ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారని, ప్రస్తుతం రా ష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి తాండవిస్తోందని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అధికారులకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. గ్రానైట్, ఇసుక, అక్రమ మద్యం తరలింపు విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. ఒక్కో గ్రానైట్ లారీకి రూ. 1.20 లక్షలు వసూలు చేయాల్సి ఉండగా, రూ. 30 వేలు తీసుకొని పంపుతున్నారని, దీనివల్ల రోజుకు రూ. 2 కోట్ల ఆదాయం నష్టపోవాల్సి వస్తోందన్నారు. ఈ భారమంతా ప్రజలపై పడుతుందన్నారు. ప్రతి దానికి పన్ను చొప్పున వసూలు చేస్తూ పేదలపై అధికభారం మోపుతున్నారన్నారు. ఈ పన్నుల ద్వారా సేకరించిన డబ్బులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలు కోట్లాధి రూపాయలు అవినీతి సొమ్మును కూడబెట్టుకుంటున్నారని, ఆ నష్టమంతా సామన్యుడు పన్నుల రూపేణా బరించాల్సి వస్తోందన్నారు. కేసుల నుంచి తప్పించుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం వద్ద సాగిలపడుతున్నారన్నారు. దీనివల్ల రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయం ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రానికి రాజధాని, విశాఖ ఉక్కుపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నవరత్నాలు నకిలీ రత్నాలని, పాత పథకాలకే పేరు మార్చి అమలు చేస్తున్నారన్నారు. అమ్మఒడి పథకంలో మోసం జరుగుతోందన్నారు. ఒక్కరిద్దరికి మాత్రమే అమ్మఒడి జమవుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందేందుకు ఏవేవో సాకులు చూపుతూ లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తూ వస్తున్నారన్నారు.




**నియోజకవర్గంలో అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం**

నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని బ్రహ్మారెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలో అవినీతి ఎక్కువైందన్నారు. టీడీపీ నేతలపై అక్రమ అరెస్టులు, బెదిరింపులు ఎక్కువయ్యాన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బ్రహ్మారెడ్డి వెంట జానకి రామయ్య, సుమంత్‌రెడ్డి, పుల్లయ్య, కృష్ణ, చిరంజీవిరెడ్డి, నాగూర్‌బాషా తదితరులు ఉన్నారు.

# ఎమ్డీఓ ఆకస్మిక తనిఖీలు

**విజయపురిసౌత్, నవంబర్ 15 ప్రభాతవార్త :** మాచర్ల మండలంలోని వి.పి.సౌత్ -2 సచివాలయం, క్యాంప్ పాఠశాల, పలు సచివాలయాల నందు మంగళవారం ఎంపిడిఓ సురేష్‌విజయ్‌కుమార్ ఆకస్మికం గా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ సచివాల యానికి సంబంధించిన రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు. అలాగే చింతల తండా గ్రామంలోని అంగన్‌వాడీ-2 సెంటర్ నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించి పిల్లలకు సంబంధించి ప్రతి రోజు వంటల జాబితా, ఆహారపు అలవాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వంటశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బూడిద శ్రీను, సర్పంచ్ శ్రీను నాయక్, ఎంపిటిసి సీత నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలు

**దుర్గి, నవంబర్ 15, ప్రభాతవార్త :** గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వై.ఏడుకొండలు అన్నారు. మంగళవారం దుర్గి శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవరోజు జరిగిన పుస్తక ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. పుస్తక పఠనం, ప్రాముఖ్యత, మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయ ఇన్‌చార్జి గ్రంథాలయాధికారి మాచర్ల మెర్సి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపిఆర్‌డిసిలో సాఫ్ట్ స్కిల్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులు

**విజయపురిసౌత్, నవంబర్ 15 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలలో ఈ నెల 13న ప్రారంభమైన సాఫ్ట్ స్కిల్, ఇంగ్లీష్ శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిసాయి. మూడు రోజుల పాటు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాఫ్ట్ స్కిల్, స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ ఆర్.జె.కెన్నడిబాబు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా 95 మంది విద్యార్థులు సాఫ్ట్‌స్కిల్, ఇంగ్లీష్ మాట్లాడటంపై శిక్షణ పొందారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ వై.యన్.యస్.చౌదరి అధ్యక్షతన నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో స్పాన్సర్, పూర్వ విద్యార్థి పి.విజయవర్ధన్ ముఖ్యఅతిథిగా ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ (ముంబాయి) పాల్గొన్నారు. కోఆర్డినేటర్ డి.భాష, ఇతర అధ్యాపకులు డాక్టర్ ఎం.సురేష్‌బాబు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'జీవన పురోగతికి 'నన్నారి' నిదర్శనం'

**దుర్గి, నవంబర్ 15, ప్రభాతవార్త :** జీవన పురోగతికి నన్నారి నిలువెత్తు నిదర్శమని ఐటిడిఎ ఎపిడి లలితాభాయి అన్నారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఒన్ ధన్ యోజన కేంద్ర సభ్యులకు నన్నారి మందు తయారీపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. అటవీ ఫల సాయ సేకరణ ద్వారా ఉత్పత్తుల తయారీ శిక్షణా ఇవ్వటం జరుగుతుందన్నారు. అటవీ ఫల సాయాలు నన్నారి, తేనే, ఉసిరి, చింతపండు, కుంకుడుకాయలు, జిగురు, గోరింటాకు, పసుపు, మిరప వాటితో పలు రకాల ఉత్పత్తులు చేసి విక్రయాలు జరుపుకొని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకోవచ్చన్నారు. ఆయుర్వేదిక్ మందుల తయారీ చేసుకొని విక్రయించుకునేవారికి ఐటిడిఎ తరపున అనుమతులు ఇప్పిస్తామన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని అటవీ ఉత్పత్తులను సేకరించుకొని కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకోవాలన్నారు. సూచించారు. కార్యక్రమంలో సిసిలు శంకర్, సైదారావు, విఓఏ రాణి, కమిటి సభ్యులు విజయ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కల్వర్టు నిర్మాణం ఏర్పాట్లు పరిశీలన

**విజయపురిసౌత్, నవంబర్ 15 ప్రభాతవార్త :** విజయపురిసౌత్‌లోని ఫిల్టర్ హౌస్ ప్రాంతంలో పాత కల్వర్టు స్థానంలో నూతన కల్వర్టు నిర్మాణానికి మంగళవారం అధికారులు పరిశీలన చేశారు. గత ఐదు సంవత్సరాలుగా దీనిని ఎవరు పట్టించుకోకుండా వ్యవహరిస్తుండగా మొన్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఆయన అతి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. ఎమ్మెల్యే పిన్నెల్లి ఆదేశాల మేరకు పంచాయితీ రాజ్ ఏఈ సురేందర్, స్థానిక జెఈ బాబూమియా, వైకాపా నాయకులు బూడిద శ్రీనుతో కలిసి కల్వర్టుపై నిలిచి ఉన్న దుర్వాసన వెదజల్లుతున్న నీటి ప్రాంతాలను పరిశీలించారు. అతి త్వరలోనే నూతన కాల్వర్ట్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# 'అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి'

**విజయపురిసౌత్, నవంబర్ 15 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని డప్పు, చర్మ కళాకారులు వారి యొక్క ప్రభుత్వ పథకాలను గ్రామ సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని డప్పు, జానపద అనుబంధ సంస్థ వ్యవస్థాపకుడు ఆదిరాల ఆదాము తెలియజేశారు. మంగళవారం ఆయన జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డిని దుశ్శాలువాతో సన్మానించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రతి పథకాన్ని అందజేయాలని తెలియజేశారన్నారు. ఎవరికైతే ఈ యొక్క పథకాలు అందలేదో వారు మరలా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను గుర్తించి యోగ క్షేమాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి చేతుల మీదుగా విజయపురిసౌత్‌లోని చర్మకారుల వైస్ ప్రెసిడెంట్ బీర్నాడి కుమార్ కు డప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ ఆఫీసర్ భవాని, డిజిటల్ ఆపరేటర్ క్రాంతి, ఏఎన్ఎం కుమారిబాయ్, అల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# 'సూపర్‌స్టార్ మృతికి ఎమ్మెల్యే పినెల్లి సంతాపం

మాచర్ల, నవంబరు 15 ప్రభాతవార్తః సూపర్‌స్టార్ కృష్ణ మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. కృష్ణ భౌతికకాయంను సందర్శించి నివాళులర్పించారు. సూపర్‌కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమలో ఎన్నో సంచలనాలు సృష్టించారని, ఆయన కన్నుమూయడం చాలా బాధాకరమన్నారు. కృష్ణ మరణం తనను కలిచివేసిందన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

**కారంపూడి, నవంబరు 15 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కారంపూడిలోని శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శన జరిగింది. గ్రంథాలయ అదికారి వేణుగోపి నిర్వహించారు. పుస్తక ప్రదర్శనలో జాతీయ నాయకుల జీవిత చరిత్ర, బాల సాహిత్యం, ఆరోగ్యం, క్రీడలకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. పుస్తక ప్రదర్శన విద్యార్థులకు, సందర్శకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రంథాలయాధి కారి వేణుగోపి మాట్లాడుతూ ప్రతి రోజూ గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదవడం వలన విజ్ఞానం పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్టీ బాలికల హాస్టల్ ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, బత్తుల ప్రమీల, రామారావు, కొమెర వీర్ల, ప్రకాష్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 103వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని అప్పట్లో సమర్ధించాం


## ఆర్థిక, సామాజిక న్యాయం జరగాలంటే ఒబిసిల కులగణన తప్పనిసరి

### రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు

**గుంటూరు, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన 103 రాజ్యాంగ సవరణ చట్టాన్ని సమర్ధిస్తూ సుప్రీం కోరున రాజ్యాంగ ధర్మాసనం (3-2) తేడాతో ఇటీవల ఇచ్చిన తీర్పు ఓబిసిల గుండెల్లో గునపాన్ని గుచ్చినట్టు అయ్యిందని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. మంగళవారం ఇక్కడి సంఘం కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోనే ఎన్డీయే ప్రభుత్వం 2019లో ఆర్థికంగా బలహీన వర్గాలకు 10శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగాల్లో కల్పిస్తూ 2019 పార్లమెంట్ ఎన్నికల్లో అగ్రకులాల ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు చేసిన రాజకీయ ఎత్తుగడే అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రకులాలకు రిజర్వేషన్లు కల్పించాయన్నారు. ఇందులో భాగంగా అప్పటి ఎపి సిఎం చంద్రబాబు 10శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ జీఓను తీసుకొచ్చారని ఆయన గుర్తుచేశారు. ఈ జీఓను అప్పట్లో బిసి సంక్షేమ సంఘం గర్హించిందన్నారు. కాగా 2005లో రిటైర్డ్ మేజర్ జనరల్ ఎస్ఆర్ సిన్హా నేతృత్వంలో ఒక కమీషన్‌ను అప్పటి కేంద్రంలో ఉన్న మన్మోహన్ సింగ్ ప్రభుత్వం నియమించిందన్నారు. 2010లో ఆ కమీషన్ సమర్పించిన నివేదిక ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాల వార్షిక ఆదాయం, ఆదాయపు పన్ను పరిమితికిలోపే ఉంటే వారిని ఆర్థికంగా వెనుకబడిన వారిగా గుర్తించాలని, దేశా జనాభాలో 31.7 కోట్ల మంది ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువున ఉన్నారని వీరిలో ఓబిసిల జనాభా 13.86 కోట్లు, ఎస్సీ జనాభా 7.74 కోట్లు , ఎస్టీ జనాభా 4.25 కోట్లు వెరసి మొత్తం 25.86 కోట్లు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న జనాభాలో వీరు 81.5 శాతం ఉన్నారని అన్నారు. దేశ జనాభాలో 30శాతం అగ్రకులాల వారు వీరిలో 18శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారన్నారు. దేశ జనాభాలో వీరు 5.4 శాతం ఇంత తక్కువ మంది ఉన్న అగ్రకులాల పేదలకు 10శాతం ఇ.డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్లు కల్పించటం భావ్యమా అని అన్నారు. కులాల ప్రాతిపదికన జనాభా గణన జరిగితే దేశంలో ఎంతమంది ఓబిసిలు ఉన్నారని, వారిలో ఎంతమంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారో వాస్తవ లెక్కలు బయటపడతాయన్నారు. అపుడే సామాజిక న్యాయం జరుగుతుందని నిజానికి పేదలకు నిలయం ఓబిసి గ్రూపే అన్నారు. చట్టపరంగా అందుతున్న 27శాతం రిజర్వేషన్లు 50శాతానికి పెంచాలని వివిధ పార్టీలు, బహుజన సామాజిక వర్గాలు ఎప్పటి నుంచో డిమాండ్లు చేస్తున్నాయనేది వాస్తవం అన్నారు. అయితే ఎపి బిసి సంక్షేమ సంఘం ఈ విషయాలపై పలుమార్లు విజ్ఞాపనలు, సమావేశాలతోపాటు రిలేనిరాహారదీక్షలు కూడ చేపట్టిందని గుర్తుచేశారు. అంతేకాకుండా ఢిల్లీస్థాయిలో వివిధ రాష్ట్రాలోని బిసి సంఘాలను సమన్వయం చేసుకుంటూ పలు కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఇ.డబ్ల్యుఎస్ పేదలకు 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2019లో పార్లమెంట్ చేసిన 103వ రాజ్యాంగ సవరణ చట్టం చెల్లుతుందని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పును గర్హిస్తున్నామనాన్రు. మా తరపున ఈ తీర్పుపై విస్తృత ధర్మాసనానికి రివ్యూ పిటిషన్ సుప్రీం కోర్టులో దాఖలు చేశామని తెలిపారు. దీనిపై విస్తృత రాజ్యాంగ ధర్మాసనంలో చర్చించి, తీర్పు వచ్చేదాకా అమలు చేయకుండా నిలుపుదల ఆర్డర్ ఇవ్వవల్సిందిగా కోరతున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు ఎపి బిసి సంక్షేమ సంఘం నేతుల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జీ 20 దేశాల శిఖరాగ్ర సదస్సులో కరోనా కలకలం

**బాలి, నవంబరు 15:** ఇండోనేషియాలోని బాలిలో జరుగుతున్న జీ20 దేశాల శిఖరాగ్ర సదస్సులో కరోనా కలకలం సృష్టించింది. ఈ సదస్సుకు వచ్చిన కంబోడియా ప్రధాన మంత్రి హున్ సేన్ కొవిడ్ బారిన పడ్డారు. దాంతో, సదస్సులో తన సమావేశాలన్నింటినీ ఆయన రద్దు చేసుకున్నారు. ఇటీవలే కంబోడియాలోని ఫ్నోమ్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్ సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, భారత ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్‌కడ్ సహా ప్రపంచ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఆదివారం ముగిసిన ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి కంబోడియా ఆదిథ్యం ఇచ్చింది. సేన్ చాలా మంది నాయకులతో వ్యక్తిగతంగా సమావేశమయ్యారు. అనంతరం సోమవారం రాత్రి బాలి చేరుకున్నారు. ఆ రాత్రి ఆయనకు కరోనా పరీక్షలు చేశారు. ఇందులో ఆయన పాజిటివ్‌గా తేలారు. ఈ విషయాన్ని ఇండోనేషియా వైద్యులు ధృవీకరించారు.



దాంతో తాను కంబోడియాకు తిరిగి వస్తున్నానని, జి20తో పాటు బ్యాంకాక్‌లో జరగనున్న ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కో-ఆపరేషన్ ఫోరమ్‌లో తన సమావేశాలను రద్దు చేసుకుంటున్నట్లు హున్ సేన్ తెలిపారు.



# వైఎస్సార్సీ ధనదాహానికి మహిళల తాళిబొట్లు తెగుతున్నాయి

సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి

మాటా - మంతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని మహిళలను చైతన్యపరుస్తాం

తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత

**మంగళగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త :** -"సైకో" పాలన పోయి "సైకిల్" పాలన రావాలని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత పేర్కొన్నారు.మంగళవారం తెలుగు మహిళా ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమం పోస్టర్‌ను మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత,తెలుగు మహిళలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌ను నమ్మి ఓటేసి మహిళా వర్గం మోసపోయిందని,జగన్‌రెడ్డి వలలో పడి రాష్ట్ర మహిళలు అన్ని విధాల మోసపోయారు.ఇందుకు జగన్ చేతకానితనం అనుభవరాహిత్యమే కారణం అన్నారు.జగన్‌ను ఆయన సతీమణి ని ఎవరైనా ఏమైనా అంటే డిజిపి...మహిళా కమీషన్ కార్యాలయం మెట్లెక్కి ఫిర్యాదు చేస్తారని ఎద్దేవ చేశారు.పదిరోజుల క్రితం విజయవాడలో ఓ మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని,తాడేపల్లికి మూడు కిలోమీటర్ల దూరంలో సంఘటన జరిగినా రక్షించుకోలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు.రావికాంతం మండలంలో ఇద్దరుపిల్లల తల్లిపై గ్యాంగ్‌రేప్ జరిగింది.మైనర్‌లు నలుగురు కలిసి అత్యాచారం చేశారని,చర్యలు మాత్రం శూన్యం అని ఆరోపించారు.దేశంలోని నేరాల్లో 70శాతం ఘోరాలు నేరాలు మద్యం మత్తులో జరిగినవే.ఎన్నికలకు ముందు రాష్ట్రంలో మద్యాన్ని అరికడతానని ఉత్తర ప్రగల్భాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి మహిళలను నమ్మించి మోసం చేశాడన్నారు. అమ్మఒడి,ఆసరా,45సంవత్సరాలకే పెన్షన్ ఇస్తారని మహిళలు జగన్‌కు ఓట్లు వేయలేదు.కేవలం సంపూర్ణ మద్యపాన నిషేదం విధిస్తామని చెబితేనే ఓట్లేశారని చెప్పారు.రేపల్లే నియోజకవర్గంలో రైల్వేస్టేషన్‌లోనే ఒక అమ్మాయిపైనే అత్యాచారం జరిగితే చర్యలు లేవు,అనూషను కిరాతకంగా చంపితే పోలీసులు ఆత్మహత్యగా చిత్రీకరించారని అన్నారు.ధరలు విపరీతంగా పెరిగాయి.అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదు.రాష్ట్ర ఖజానాకు చేరే ఆదాయం కన్నా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరే ఆదాయం ఎకు ్కవ అని చెప్పుకొచ్చారు.గ్రామా గ్రామానికి వెళ్ళి మాటామంతి కార్యక్రమం ద్వారా మహిళలను చైతన్య పరుస్తాం అని చెప్పారు.చంద్రబాబు హాయాంలో మహిళలు ఎలా ఉన్నారు.జగన్ ప్రభుత్వ హయాంలో మహిళలు ఎలా ఉన్నారు? అనే విషయాలను గ్రహించాలన్నారు.

## పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ ప్రధాన ధ్యేయం

**విశాఖపట్నం (అల్లిపురం), నవంబర్ 15, ప్రభాతవార్త:** మండలంలో పద్మనాభరాజుపేట హెరిటేజ్ డైరీని డైరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి మంగళవారం సాయంత్రం సందర్శించి ప్లాంట్లో ఉన్న సౌకర్యాలు చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. హెరిటేజ్ డైరీకి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులకు సంక్షేమ సేవలను రైతులకు అందజేయడం, మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా హెరిటేజ్ డైరీ పనిచేస్తుందని ఆమె అన్నారు. పాడి రైతులకు లాభాలను మెరుగుపరిచే దిశగా హెరిటేజ్ డైరీ




కొనసాగుతున్నాదన్నారు. హెరిటేజ్ డైరీ హెడ్ ప్రొక్యూర్ మెంట్ రామ్మోహన్‌రావు, హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్‌రావు, హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి. నాగప్పారావు, డైరీ మేనేజర్ కూంద్రపు శేషు, డైరీ ఆపరేటర్ వై.ప్రసాద్, డైరీ ల్యాబ్ అసిస్టెంట్ వి.నానాజీ పాల్గొన్నారు.

# చలనచిత్రరంగంలో ప్రయోగాల గని కృష్ణ

## సాహసం ఆయనకు ఊపిరి, ఆయన ఇంటి పేరు హీరో

**విజయకుమార్ ఘంటా/విజయవాడ:** చలనచిత్ర కథనాయకుడు,దర్శకుడు,నిర్మాత ఘట్టమనేని శివరామకృష్ణ అలియాస్ హీరో కృష్ణ,ఇది తెలుగు చలనచిత్రానికి విశ్వవ్యాప్త గుర్తింపు తీసుకుని వచ్చిన వ్యక్తి పేరు.సాహసమే ఆయనకు ఊపిరి,హీరో ఆయన ఇంటిపేరు అన్నట్లుగా ఆయన సుదీర్ఘ ప్రస్తావన సాగింది. తాను అనుకున్నది చేసి తీరాలనే తాపత్రాయ కృష్ణది,.నువ్వు ఏ రోల్‌కైతే పనికి రావని చలనచిత్ర ప్రముఖులు పెదవి విరిచారో,అదే పాత్రలో నటించి మెప్పించిన మహానటుడు.స్వాతంత్ర్య సమర యోధుడు,తెలుగుతేజం అల్లూరి సీతారామరాజు పాత్రలో ఆయన నటించి,జీవించి మెప్పించిన ఘనుడు. విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని ఆ నాటి మోగా స్టార్ నందమూరి తారకరామారావు ప్రకటించారు.అల్లూరి జీవన నేపథ్యంతో కొంత సంబంధం ఉన్న పడాల కుటుంబానికి చెందిన పడాల రామారావుతో మాటలు రాయించారు.అక్కినేనితోను,శోభన్‌బాబుతోను, రామకృష్ణతోను అల్లూరి సీతారామరాజు చిత్రాలను నిర్మిస్తారనే కథనాలు 1960-70 దశకాల్లో ప్రచారంలోకి వచ్చాయి.ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని నిర్మించి తీవ్ర విమర్శల నడుమ సినిమాను 1974లో విడుదల చేసి హిట్ కొట్టిన ఘనుడు కృష్ణ,అప్పటికే రామచంద్రరావు దర్శకత్వంలో అసాధ్యుడు చిత్రంలో అంతర్భాగంగా వచ్చే నృత్య రూపకంలో కృష్ణ అల్లూరిగా నటించి,మాస్ అడియెన్స్ చేత ఇరగదీసాడన్పించుకున్నారు.ఆది1968లో వచ్చిన చిత్రం.ఆ ప్రేరణ పూర్తి నిడివిలో అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని నిర్మించారు.ఇది తెలుగులోనే తొలి సినిమా స్కోప్ చిత్రమైతే..సీతారామరాజు అంటే ప్రజలకు కృష్ణ గుర్తుకు వస్తారు.ఆయన ఆ పాత్రలో లీనమై నటించారు.ఈ చిత్రంలో అన్ని విశేషాలే! ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న తరుణంలో దర్శకుడు రామచంద్రరావు ఆకస్మికంగా మరణించారు.మిగిలిన సినిమాను కెఎస్‌ఆర్‌దాస్‌తో పూర్తి చేయించారు.నిజానికి ఇది పెద్ద సాహసమే!.జెమ్స్ బాండ్ ,కౌబాయ్ తరహా చిత్ర దర్శకుడైన దాస్ చాలా చక్కగా చిత్రాన్ని కొనసాగించారు.తెలుగులో తొలిసారిగా ఆలు,మగలు అనే చిత్రంలో అంతర్భాగంగా వచ్చే రూపకంలో కళావాచస్పతి జగ్గయ అల్లూరి సీతారామరాజుగా నటించారు.ఆశ్చర్యం ఏమిటంటే కృష్ణ చిత్రంలో తెల్లదొరగా జగ్గయ్య నటించడం.ఈ చిత్రంలో లిప్త మాత్రం కాలం రాముడిగాను కృష్ణ కన్పిస్తారు. తెలుగులో తొలిసారి ఏసుక్రీస్తు పాత్రలో నటించిన నటునిగాను ఈ చిత్రంలో ఆయన




గుర్తింపులోకి వచ్చారు.ఈ చిత్రంలో ఆఖరి ఘట్టంలో ఆయన కొద్ది సేపు క్రీస్తుగా నటిస్తే, బైబిల్‌లోని కీలకంశాలను ఏ మాత్రం ఆ పవిత్ర గ్రంధాన్ని మార్చకుండా అనంతర కాలంలో శాంతిసందేశం చిత్రం నిర్మించారు.ఇందులో ఆయన క్రీస్తుగా ఫుల్‌లెన్త్ పాత్రలో నటించారు.సీతారామరాజు అంటే ప్రజలకు కృష్ణ గుర్తుకు వస్తారు.ఆయన ఆ పాత్రలో లీనమై నటించారు.కృష్ణ అల్లూరి సీతారామరాజుకు మరో ఖ్యాతి ఉంది.మహాకవికి గేయ రచయతగా జాతీయ స్థాయి అవార్డును ఈ చిత్రం అందించింది.శ్రీశ్రీ రచించిన "ఓ తెలుగువీర లేవరా" గీతానికి ఆయన జాతీయ అవార్డును కేంద్రప్రభుత్వం అందించింది.ఒక తెలుగు చిత్రానికి ఇటువంటి అవార్డు రావడం ఇదే తొలిసారి.ఈ చిత్రానికి త్రిపురనేని మహారధి మాటలను అందించారు.పూర్తి స్థాయి చారిత్రక అధ్యయనంతోను, ఆ నాటి అల్లూరి సహచరులతో తర్కించిన మీదట ఈ చిత్రాన్ని రూపొందించారు మహారధి,చిత్ర ముగింపుకు సంబంధించి కొన్ని విమర్శలు వచ్చినా,ఈ చిత్రాని ఆ ముగింపే చారిత్రత్మక గుర్తింపునిచ్చింది.ఆంధ్రప్రదేశ్‌లో తొలితరం విప్లవ నాయకుడు కన్నెగంటి హనుమంతు ప్రస్తావన అల్లూరి సీతారామరాజు చిత్రంలో పేర్లు పడే సందర్భంలో నేపథ్యం గీతంగా వచ్చిను రగిలింది విప్లవాగ్ని ఈ రోజు,ఆ అగ్ని పేరు అల్లూరి సీతారామరాజు అంటూ ఆరుద్ర రచించిన గీతంలో కన్నెగంటి హనుమంతు వెన్నులోని బాకు" అనే చరణం పూల్లరి ఉద్యమాన్ని ప్రజలకు గుర్తుచేసింది.ఈ పాత్రలోను కృష్ణ నటించాలని ప్రయత్నించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజుకు స్వర్ణనంది అవార్డును ఇచ్చింది.కృష్ణ నటించిన ఈ చిత్రం హిందిలోను డబ్ చేసారు.అక్కడ ఇంక్విలాబ్ జిందాబాద్‌తో విడుదలైన ఈ చిత్రం ఆర్ధికంగా ఘన విజయం సాధించింది.అల్లూరి సీతారామరాజు చలన చిత్రం 50 వారాలకుపైగా ప్రదర్శితమైంది.ఈ చిత్రం స్వర్ణోత్సవం సందర్భంగా నిజజీవితంలో అల్లూరి సీతారామరాజు తమ్ముడు సూర్యనారాయణరాజును సన్మానించారు.ఈ చిత్రాన్ని నెటవిటి కోసం అల్లూరి సంచరించిన,ఉద్యమాన్ని నిర్వహించిన విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లోనే నిర్మించారు.కృష్ణ కథానాయకునిగా నటించిన తొలి చిత్రం ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహించిన తేనే మనసులు దాదాపుగా తెలుగులో పూర్తి నిడివి సాంఘిక వర్ణచిత్రం.ఈ చిత్రానికి ముందు 1960 నుంచి దాదాపు మూడేళ్ళు కృష్ణ అనేక సినిమాలో ఒక రకంగా జూనియర్ ఆర్టిస్ట్‌గా నటించారు.ఒక జూనియర్ ఆర్టిస్ట్ సూపర్‌స్టార్‌గా ఎదగడం దక్షిణాదిన ఎమ్జీ ఆర్ తరువాత కృష్ణ ద్వారానే జరిగింది.తెలుగులో తొలి జెమ్స్ బాండ్ చిత్రం గూడచారి 116లో నటించిన ఖ్యాతీ కృష్ణకే దక్కుతుంది.మెకన్నస్ గోల్డుకు స్వేచ్చాను వాద చిత్రంగా కృష్ణ నిర్మించిన మోసగాళ్ళకు మోసగాడు అద్భుత కౌబాయ్ చిత్రంగా నిలిచింది.తెలుగులో తొలి 70ఎంఎం చిత్రం సింహాసనానికి కృష్ణ దర్శకుడు.పౌరాణిక చిత్రాల్లోను ఆయన నటించారు.ఆయన స్వయంగా నిర్మించిన కురుక్షేత్రం తెలుగుతెరపై అద్భుత దృశ్యకావ్యంగా నిలిచింది.హిట్ టాక్ రాకున్నా చిత్రం విమర్శకుల ప్రశంసలందు కుంది.ఇందులో కృష్ణ అర్జునిగా నటించారు. మహాబలుడు వంటి జానపద చిత్రాల్లోకృష్ణ నటించారు.మహాబలుడులో ఆయనది టార్జన్ తరహా పాత్ర. చలనచిత్రాల్లోనే కాకుండా నిజ జీవితంలోను హీరోగానే వ్యవహరించే వారు.తాను అనుకున్న పనిచేయాలన్నదే ఆయన పట్టుదల.దేవుడు చేసిన మనుషులు చిత్రంలో ఆయన ఎన్టీఆర్‌తో కలిసి సహ కథానాయకునిగా నటించారు.అప్పట్లో ఎన్టీఆర్‌తో సహ కథానాయకునిగా నటించే సాహసం ఎవ్వరు చేయలేదు.ఈ సినిమాను పద్మాలయ బ్యానర్‌పై నిర్మించారు.ఎందుకనో ఈ చిత్రం తరువాత,అల్లూరి సీతారామరాజు సినిమా తరువాత ఎన్టీఆర్‌కు కృష్ణకు మధ్య మనస్పర్ధలు పెరిగాయి.ఆ ప్రభావం కృష్ణ నటజీవితంపై పడినా ఆయన చలించలేదు.విజయ నిర్మల దర్శకత్వంలో ఆయన నటించిన చిత్రాలు ఆర్ధిక విజయం సాధించాయి.మూడు రోజుల కన్నా అతి తక్కువ సమయంలో ఆయన విజయనిర్మల దర్శకత్వంలో పంచాయతీ చిత్రాన్ని నిర్మించి ఆర్ధికంగా విజయం సాధించారు.కృష్ణ చిత్రాలన్ని ఆర్ధికంగా విజయం సాధిస్తాయనే నమ్మకం నిర్మాతల్లో ఉండేది.సినిమా ఫ్లాప్ అయినా కమర్షియల్ ఫైనాన్స్ దక్కుతుందనే నానుడి ఉండేది.కృష్ణ తన చలనచిత్ర జీవితంలో చేసిన మరో సాహస "దేవదాసు" చిత్రం విజయనిర్మల దర్శకత్వంలో ఆయన ఈ చిత్రంలో నటించారు.పాటలు సూపర్‌హిట్ అయ్యాయి.అయితే ఈ చిత్రానికి పోటీగా ఉదయం ఆటలుగా అక్కినేని నటించిన దేవదాసును ప్రదర్శించడంతో అనుకున్నంత విజయం సాధించలేదు.నిజానికి అప్పటికే హిందీలో శరత్‌చంద్ర బాబు రచించిన బెంగాలి నవలే ఇతివృత్తంగా దిలీప్‌కుమార్‌తో సహా నటించిన దేవదాసు చిత్రాలు అప్పటికి హిట్ అయ్యాయి.తెలుగులో కృష్ణ చిత్రాన్ని కావాలనే అపజయం పాలు చేసారనే విమర్శలున్నాయి. ఎన్టీఆర్ ఆ పనిచేయించారని కృష్ణ అభిమానులు ఇప్పటికి భావిస్తారు.ఎన్టీఆర్ ఎంతగా ఇబ్బంది పెట్టినా ఆయన పార్టీ విజయాని కృష్ణ విశేష ప్రచారాన్ని ఇచ్చారు. కృష్ణ నటించిన ఈనాడు సినిమాలోనే మొదటిసారి తెలుగుదేశం జెండాలు రెపరెపలాడతాయి.అప్పట్లో కృష్ణకుడా ఎన్టీఆర్‌కు మద్దతు ఇచ్చారనే ప్రచారం జరిగింది. అనంతర కాలంలోకాంగ్రెస అభిమానిగా ఉన్న కృష్ణ ఎన్టీఆర్‌పై సాహసమే నా ఊపిరి,నా పిలుపే ప్రభంజనం, మండలాధీశుడు పేరడీ చిత్రాలను నిర్మించారు.ఇవి 1989లో కాంగ్రెస్ గెలుపుకు ఊతంగా నిలిచాయి.
ఏలూరు నుంచి కృష్ణ ఎంపీగా కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచారు.
తెలుగులో అప్పట్లో ఓ సినిమా పత్రిక నిర్వహించిన సూపర్‌స్టార్ పోటీలో వరుసగా మూడేళ్ళు కృష్ణ విజేత నిలిచారు. సూపర్‌స్టార్‌గా ఆయన నిలిచినా, ఆయన చేసిన సాహసాలు ఆయన హీరో కృష్ణగా నిలిపాయి.ప్రేక్షకులు ఏ కథానాయకుని న్ని సంబోదించనట్లుగా కృష్ణ మాత్రమే హీరో అని పిలుస్తారు.ఆ పదం ప్రజలు ఆయనకు పెట్టిన ఇంటిపేరు.

# రాజకీయాలకు అతీతంగా పోలీసుల విధులు

### లోన్ యాప్స్‌పై ప్రత్యేక ఎస్‌ఓబి - ఎఒబిలో మావోయిజం యాక్టివ్ - మావోయిస్టుల పైనే ఫోకస్ - ప్రధాని పర్యటనలో పోలీసుల సేవలు భేష్: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

**విశాఖ క్రైం - ప్రభాతవార్త** రాజకీయాలకతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని సిరిపురం దరి గల వుడా చిల్డ్రన్స్ ఏరినాలో ఆయన నగర పోలీస్ అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఎయిర్‌పోర్టులో వరుస ఘటనలు జరగడంతో చర్యలు చేపట్టామని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం 6500 మంది సిబ్బంది నియామకానికి అనుమతులు మంజూరు చేసిందని, త్వరలోనే ఆ నియామకాలు చేపడతామన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిళ్లు లేవని స్పష్టం చేశారు. తిరుపతిలో మరో రాష్ట్రస్థాయి పోలీస్ సమావేశానికి ఏర్పాటు జరుగుతుందని అన్నారు. విశాఖలో అదుపులోనే క్రైం రేట్‌విశాఖలో క్రైం రేట్ అదుపులో ఉందని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. కమిషనరేట్ పరిధిలో నేరాలకు సంబంధించిన సమావేశం నిర్వహించామని అన్నారు. హత్యలు, హత్యాచారాలు తగ్గాయని, చోరీ కేసుల్లో కొంత ప్రాపర్టీరికవరీ చేయాల్సి ఉందన్నారు. అందుకు రానున్న రెండు నెలల్లో ప్రతేయక ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు. నగర కమిషనరేట్ ఎరిధిలో 10 కేసులో శిక్షలు పడ్డాయని, ఓ కేసులో డైరెక్టుగా సిపి శ్రీకాంత్ దర్యాప్తు చేసి నిందితునికి 20 ఏళ్ల శిక్ష పడేలా చేశారని తెలిపారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో వివిధ మార్పులు తీసుకుని వచ్చామని ఇంపార్టెంట్ కేసులను ఎస్పీలు, సూపర్‌వైజర్లు చేసేలా 100 నుంచి 120 కేసులు అప్పగించామని వెల్లడించారు. ప్రధాని పర్యటనలో పోలీసుల సేవలు భేష్...విశాఖలో జరిగిన ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటనలో శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా పోలీసులు అందించిన సేవలు భేష్ అని అన్నారు. ఎటువంటి అవాంతరాలకు తావు లేకుండా విజయవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ శాఖకు చెందిన ప్రతీ ఒక్క సిబ్బందిని అభినందించిన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ప్రధాని బందోబస్తు నిర్వహణ యువ ఎస్పీలకు ఒక శిక్షణలా మంచి అనుభవం కలిగించిందన్నారు. లోక్ అదాలత్‌తోపెద్ద ఎత్తున కేసుల పరిష్కారం రాష్ట్ర వ్యాప్తంగా లోక్ అదాలత్‌లో 47వేల ఎఫ్ఐఆర్ కేసులు, లక్ష వరకు పెట్టీ కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. పోలీసులు అత్యంత శ్రమించి సుదీర్ఘ కాలంగా చిన్న పాటి వివాదాలు, మనస్పర్థల కారణంగా వివాదాల్లో ఉన్న కేసుల్లో ఇరువర్గాలను పిలిపించి వారికి కేసు తీవ్రత, జరగబోయే పరిణామాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందుల పైన ఇరు వర్గాలకు అర్థమయ్యే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అదాలత్‌లో రాజీపడేందుకు ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. పోలీసులు న్యాయవ్యవస్థలో సమన్వయ పరుచుకోవడం ద్వారా ఏది సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో సైతం నిర్వహించే లోక్ అదాలత్‌లో ఇదే రకమైనటువంటి విధానాన్ని అవలంబించడం ద్వారా మరిన్ని పెండింగ్ కేసులను పరిష్కరిస్తామని తెలియజేశారు.గంజాయిపై ఉక్కుపాదం...ఈ ఏడాది



గంజాయిపై ఉక్కుపాదం మోపామని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.1,599 కేసులు కట్టామని, లక్ష 32 వేల కేజీల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. ఈ కేసుల్లో దేశంలోని 12 రాష్ట్రాలకు చెందిన నిందితులను గుర్తించామని అన్నారు. ఆ రాష్ట్రాల సహకారంతో అరెస్టు త్వరలోనే చేస్తామని, అంతే కాకుండా త్వరలోనే తిరుపతిలో బార్డర్ గంజాయి, ఎర్రచందనంపైన సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఆపరేషన్ పరివర్తన్ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. 3500 ఎకరాల్లో గిరిజనులు ప్రత్యామ్నాయ పంటలు వేశారని వివరించారు. ఏపీ మాదిరిగా ఇతర రాష్ట్రాల్లో కూడా గంజాయిని నియంత్రించేందుకు ఆయా ప్రభుత్వాలు చర్యలు చేపట్టినట్లయితే రానున్న 3-4 సం.లో గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా నియంత్రించవచ్చని అన్నారు. మావోయిస్టులపైనే ఫోకస్‌ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఇంకా కొంత మేర మావోయిస్టుల యాక్టివిటీస్ కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం ఏఓబీ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం కూబింగ్, కొనసాగుతూనే ఉందన్నారు.

## రైల్వే వైద్యాధికారులకు అదనపు విధులు

### నాందేడ్ డివిజన్‌కు డాక్టర్ సురేంద్రనాయక్ - గుంతకల్లు డివిజన్‌కు డాక్టర్ అనురాధ

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 15 ప్రభాతవార్త:** దక్షణ మధ్య రైల్వే వైద్య, ఆరోగ్య విభాగంలో ఖాళీగా ఉన్న నాందేడ్, గుంతకలుల డివిజన్ల చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ పోస్టులకు సంబంధించి అదనంగా విధులను నిర్వర్తించేందుకు ఇద్దరు వైద్యాధికారులను నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా పనిచేస్తునే,మరోపక్క గుంతకల్లు రైల్వే డివిజన్ సిఎంఎస్‌గా అదనపు విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఎండి నాయక్ పదోన్నతిపై సదరన్ రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నాందేడ్ డివిజన్ సిఎంఎస్‌గా పనిచేస్తున్న డాక్టర్ బి.సురేంద్రనాయక్‌ను దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా నియమించిన విషయం విధితమే.
దీంతో ప్రస్తుతం గుంతకల్లు, నాందేడ్ డివిజన్లకు సంబంధించి సిఎంఎస్ పోస్టులుఖాళీగా ఉన్నాయి.

## వ్యవసాయ బావిలో పడ్డ ఏనుగు సురక్షితంగా రక్షించిన అధికారులు

**బంగారుపాళ్యం, నవంబర్ 15 ప్రభాతవార్త:** ఓ వ్యవసాయ బావిలో మంగళవారం తెల్లవారుజామున ఓ ఏనుగు అదుపు తప్పి పడింది. అటవీశాఖ అధికారులు సురక్షితంగా ఆ ఏనుగును వెలుపలికి తీసి అడవిలోకి మళ్ళించారు. ఈ సంఘటన మండలంలోని గాండ్లపల్లి గ్రామ సమీపంలోని పురుషోత్తంనాయుడు వ్యవసాయ బావి వద్ద చోటు చేసుకొంది. పలమనేరు అటవీ రేంజ్ మొగిలి మిట్టూరు బీట్ గాండ్లపల్లి సమీపంలోని అటవీ ప్రాంతం నుండి ఏనుగుల గుంపు వ్యవసాయ పొలాలపై పడి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం వేకువజామున ఓ ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేయగా గుంపులోని ఓ ఏనుగు సమీప వ్యవసాయ బావిలో అదుపు తప్పి పడింది. ఈ విషయంను ఉదయం గుర్తించిన రైతులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వ్యవసాయ బావిలో ఏనుగు పడివున్న విషయం తెలుసుకొన్న వెంటనే తిరుపతి అటవీ కన్జర్వేటర్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, పలమనేరు ఎఫ్ఆర్ఓ నయింఆలీ, చిత్తూరు ఎఫ్ఆర్ఓ బాలకృష్ణారెడ్డి, కుప్పం ఎఫ్ఆర్ఓ మదన్‌మోహన్‌రెడ్డి, ఇతర ఫారెస్ట్ అధికారులు వ్యవసాయ బావి వద్దకు చేరుకొన్నారు. జరిగిన విషయంను గుర్తించిన అధికారులు బావిలో వున్న ఏనుగును రక్షించడానికి ప్రయత్నించారు. పంటలను ఈ ఏనుగుల గుంపు తీవ్రంగా నష్టం కలిగించిందని తమకు సాయం అందించాలని రైతులు అధికారులను చుట్టముట్టారు. అటవీ శాఖ అధికారులు స్థానిక సిఐ నరసింహారెడ్డి, ఎస్ఐ మల్లికార్జున్‌లు రైతులకు నచ్చజెప్పి బావిలో వున్న ఏనుగును బయటికి తీయడానికి ప్రయత్నించారు. జెసిబితో బావికి సమాంతరంగా గోతిని తీయడంతో బావిలో వున్న ఏనుగు తీసిన గోతి గుండా వెలుపలికి వచ్చింది. బయటికి వచ్చిన ఏనుగును అటవీశాఖ అధికారులు అటవీ వైపుకు మళ్ళించారు.



బావిలో పడిన ఏనుగును సురక్షితంగా బయటకు తీయడంతో అటవీశాఖ అధికారులు ఊపిరి పీల్చుకొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కన్జర్వేటర్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ అడవి జంతువులపై దాడులు చేయరాదని, ఆ జంతువుల వల్ల జరిగే నష్టానికి ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏనుగుల వల్ల జరిగే పంట నష్టంను రైతులకు ఆశించిన మేరకు అందిస్తామన్నారు.
ఏనుగుల దాడుల నుండి తమ పంటలను కాపాడటానికి సోలార్ కంచె ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ఈ విషయంపై ఇప్పటికే ప్రభుత్వం వద్ద నివేదికలు వున్నాయని త్వరలో ఈ పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఈ ఏనుగుల గుంపు వల్ల జరిగిన పంట నష్టంను చీఫ్ కన్జర్వేటర్, ఇతర అటవీ శాఖ అధికారులు పరిశీలించారు.

## పరిశ్రమల ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే టాప్‌లో నిలిచి పరిశ్రమలకు అత్యంత ఆకర్షణగల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం ఈ విషయమై స్పందించారు. వచ్చే ఏడాది మార్చిలో విశాఖ వేదికగా నిర్వహించనున్న అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుకు రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన దిగ్గజ సంస్థలే ప్రధాన కార్యకర్తలుగా నిలవనున్నాయని అన్నారు. పారిశ్రామికవేత్తలకు పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ సహకారం ఉన్నప్పుడు కృత్రిమ ప్రచారంతో పనిలేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన దిగ్గజ పారిశ్రామిక వేత్తలు తమ సంతృప్తిని



బాహాటంగానే వ్యక్తం చేశారని అన్నారు. ప్రపంచ నేతలతో భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ 20 సమావేశం మంచి ఫలితాలనిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో 20 దేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని అన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ఒక ముగింపు వస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.



## మౌలిక సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేసే బాధ్యత నాది : నారా లోకేష్

**మంగళగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త :** పేదలకు మంగళగిరి నియోజకవర్గంలో 10వేల ఇళ్ళు నిర్మించి మౌలిక సదుపాయాలు అన్ని పక్కాగా ఏర్పాటుచేసే బాధ్యత తాను తీసుకుంటానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.ఉండవల్లి గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంల టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు.తొలుత పోలకమ్మతల్లి ఆలయంలో నారా లోకేష్ ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం ఉండవల్లిలో బాదుడే బాదుడు కార్యక్రమంలో నారా లోకేష్ మాట్లాడుతూ ప్రధాని రాష్ట్రంలో పర్యటిస్తే సార్,సార్,సార్ కేసులు మాఫీ చేయండి అంటూ ప్రధానిని వేడుకోవడం తప్ప రాష్ట్రం కోసం జగన్‌రెడ్డి సాధించింది ఏమీ లేదని విమర్శించారు.ఎమ్మెల్యే ఆర్కేని మంగళగిరిలో రెండుసార్లు గెలిపిస్తే అభివృద్ధిని గాలికొదిలారు. అవినీతి చేయడంలోనూ నటనలోను బిజిగా ఉన్నారని ఆరోపించారు. 40ఏళ్ళుగా ఇరిగేషన్, అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి గెలిచిన ఏడాదిలో బట్టలు పెట్టి ఇళ్ళ పట్టాలు ఇస్తాను అని హామీ ఇచ్చారు.దేవుడి మాన్యం ప్రాంతంలో 48గంటల్లోనే రోడ్డు వేయించి జంగిల్ క్లీయరెన్స్ చేయిస్తాఅన్నారు.ఉండవల్లి కొండపై గ్రావెల్ దోపిడి జరుగుతుందని,అనుమతి గోరంత దోచింది కొండంత అని వ్యాఖ్యానించారు. అనంతరం నారా లోకేష్ ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను లోకేష్ పరామర్శించారు. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ కట్ చేశారని,ఏడాది నుండి పెన్షన్ రావడం లేదంటూ స్థానిక ఓ వృద్ధురాలు నారా లోకేష్‌వద్ద ఆవేదన వ్యక్తంచేశారు.ఇరిగేషన్ భూముల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని ఎమ్మెల్యే మోసం చేశారని,కనీసం ఇప్పుడు మమ్మల్ని పలకరించడానికి కూడా రావడం లేదంటూ లోకేష్ ఎదుట స్థానికులు బాధను వ్యక్తంచేశారు.అటవీ భూముల్లో ఉన్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని అన్నారు.మూడున్నర ఏళ్ళు అయినా ఏమి నెరవేర్చలేదని స్థానికులు సమస్యలు లోకేష్ ఎదుట ఏకరువు పెట్టారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం. చెత్తపన్ను కట్టాలని వేదిస్తున్నారు. దేవుడి మాన్యం ప్రాంతంలో నివశిస్తున్న వారికి అనేక సమస్యలున్నా అధికారులు కనీసం మావైపు చూడటం లేదంటూ స్థానికులు అంటున్నారు.

# తెలుగు మాతృభాష కావటం గర్వకారణం



**కొల్లిపర,నవంబరు 15 ప్రభాతవార్త:** ఆంధ్రభోజగా కీర్తి గడించిన శ్రీకృష్ణదేవరాయలు చేత ఘనకీర్తి పొందిన తెలుగుభాష మన మాతృభాష కావటం ఎంతో గర్వకారణమని రికార్డు అసిస్టెంటు ముళ్ళపూడి సత్యమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొల్లిపర,తూములూరు, మున్నంగి గ్రామాలలో జరుగుతున్న 55 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను రెండవ రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యమ్మ మాట్లాడుతూ తెలుగుభాషను శ్రీకృష్ణరాయలు దేశభాషలందు తెలుగులెస్సగా కీర్తించటం గర్వంగా చెప్పుకోవచ్చన్నారు.తెలుగును ఇటాలియన్ ఆఫ్ఈస్ట్గా ప్రాచీన కవులు అభివర్ణించటం గొప్ప విషయమన్నారు.విద్యార్థులు గ్రంధాలయంలో ఎంతో విలువైన పుస్తక సంపదను వినియోగించుకొని తెలుగుభాషపై పట్టుసాధించాలన్నారు.నాటి విషయాలను పాఠకులు గ్రంధాలయం లోని పుస్తకాలను చదివి గ్రహించాలన్నారు.కార్యక్రమంలో లైబ్రరియన్లు సుబ్బారావు,బి.నాగసాంబ శివనాయక్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో దోచుకోవటం..దాచుకోవటమే తప్ప రాష్ట్రానికి చేసిందేమీలేదు..!!

**కొల్లిపర,నవంబరు 15 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి కేవలం దోచుకోవటం..దాచుకోవటమే తప్ప రాష్ట్రానికి చేసిందేమీలేదని టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాంబిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో మాత్రం అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు దాటినప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు చెప్పిన మాటలకు వచ్చిన తర్వాత చేసే చేష్టలకు పొంతన లేదన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్రంలో సగం మందికి కూడా అందటం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు 14,15 ఆర్థిక సంఘం నిధులు 9 వేల కోట్ల రూపాయలను కేటాయిస్తే దానిని పంచాయతీలకు చెందకుండా దారి మళ్ళించినట్లు తెలిపారు.అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఎస్సీలకు 9 వేల 950 కోట్లను కేటాయిస్తే వాటిని కూడా దారి మళ్ళించటం ఆశ్చర్యంగా ఉందన్నారు.అక్రమ మద్యం,గంజాయి విషయంలో ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో యువత పూర్తిగా చెడిపోయిందన్నారు.పెట్రోల్,డీజిల్ ధరలు పెరగటంతో ప్రజలపై పెనుభారం పడి సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటంతో వ్యవసాయం దండగగా మారిందన్నారు.రానున్న రోజుల్లో టీడీపీకి పూర్వవైభవాన్ని తీసుకు రావాలన్నారు.సమావేశంలో టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,ఆరిమండ శివనాగమల్లేశ్వరరెడ్డి,కంచర్ల అమృతరాజు,ఆరిమండ వెంకటరెడ్డి,బొంతు చంద్రిక,విప్పల రమేష్‌రెడ్డి,వుయ్యూరు వెంకటరెడ్డి,షేక్ రఫీ,కొల్లి శివరామిరెడ్డి,జొన్నల నాగిరెడ్డి,వల్లభాపురపు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



# సూపర్‌స్టార్ కృష్ణకు నివాళులర్పించిన అభిమానులు



**కొల్లిపర,నవంబరు 15 ప్రభాతవార్త:** సూపర్‌స్టార్ కృష్ణ గుండెపోటుతో మృతి చెందటంతో అభిమాన సంఘ నాయకులు మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో కృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జొన్నల శ్రీనివాసరెడ్డి,కాజా సుబ్బారావు,అవుతు సాంబిరెడ్డి,చిన్నం సుబ్బారావు,షేక్ జిలానీ,మంద్రు రవి,బి.బుజ్జి, ఎ.మోహన్‌రెడ్డి,శివనాయక్,జంగా రవీంద్రరెడ్డి,భీమవరపు వెంకటరెడ్డి,ఆరిమండ ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి ట్యాంక్‌బండ్‌పై 'సూపర్‌స్టార్' విగ్రహాన్ని నెలకొల్పాలి

-'మా' ఏపి వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా





**తెనాలి, నవంబర్ 15, ప్రభాతవార్త :** తెనాలిలో నిర్మాణంలో ఉన్న ట్యాంక్ బండ్‌పై సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌ను 'మా ఏపి' వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా కోరారు. స్థానిక రత్నఫార్చ్యూన్ కళ్యాణ మండపంలో మంగళవారం సూపర్‌స్టార్ కృష్ణ సంతాప సభ జరిగింది. సమావేశానికి మా ఏపి వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అంబటి మధుమోహన్ కృష్ణ మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలో సూపర్ స్టార్ కృష్ణ లాంటి వ్యక్తిత్వం, ఉదారత, నిజాయితీ వేరెవ్వరికి లేదన్నారు. క్రీస్తు శకం లాగ కృష్ణ శకం తెలుగు సినిమా బ్రతికున్నంత కాలం ఉంటుందన్నారు. తొలుత రెండు నిమిషాలు మౌనం పాటించారు. మా ఏపి సభ్యులు కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈదర వెంకట పూర్ణచంద్, ఎడిటర్ వంశీ, నిర్మాతలు పసుపులేటి నాగేశ్వరరావు, మహమ్మద్ రహంతుల్లా, పిచ్చిరెడ్డి, నటులు మిల్టరీ ప్రసాద్, రమణయ్య, పినపాటి సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత పాత్రికేయుడు శ్యామ్ కుటుంబానికి సురేష్‌కుమార్ పరామర్శ



**తెనాలి, నవంబర్ 15, ప్రభాతవార్త :** దళిత జర్నలిస్టుగా కందుల శ్యామ్ ఖ్యాతి ఘడించారని ఆయన మృతి తీరనిలోటని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నేత హార్వెస్ట్ ఇండియా అధినేత డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కందుల శ్యామ్ కుటుంబ సభ్యులను ఆయన మంగళవారం పరామర్శించారు. శ్యామ్ కుటుంబానికి రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. మంచికి మారుపేరుగా నీతి నిజాయితీలతో పని చేసిన శ్యామ్ ఆకస్మిక మరణం తీరనిలోటని అన్నారు. దళిత సంక్షేమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తమనం భూషణం మాట్లాడుతూ దళిత జర్నలిస్టు శ్యామ్ మరణం తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో బాప్టిస్టు చర్చి ప్రెసిడెంట్ మట్లపూడి సైమన్ తదితరులు మాట్లాడారు. అనంతరం నిర్మాణంలో ఉన్న చర్చిని డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు ఆయనకు జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు సుద్దపల్లి నాగరాజు, అత్తోట శ్యామ్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు కొండముది బోసు, కొమ్ము రాయల్, తెనాలి ఆనంద్, కూచిపూడి మోహన్, ఎల్లమాటి నాని, తెనాలి ఆనందకుమార్, తెనాలి నాగరాజు, అత్తోట బెనర్జీ, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

# 'సూపర్‌స్టార్' కృష్ణ మృతి పట్ల 'ఆలపాటి' సంతాపం



**తెనాలి, నవంబర్ 15, ప్రభాతవార్త :** సూపర్‌స్టార్ కృష్ణ మృతి చలన చిత్ర రంగానికి తీరనిలోటని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అఆన్నరు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ 350కు పైగా చిత్రాల్లో నటించి సినీ ప్రియుల హృదయాల్లో సూపర్‌స్టార్‌గా నిలిచారన్నారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, నిర్మాణ సంస్థ అధినేతగా ఆయన చలన చిత్ర రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పౌరాణిక, కుటుంబ, సాంఘీక చిత్రాల్లోను, అల్లూరి సీతారామరాజు వంటి చారిత్రాత్మక పాత్రలు, కౌబాయ్, జేమ్స్ బాండ్ తరహా విభిన్న పాత్రలు పోషించి సినీ ప్రియులను రంజింపజేశారన్నారు. కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ఆలపాటి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈదర పూర్ణచంద్, మహ్మద్ ఖుద్దూస్, రావి సూర్యకిరణ్‌తేజ్, మల్లవరపు విజయ్‌కుమార్, దివి అనిత, తదితర నాయకులు, కృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# 'సూపర్‌స్టార్' మరణం చలనచిత్ర రంగానికి తీరనిలోటు: కేసన



**తెనాలి, నవంబర్ 15, ప్రభాతవార్త :** సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ మరణంపై బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. కృష్ణ మరనం తెలుగు చలన చిత్ర రంగానికి తీరనిలోటన్నారు. నటుడిగా, నిర్మాత, దర్శకుడిగా, నిర్మాణ సంస్థగా ఐదు దశాబ్దాల పాటు కృష్ణ అందించిన సేవలను కేసన గుర్తు చేసుకున్నారు. 350పైగా సినిమాల్లో నటించిన సినీ ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసిన సినీ పరిశ్రమ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. విభిన్న కుటుంబ కథా చిత్రాలతో పాటు ప్రజల్లో సామాజిక స్పృహ కల్పించే సాంఘీక చిత్రాల నటుడిగా కృష్ణ జనాదరణ పొందారన్నారు. అల్లూరి సీతారామరాజు అంటేఇప్పటికీ సూపర్‌స్టార్ కృష్ణ రూపమే మదిలో మెదులుతుందని, అంతగా జనాల్లో గుర్తింపు తెచ్చుకున్నారు.

# 'సూపర్‌స్టార్' మృతి తెనాలి కళారంగానికి తీరనిలోటు



**తెనాలి, నవంబర్ 15, ప్రభాతవార్త :** డేరింగ్, డాషింగ్ డైనమిక్ హీరో సూపర్‌స్టార్ కృష్ణ మృతి సినీ రంగంతో పాటు ప్రత్యేకంగా తెనాలి కళారంగానికి కూడా తీరనిలోటని దర్శకుడు రత్నాకర్ కనపర్తి అన్నారు. పలు సందర్భాల్లో కృష్ణను కలసిన ఆయన కృష్ణతో అనుబంధం ఉందన్నారు. తెనాలి వాసులు గర్వంగా మా తెనాలి వాసి కృష్ణ అని చెపుకుంటారని నేడు ఆయన లేని లోటు తెనాలి ప్రాంత వాసులకు తీర్చలేదనిదన్నారు. కృష్ణ కుటుంబ సఠభ్యులకు రత్నాకర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సీనియర్ కళాకారుడు దివి కోటయ్యకు సత్కారం



**తెనాలి, నవంబర్ 15, ప్రభాతవార్త :** శకపురుషుని శత జయంతి మహోత్స వాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెమ్మసాని ధియేటర్‌లో సంవత్స రం పాటు జరగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలో భాగంగా మంగళవారం భీష్మ చిత్రం ప్రదర్శింపబడినది. ప్రేక్షకులు షుమారు 300మందిపైగానే హాజరయ్యారు. వత జయంతి సత్కారాల పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సీనియర్ కళాకారులు దివి కోటయ్యను తెలుగుదేశం పార్టీ నాయకులు నందిపాటి వెంకట్రావు, కొత్తమాసు రామకృష్ణ, సైకం పార్థసారథి, సయ్యద్ బాజి, షేక్ జిలాని, షేక్ అహ్మద్, దేశబోయిన క్రువేనా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, ఈదర పూర్ణచంద్, అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, గోలి శ్రీనివాసరావు, మందూరి పున్నయ్య, గుర్రం లక్ష్మీనారాయణ, జొన్నాదుల నాగేశ్వరరావు, పూర్ణ, మందరపు శ్రావణ్, కొండమోది రమేష్, నల్లూరి శ్రీనివాస్, డి.శ్రీనివాస్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలి



**దాచేపల్లి,నవంబర్ 15, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జాతీయ గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్థానిక గ్రంధాల యంలో విద్యార్థులచే పుస్తక పఠనం అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యాక్రమంలో గ్రంధాలయాధికారిణి కె.పార్వతీ,హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# సినిమా రంగానికి విశేషసేవలు అందించిన సూపర్‌స్టార్: 'ప్రత్తిపాటి' నివాళి



**చిలకలూరిపేట, నవంబర్15,ప్రభాతవార్త:** సినిమా రంగానికి 5 దశాబ్దాలు విశేషసేవలు సూపర్‌స్టార్ కృష్ణ అందించారని, సినిమారంగానికి ఆయన లేని లోటు తీర్చలేనిదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆయన మరణం పట్ల ప్రత్తిపాటి సంతాపం వెలిబుచ్చారు. నటుడిగా,నిర్మాతగా, దర్శకుడిగా, పద్మాలయ సంస్థ అధినేతగా ఘట్టమనేని కృష్ణ విశేషసేవలు అందించారన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, కృష్ణగారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# అంతర్జాతీయ కుంగ్‌ఫూ పోటీల్లో 'న్యూ మాంక్' విద్యార్థులకు 15 బంగారు పతకాలు




**చిలకలూరిపేట,నవంబర్15,ప్రభాతవార్త:** హైదరాబాద్ విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో కేశవగౌడ్ కరాటే అకాడమీవారు నిర్వహించిన రెండవ అంతర్జాతీయకుంగ్‌ఫూ పోటీలలో చిలకలూరిపేటకు చెందిన న్యూ మాంక్స్ కుంగ్‌ఫూ గ్రాండ్ మాష్టరైన యస్ యం కమాల్‌భాష ఆధ్వర్యంలో 16మంది విద్యార్థులు 3 విభాగాలలో27 పతకాలు సాధించారు. వీటిలో 15 బంగారు పతకాలు, 8 రజకపతకాలు, 4 క్యాంస పతాకలు ఉన్నాయి. పతకాలు సాధించిన వారిలో సీనియర్ బ్లాక్‌బెల్ట్ విభాగంలో యం చరణ్‌తేజ్ గోల్డ్ అండ్ సిల్వర్‌మెడల్, డి మనోజ్ 2 గోల్డ్ మెడల్స్, యన్ విజయ్ గొల్డ్ అండ్ సిల్వర్, పి శ్రీకాంత్ సిల్వర్ పతకాలు సాధించారు. జూనియర్స్ విభాగంలో యస్‌కె అక్రమ్ 2 గోల్డ్ మెడల్స్, జి భావతరణి సిల్వర్‌మెడల్, ఎ తేజేశ్వర్ 2 గోల్డ్ మెడల్స్, ఎ సాయిచరణ్ గోల్డ్ అండ్ సిల్వర్, ఎ జ్ఞానేశ్వర్ సిల్లర్ అండ్‌బ్రాంజి, యన్ షణ్ముకేష్ సిల్వర్ అండ్ బ్రాంజి, వై విజయ్ గోల్డ్, వి తేజశ్రీ 2 గోల్డ్ మెడల్స్, యస్‌కె అమర్ గోల్డ్ అండ్ సిల్వర్, కె జగదీష్ గోల్డ్ అండ్ బ్రాంజి, యన్‌కమలిని గోల్డ్, ఈ హర్ష బ్రాంజి పతకాలు సాధించారు. ప్రధాన శిక్షకుడిగా గ్రాండ్ మాష్టర్ యస్‌యం కమాల్‌భాష, ట్రైనర్లుగా పి శ్రీకాంత్, యం చరణ్‌తేజ, యస్‌కెతాహెద్, యన్ విజయ్, డి మనోజ్‌వలు వ్యవహరించారు. విజేతలను పట్టణ ప్రముఖులు తేళ్ల సుబ్బారావు, రావు సుబ్రహ్మణ్యం , పఠాన్ నమద్‌ఖాన్, నిడమానూరి హనుమంతరావు, అవ్వారు సత్యనారాయణ, మంద్రు రమేష్, జి అంకమ్మరావు తదితరులు అభినందించారు.

# 'సూపర్‌స్టార్' మృతికి ప్రముఖుల సంతాపం



**చిలకలూరిపేటటౌన్,నవంబర్15,ప్రభాతవార్త:** సినీనటులు, దర్శకులు, నిర్మాత సూపర్‌స్టార్ కృష్ణ ఆకస్మికంగా మరణించటం పట్ల చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్‌షేక్ రఫాని సంతాపం వెలిబుచ్చారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సినిమా రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు .వారికుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మున్సిపల్ ఛైర్మన్‌తో పాటు స్టేట్ ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ దరియావలి, వైసిపి నాయకులుషేక్ సుభాని, షేక్ అబ్దుల్లా, శివమణి,కరిముల్లా, మస్తాన్, రహమాన్, బాజీబాబా,యూసఫ్ ఆలీ,తదితరులు నివాళులు అర్పించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**నరసరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తన కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 54 మంది లబ్ధిదారులకు రూ.53 లక్షలను అందజేయడం జరిగిందన్నారు. సిఎం జగన్ 3254 జబ్బులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులకు ఆయన శ్రీకారం చుట్టారని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన జబ్బులకు కూడా కార్పోరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఘనత వైకాపాకే దక్కుతుందన్నారు. బోన్‌మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్‌కు రూ.15 లక్షలు, చిన్నపిల్లల్లో వచ్చే కాక్లియర్ ఇంప్లాంటేషన్ వైద్యం కోసం రూ.12 లక్షలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేదల వైద్యం కోసం ప్రభుత్వం చేస్తున్న సేవలు దేశంలోని ఏ రాష్ట్రంలో చేయడం లేదని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు.

# దివ్యాంగులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ పారితోషికం అందజేత



**చిలకలూరిపేట,నవంబర్15,ప్రభాతవార్త:** దివ్యాంగులకు చేయూత అందించటంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ అండగా ఉంటుందని ఛైర్మన్ జాన్‌సైదా అన్నారు. జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 11వ వార్డు మానుకొండవారిపాలెం లో మంగళవారం 35మంది దివ్యాంగులకు ఒకొక్కరికి రూ 2వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. కల్లి వెంకట వీరారెడ్డి మాట్లాడుతూ జాన్‌సైదా సంపాదించిన దానిలో పేదవారికి,విదా ్యర్ధులకు, దివ్యాంగులకు ఆర్థిక సహయం చేస్తే ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మానుకొండ అక్కిరెడ్డి, రత్నారెడ్డి, వీరనాగిరెడ్డి,కల్లి అంజిరెడ్డి, బైకా వెంకటరెడ్డి, ఎంవి రత్నారెడ్డి, గొంటు శ్రీనివాసరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, బివి రెడ్డి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# 'జనసేన' ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**చిలకలూరిపేట,నవంబర్15,ప్రభాతవార్త:** జనసేన ఆధ్వర్యంలో పట్టణంలోని 26వ వార్డు పరిధిలో పలు కుటుంబాలకు మంగళవారం నిత్యావసర వస్తువులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జనసేన గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ మాట్లాడుతూ గత మూడున్నర సంవత్స రాలుగాజనసేన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు పఠాన్ ఖాదర్‌భాష,మునీర్‌హసన్, లీలా కిషోర్, స్టీల్ అంజి,జగన్, సాయి, మోహన్, మన్నెపులి అయ్యప్పస్వామి నాయుడు,అంజి, అఫ్రోజ్, సీకే హసీనా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్థలంలో ప్రభుత్వ భవనం నిర్మాణమా? : ఎంపిపి 'దేవినేని' సూటిప్రశ్న



**చిలకలూరిపేట,నవంబర్15,ప్రభాతవార్త:** ప్రైవేటు స్థలంలో ప్రభుత్వ బిల్డింగ్ కడతారా అని చిలకలూరిపేట యంపిపి దేవినేని శంకరరావు ప్రశ్నించారు. ప్రత్తిపాటి బొప్పూడి పర్యటనలో ప్రైవేటు స్థలంలో సచివాలయ బిల్డింగ్ కట్టారని మస్తానమ్మ అనే మహిళ చెప్పి ందని చెప్పటం కరెక్ట్ కాదన్నారు. గ్రామంలో పార్టీలకు అతీతంగాసంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆయన వివరించారు. గ్రామ సర్పంచ్ అప్పాపురం రమేష్ మాట్లాడుతూ బొప్పూడి గ్రామంలో మూడున్నర సంవత్సరాల కాలంలో13.30 కోట్ల రూపాయిల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని తెలియచేశారు. గ్రామ సరిహద్దులలో రూ40లక్షలతో నిర్మించిన సచివాలయం, 17లక్షలతోనిర్మించిన హెల్త్ సెంటర్ మీకు కనపడలేదా అని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కారుచోల మీరాబుడే, మాజీ యంపిటిసి అప్పాపురం అమీర్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభం



**చిలకలూరిపేట,నవంబర్15,ప్రభాతవార్త:** పట్టణంలోని శాఖ గ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా రెండవరోజు కార్యక్రమంలో ముఖ్య అతిధిగారోటరి డైరక్టర్ లంకా ఆదినారాయణరెడ్డి పాల్గొని పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం డ్రగ్స్ పై అవగాహన అనే అంశంపై ఆయన మాట్లాడుతూ యువతడ్రగ్స్‌కి బానిస కాకుండా ఉండాలంటే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంధాలయంలో ఎక్కువ సమయం గడపాలని, సమాజంమీద అవగాహన ఎర్పరుచుకోవాలని వివరించారు. అనంతరం విద్యార్థులకు డిబేట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో రోటరీ డైరక్టర్ అలంగార్ మోహన్, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పివి సుబ్బారావు, గ్రంధాలయ ఇంచార్జి యండినాగూర్‌మీరావలి,జి సరోజనీదేవి, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆదనపు వసతులకు కౌన్సిలర్ శంకుస్థాపన



**చిలకలూరిపేట,నవంబర్15,ప్రభాతవార్త:** పట్టణంలోని 10వ వార్డు పరిధిలో ఉన్న మున్సిపల్ పాఠశాలలో నాడూనేడు కార్యక్రమంలో బాగంగా ఆధునిక వసతుల ఏర్పాటుకు మంగళవారం వార్డు కౌన్సిలర్ శంకుస్థాపన చేశారు. పాఠశాలలో గదులలో టైల్స్, మరుగుదొడ్లు, వాటర్‌ట్యాంకు నిర్మాణానికి రూ12 లక్షలు మంజూరుఅయినట్లు ఆయన తెలిపారు. మంత్రి విడదల రజిని ఆదేశాలమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో వార్డు అధ్యక్షుడు షేక్ వలి, వైసిపి నాయకులు షేక్ సైదా, ఆర్‌కె బాజీ, పఠాన్ దౌలత్‌ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాఠశాలలో పుస్తక ప్రదర్శన



**చిలకలూరిపేట,నవంబర్15,ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యా శిక్షణాసంస్థ ఉత్తర్వులమేరకు జాతీయ గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులచే గ్రంధాలయ పుస్తకాలకు బుక్‌కవర్ తయారు చేయటం, బుక్‌మార్క్ తయారుచేయటం చేయించారు. అనంతరం విద్యార్థులందరూ పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె సుద, ఉపాధ్యాయుడు పోటు శ్రీనివాసరావు, ఎ నీలిమ, టి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విప్లవవీరుడు బిర్సాముండాకు ఘననివాళి



**చిలకలూరిపేట,నవంబర్15,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, అడవిజాతి ప్రజలకోసం పోరాటం చేసి వారిలో విప్లవ స్పూర్తిని నింపిన వీరుడు బిర్సా ముండాజయంతిని మంగళవారం ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గిరిజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి శ్రీనునాయక్, సంఘాల నాయకులు బాణావత్ చిననాయక్, గోపినాయక్, నాయి బ్రహ్మణ సంక్షేమసంఘం నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, మురుగుల గోపి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు



**యడ్లపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని శాఖా గ్రంధాలయంలో మంగళవారం గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించటం జరిగిందని గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ తెలిపారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ గ్రామంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం, సెయింట్ అన్స్ హైస్కూల్, లూథరన్ హైస్కూల్, జెడ్పీ హైస్కూల్, జివి అకాడమీ స్కూల్ విద్యార్థులు పాల్గొనటం జరిగిందని, భారత స్వాతంత్ర సమర యోదులు లేదా భారతీయ సంస్కృతి పై చిత్రలేఖనం పోటీలను నిర్వహించటం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రంధాలయంలో విద్యార్థుల కోసం పుస్తక ప్రదర్శన నిర్వహించటం జరిగందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వంశీ, ఎ సంజీవరావు, కె నాగమణి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# ఐపిఎల్‌కోసం ఏడుగురిని వదిలేసిన సీఎస్కే

**చెన్నై:** ఐపిఎల్ వేలానికి ముందు చెన్నైసూపర్‌కింగ్స్ ముగ్గురు ఓవర్సీస్ ఆటగాళ్లతోపాటు నలుగురు దేశీయ ఆటగాళ్లను విడుదలచేసింది. చాలా ఏళ్లుగా చెన్నైజట్టులోభాగంగా ఉన్న ఐపిఎల్‌లో లీడింగ్ వికెట్ టేకర్ అయిన వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డ్వేన్‌బ్రావోను వేలంలోకి వదిలేసిన సిఎస్కే ఆడమ్‌మిల్నే, ఇంగ్లిష్ బౌలర్ క్రిస్ జోర్డాన్‌లనుసైతం వదిలేసింది. దేశీయ ఆటగాళ్ల జగదీషన్, సిహరినిషాంత్, కెభగత్‌వర్మ, కెఎం ఆసిఫ్‌లను చెన్నై విడుదలచేయగా టీమిండియా క్రికెటర్ రాబిన్ ఊతప్ప రిటైర్ అయ్యాడు.

గతసీజన్‌లో కెప్టెన్‌గా నియమితుడయి తర్వాత మళ్లీ ధోనీకే నాయకత్వ పగ్గాలు వదిలేసిన రవీంద్రజడేజాను కూడా సిఎస్కే విడుదల చేస్తుందని భావించగా సిఎస్కే రిటైన్‌చేసుకుంది.

ఆతడితోపాటు కెప్టెన్‌ధోనీ తెలుగు క్రికెటర్ అంబటి రాంబాబు, రుతురాజ్ గైక్వాడ్, మొయిన్ ఆలీ, దీపక్ చాహర్, మిచెల్‌శాంటర్న్, శివమ్‌దూబే, డేవాన్ కాన్వే, డ్వెయిన్‌ప్రిటోరియస్ మహీష్ తీక్షణ, ప్రశాంత్ సోలంకి, ముఖేష్ చౌదరి, సిమ్రజీత్‌సింగ్, తుషార్‌దేశ్‌పాండే, రాజ్‌వర్ధన్ మంగర్‌కేకర్, మతీష పతీరన, సుభరన్షుసేనాపతిని చెన్నైసూపర్‌కింగ్స్ రిటైన్‌చేసుకుంది. ఏడుగురు క్రికెటర్లను వదిలేసాక చెన్నై పర్సులో 20.45కోట్లు ఉన్నాయి. అంతకుముందు సామ్‌కర్రన్ చెన్నై తరపున ఆడగా ఐపిఎల్ 2021లో గాయం కారణంగా వదిలేసాడు. ఈ సారి ఆతడిని సిఎస్కే దక్కించుకుంటుందని భావించారు.

అయితే ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ క్రికెటర్‌ను దక్కించుకోడం సిస్కేకు కష్టంగా మారుతోంది. ఇక ఐపిఎల్ 2023కి కెప్టెన్‌గా ధోనీ వ్యవహరిస్తాడని సిఎస్కే వెల్లడించింది. తర్వాత టి20ల్లో టీమిండియా బాధ్యతలను ధోనీకి బిసిసిఐ అప్పగిస్తుందని ప్రచారం జరుగుతోంది.

# బిసిసిఐకి ఎంఎస్‌ధోనీ సేవలు!

## టి20 ఫార్మాట్‌కు వాడుకోవాలని పెద్దల యోచన



**న్యూఢిల్లీ:** ఐసిసిట్రోఫీకోసం భారత్ సుదీర్ఘ నిరీక్షణ కొనసాగుతోంది. చివరిసారిగా ధోనీ నాయకత్వంలో 2013లో ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్ ఆ తర్వాత మళ్లీ విజేతగా రాలేదు. 2014 టి20 ప్రపంచఫైనల్‌లోఓడిన భారత్ 2015 వన్డే వరల్డ్‌కప్, 2016 టి20 వరల్డ్‌కప్‌లలో సెమీస్ చేరినా ఫలితం లేకపోయింది. 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లోఓడిన టీమిండియా 2019 వన్డే వరల్డ్‌కప్‌లో సెమీస్‌తో సరిపెట్టుకుంది. 2021లో వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌ఫైనల్‌లో ఓడినభారత్ ఈ ఏడాది టి20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లో ఇంటిదారిపట్టింది. అత్యంత దారుణంగా పది వికెట్లతేడాతో భారత్ ఓటమి చవిచూసింది. ఈ ఓటమిని సీరియస్‌గా భావిస్తున్న బిసిసిఐ టి20 జట్లలో జట్టు కూర్పు, ఆటగాళ్ల ఎంపికపరంగా ధోనీ సాయం తీసుకుంటుందని తెలుస్తోంది. భారత క్రికెట్‌లో ధోనీకి దీర్ఘకాలిక బాధ్యతలను అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. మూడు ఫార్మాట్లలోను జట్టుబాధ్యతలను చూడటం హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కు కష్టం అవుతోంది. కోచింగ్ బాధ్యతలను విభజించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. టి20 ఫార్మాట్‌లో ధోనీ సేవలను వాడుకోవాలనియోచిస్తోంది. భారతక్రికెట్‌ప్రమాణాలను మెరుగుపరచ్చడంకోసం ధోనీ స్కిల్స్‌ను వాడుకోవాలని బిసిసిఐ భావిస్తోందని క్రికెట్ వర్గాల్లో కూడా ప్రచారం ఉంది. టి20 క్రికెట్ డైరెక్టర్‌గా ధోనీకి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ఈ ఏడాది టి20 ప్రపంచకప్ సమయంలో బిసిసిఐధోనీని మెంటార్‌గా నియమించింది. తాత్కాలికమే కావడంతో పెద్దఫలితం రాలేదు. యుఎఇలో జరిగిన టి20 ప్రపంచకప్‌లో భారత్ తొలిరౌండ్‌లోనే ఇంటిముఖంపట్టింది. దీనితో టి20జట్టును తీర్చిదిద్దడంలో ధోనీకి పెద్దబాధ్యతలే ఇవ్వాలని బిసిసిఐ యోచిస్తోంది. ఐపిఎల్ 2023తర్వాత ధోనీ క్రికెట్‌నుంచి పూర్తిగా రిటైరన అయ్యే అవకాశం ఉంది. ధోనీ అనుభవాన్ని సవ్యరీతిలో వాడుకోవాలని నిర్ణయించింది. టి20 బాధ్యతలను బిసిసిఐ ధోనీకి అప్పగిస్తే ఆఫార్మాట్‌కోసం ఆతడు ప్రత్యేకంగా ఆటగాళ్లను తీర్చిదిద్దే అవకాశం ఉంది. నవంబరు చివరివారంలో జరిగే బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఈ నిర్ణయం తీసుకుంటారని అంచనా.



## భారత్ సిరీస్‌కు ఇద్దరిని తప్పించిన న్యూజిలాండ్

**వెల్లింగ్టన్:** టి20 ప్రపంచకప్‌లో సెమీస్‌లోనే ఓటమి పాలయిన న్యూజిలాండ్ భారత్‌తో టి20 సిరీస్‌కోసం కొత్తజట్టును ప్రకటించింది.సీనియర్ బైలర్‌ట్రెంట్ బౌల్ట్‌తోపాటు మార్టిన్‌గుప్తిల్‌ను సైతం టీమిండియాతో సిరీస్‌కు పక్కనపెట్టింది. ఆగస్టులో బౌల్ట్ న్యూజిలాండ్‌క్రికెట్‌తోసెంట్రల్ కాంట్రాక్టునుంచి తప్పుకున్నాడు. కుటుంబంతో ఎక్కువ సమయంకోసం ఆతడు తప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. భారత్‌లోసిరీస్‌కోసం న్యూజిలాండ్‌బోర్డు ఆతడిని ఎంపికచేయలేదు. గుప్తిల్ భవిష్యత్తుపైనా అనుమానాలున్నాయి. టి20 ప్రపంచకప్‌లో ఉన్నప్పటికీ ఒక్కమ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. ఆతడికి బదులు ఫిన్ ఆలెన్‌కు న్యూజిలాండ్ పాధాన్యం ఇచ్చింది. సెంట్రల్ లేదా డొమెస్టిక్‌కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు కివీస్‌కోచ్ గ్యారీ స్టీడ్‌తెలిపాడు. వచ్చే ఏడాదిజరిగే వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఇతరులకు కూడా ఛాన్స్ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలిపాడు. భారత్‌సిరీస్‌కు ఎంపికచేయనంతమాత్రాన గుప్తిల్ కెరీర్‌ముగిసినట్లు కాదన్నాడు. వన్డేసిరీస్‌కోసం కివీస్ సెలక్టర్లు ఫాస్ట్‌బౌలర్లు ఆడమ్ మిల్నేను ఎంపికచేసారు. గాయాలతో కైల్ జెమీసన్, బెన్‌సీర్స్‌ను ఎంపికచేయలేదు. త్వరలో పెళ్లిపీటలెక్కుతున్న జిమ్మీనీషమ్ భారత్‌తోమూడో వన్డేకు దూరం అవుతాడు. ఆస్థానంలో ఆల్‌రౌండర్ హెన్రీ నికోల్స్‌ను చివరి వన్డేకు ఎంపికచేసారు. టి20 జట్టులో కేనేవిలియమ్సన్‌తోపాటు ఫిన్ అలెన్, మిచెల్‌బ్రాస్‌వెల్, డేవాన్ కాన్వే, లాకీ పెర్గుసన్, డారెల్ మిచెల్, ఆడమ్ మిల్నే,జిమ్మీనీషమ్, గ్లెన్‌ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, టిమ్‌సౌథీ, ఇష్ సోధీ, బ్లెయిర్ టిక్నర్‌లు ఉంటారు. ఇక వన్డే జట్టులో ఈజట్టులో ఉన్నవారికితోడు టామ్ లాథమ్, మ్యాథ్ హెన్రీలను ఎంపికచేసింది.

## టీమ్‌కెప్టెన్‌ను వేలానికి రిలీజ్‌చేసిన సన్‌రైజర్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 వేలానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ తన కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను ఫ్రాంచైజీ వేలంలోకి వదిలేసింది. కేన్‌తోపాటు గత ఐసపిఎల్ మెగా వేలంలో భారీ ధరకు కొనుగోలుచేసిన వెస్టిండీస్ హిట్టర్ నికోలస్ పూరన్, రొమేరియో షెపర్డ్‌ను కూడా సన్‌రైజర్స్ వదిలేసింది. విలియమ్సన్ న్యూజిలాండ్ కెప్టెన్ కాగా పూరన్ వెస్టిండీస్ కెప్టెన్. గత ఐపిఎల్ వేలానికిముందు సన్‌రైజర్స్ రూ.14 కోట్లకు కేన్‌ను రిటైన్‌చేసుకుంది.

ఐపిఎల్ మెగా వేలానికి ముందు మాజీ కెప్టెన్ అనేక సీజన్లలో సన్‌రైజర్స్ బ్యాటింగ్ విభాగానికి వెన్నెముకగా నిలిచిన డేవిడ్ వార్నర్‌ణు మేనేజ్‌మెంట్ విడుదలచేసింది. వార్నర్‌ఫామ్‌లో లేకపోవడంతో ఐపిఎల్ 2021 సెకాండాఫ్‌లో ఫ్రాంచైజీ ఆతడిని బెంచ్‌కే పరిమితంచేసింది. వార్నర్‌ను వేలానికి విడుదలచేసి ఆతడిప్లేస్‌లో విలియమ్సన్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసింది.రషీద్‌ఖాన్‌ను కూడా సన్‌రైజర్స్ విడుదలచేసింది. వార్నర్‌స్థానంలో నికొలస్‌పూరన్‌ను రూ.10.75 కోట్లభారీ ధరకు, షెపర్డ్‌ను రూ.7.75కోట్లకు కొనుగోలుచేసింది.

అయితే వార్నర్‌ను ఢిల్లీ కేపిటల్స్ కేవలం 6.25 కోట్లకే దక్కించుకుంది. అయితే కెప్టెన్ విలియమ్సన్ అంత టచ్‌లో లేడు. కెప్టెన్‌గా రాణించలేదు. టి20 కప్‌లో కూడా దూకుడు లేదు. దీనితో విలియమ్సన్ ఆటతీరుపై సన్‌రైజర్స్ సందేహాలు వ్యక్తంచేస్తూ ఆతడిని వేలంలోకి రిలీజ్‌చేసేసింది.



# ఐపిఎల్‌నుంచి రిటైర్ కానున్న కీరన్‌పోలార్డ్

## ముంబయి ఇండియన్స్‌తో చర్చిస్తానంటున్న కరీబియన్‌క్రికెటర్

**ముంబయి:** ఐపిఎల్ 2023 మినీవేలానికి ముందు అవసరం లేని ఆటగాళ్లను రిలీజ్‌చేసేందుకుఫ్రాంచైజీలు కసరత్తులు ప్రారంభించాయి. కెకెఆర్ లాంటి ఫ్రాంచైజీలు ఇప్పటికే ట్రేడ్‌విధానంలో శార్ధూల్‌ఠాకూర్‌సహా ముగ్గురు కీలక ఆటగాళ్లను కొనుగోలుచేసింది. ముంబయి ఇండియన్స్ తమ కీలక ఆటగాడు కీరన్‌పోలార్డ్‌ను రిలీజ్‌చేయాలనిచూస్తోంది అంతకుముందు పోలార్డ్ ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. ముంబయి ఇండియన్స్‌తో చర్చించాక తాను రిటైర్ అవ్వాలనుకుంటున్నట్లు చెప్పాడు. తాను ఎప్పటికీ ముంబయి ఇండియన్స్ ఆటగాడినేనని ఎప్పటికీ మరోజట్టులోకి వెళ్లి ముంబయి జట్టుపై ఆడబోనని కరీబియన్ క్రికెటర్ ఉద్వేగంగా సోషల్‌మీడియాలోపోస్టులుపెట్టాడు. ఐపిఎల్‌లో ముంబైజట్టు బ్యాటింగ్‌కోచ్‌గా యుఎఇలీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్‌లో ఆటగాడిగా బాధ్యతలుస్వీకరించేందుకు అంగీకరించానని వెస్టిండీస్‌క్రికెటర్ తెలిపాడు. ఆటగాడినుంచి కోచ్‌గా మారబోతున్న తాను కొత్తప్రయాణంకోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపాడు. ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్ జట్టుకు 13 సీజన్లపాటు పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నాడు. కీరన్‌పోలార్డ్‌ను ముంబయి ఇండియన్స్ గత సీజన్‌కుముందునిర్వహించిన వేలంలో రూ.6 కోట్లకు రిటైన్‌చేసుకుంది. ఐపిఎల్ 2022 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్ 144 పరుగులుమాత్రమేచేసాడు. పోలార్డ్‌తో గ్రౌండ్‌లోను వెలుపలా కూడా తమకు ఎంతో అనుబంధం ఉందని నీతా అంబాని అన్నారు. ముంబయి ఇండియన్స్ ఐదు టైటిళ్ల గెలవడంలో ఛాంపియన్స్ లీగ్‌ట్రోఫీలు గెలవడంలో ఆతడు కీలకపాత్రపోషించాడు. ఫీల్డ్‌లో ముంబై తరపున ఆతడి మ్యాచజిక్ మిస్సవుతామన్న ఆమె ఆతడు ఎంఐ ఎమిరేట్స్ తరపున కొనసాడం ముంబయి ఇండియన్స్‌కు బ్యాటింగ్‌కోచ్‌గా రావడం ఆనందంగా ఉందన్నారు. 2010నుంచి ముంబయి ఇండియన్స్‌లో పోలార్డ్‌కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# రిఫండ్లపై ఎయిరిండియాకు అమెరికా షాక్

**వాషింగ్టన్, నవంబరు 15:** కరోనా సమయంలో రద్దైన విమానాలకు సంబంధించిన టిక్కెట్ రిఫండ్ల విషయంలో భారత్‌కు చెందిన దిగ్గజ విమానయాన సంస్థ ఎయిరిండియా పై అగ్రరాజ్యం అమెరికా అసహనం వ్యక్తం చేసింది. 121.5 మిలియన్ డాలర్లు అంటే రూ.988 కోట్లు రిఫండ్లతో పాటు చెల్లింపు ఆలస్యానికి గానూ 1.4 మిలియన్ డాలర్ల అంటే రూ.11 కోట్లు జరిమానా కట్టాలంటూ ఎయిరిండియాను ఆదేశించింది. సాధారణంగా అమెరికా రవాణా విభాగ రిఫండ్ పాలసీ, ఎయిరిండియా విధానాలకు భిన్నంగా ఉంటుంది. ఎయిర్‌లైన్లు తమ విమానాలను రద్దు చేయడం లేదా విమాన సమయాల్లో మార్పులు చేసినప్పుడు, ప్రయాణికుల టిక్కెట్లను చట్టబద్ధంగా రీఫండ్ చేయాల్సి ఉంటుంది. అంతాకాకుండా, ఓచర్ల రూపంలో ఇవ్వడానికి వీలుండదు. కరోనా మహమ్మారి సమయంలో అమెరికాకు వెళ్లివచ్చే పలు విమానాలను ఎయిరిండియా రద్దు చేసింది. దీంతో ఆ విమాన టిక్కెట్ల రిఫండ్ విషయమై ప్రయాణికులు అమెరికా రవాణా విభాగానికి ఫిర్యాదులు చేశారు. దీంతో ఆ ఫిర్యాదులను పరిష్కరించి రీఫండ్లు ఇవ్వాలని అగ్రరాజ్య అధికారులు విమానయాన సంస్థను కోరారు. అప్పటికి ఎయిరిండియా ఇంకా టాటా చేతుల్లోకి వెళ్లలేదు. అయితే ఈ రిఫండ్ల విషయంలో ఎయిరిండియా అలసత్వం ప్రదర్శించిందని అమెరికా అధికారులు ఆరోపించారు.



రిఫండ్ ఫిర్యాదుల్లో సగం ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ సంస్థ 100 రోజులకుపైగా సమయం తీసుకుందని దర్యాప్తులో తేలింది. అంతే కాకుండా ఆ ప్రక్రియకు సంబంధించిన ఎలాంటి సమాచారాన్ని ఎయిరిండియా అప్‌డేట్ చేయలేదని సమాచారం. ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్ల మొత్తం 121.5 మిలియన్ డాలర్లతో పాటు 1.4 మిలియన్ డాలర్ల జరిమానా కట్టాలని ఎయిరిండియాను ఆదేశించింది.

# 9 బ్యాంకులకు ఆర్‌బిఐ రూ.12 లక్షలు ఫైన్



**న్యూఢిల్లీ, నవంబరు 15:** దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకులను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎల్లప్పుడూ ఒక కన్ను వేసి ఉంచుతుంది. నిబంధనలు పాటించని బ్యాంకులపై కొరడా ఝుళిపిస్తోంది. ఆ బ్యాంకుపై వెంటనే చర్య తీసుకుంటోంది. ఈ సారి 9 బ్యాంకులపై ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. వివిధ బ్యాంకింగ్ నిబంధలను ఉల్లంఘించినందుకు గానూ 9 సహకార బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సుమారు రూ.12 లక్షల వరకు జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ విడుదల చేసిన ప్రత్యేక ప్రకటనల్లో పేర్కొంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బెర్హంపుర్ సహకారి అర్బన్ బ్యాంకుపై రూ.3.10 లక్షలు, మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జనతా సహకరి బ్యాంకుపై రూ.2.5 లక్షలు, గుజరాత్‌లోని శాంత్రంపూర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌పై రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఇది కాకుండా జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పర్యాడిట్, మధ్యప్రదేశ్, జంషెడ్‌పూర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, జార్ఖండ్ మరియు రేణుకా నాగ్రిక్ సహకరి బ్యాంకు, ఛత్తీస్‌గఢ్‌లు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా విధించింది. దీనితో పాటు మధ్యప్రదేశ్‌లోని కృష్ణా మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, ఒడిశాలోని కేంద్రపారా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌లకు ఒక్కొక్కరికి రూ.50వేలు జరిమానా విధించబడింది. దీంతోపాటు గుజరాత్‌లోని నవనగర్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు రూ.25వేలు జరిమానా విధించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నుంచి దాదాపు చివరి అరగంట వరకు తీవ్ర ఒడుదుడుకుల్లో కొనసాగిన సూచీలు ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడే గరిష్టాల వద్ద ముగిశాయి. గత వారపు భారీ లాభాల నేపథ్యంలో కొనసాగిన లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు స్వస్తిపలికి చివరికి కొనుగోళ్లవైపు మళ్లారు. సెన్సెక్స్ చివరికి 248.84 పాయింట్లు పెరిగి 61,872.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 74.25 పాయింట్లు పెరిగి 18,403.40 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, డాక్టర్‌రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకీ వంటి షేర్లు నష్టపోయాయి. ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరు 6శాతానికిపైగా పెరిగి రూ.295.35 పాయింట్లు పెరిగి యేడాది గరిష్టానికి చేరింది. గత ఐదు నెలల్లో ఈ షేరు 100 శాతం పెరిగింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో అపోలో టైర్స్ ఆదాయం, ఎబిటాలో రెండంకెల వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేరు ఈ రోజు 4.43 శాతం పెరిగి రూ.298 వద్ద స్థిరపడింది. ఎన్‌డిటివిలో 26శాతం అదనపు వాటా కొనుగోలుకు అదానీ గ్రూప్ ప్రకటించిన ఓపెన్ ఆఫర్‌కు సెబి ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఎన్‌డిటివి షేరు మంగళవారం 4.99శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్‌ని తాకి రూ.383.05 వద్ద స్థిరపడింది.

# పేటిఎం సక్సెస్ స్టోరీ షురూ: విజయ్ శేఖర్

**ముంబై, నవంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పేటిఎం షేర్ల విషయంలో లాభాల కంటే నష్టాలనే ఎక్కువగా చవిచూశారు. వరుసగా అనేక త్రైమాసికాలుగా నష్టాలను చవిచూస్తున్న పేటిఎం స్థిరమైన క్షీణతను మాత్రమే చూస్తోంది. గత సంవత్సరం నవంబరులో ఐపిఒగా మార్కెట్లోకి రూ.2080-2150 ధరకు స్టాక్ ఇష్యూఅయింది. మంగళవారం పేటిఎం షేర్లు స్వల్పంగా నష్టపోయి రూ.629.65 వద్ద ట్రేడయింది. అయితే ఈ స్టాక్ సోమవారం ఎన్ఎస్ఇలో 1.04శాతం పెరిగి రూ.638.55 వద్ద ముగిసింది. యేడాది గరిష్ట ధర రూ.1,955 వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.510.05గా ఉంది. ఈ యేడాది ఇప్పటి వరకు షేరు ధర రూ.51.17శాతం పడిపోయింది. గత 3 నెలల్లో 18.87శాతం క్షీణించగా, ఒక నెల కాలంలో 6.27శాతం క్షీణతను చూసింది. ఇదిలా ఉండగా, కంపెనీ పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉందని పేటిఎం ఛైర్మన్ విజయ్ శేఖర్ శర్మ తెలిపారు. కంపెనీకి ప్రస్తుతం తగినంత నగదు నిల్వలు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. కంపెనీ లాభదాయకత, స్కేలబిలిటీ, ఆర్థిక సేవల్లో తన ప్రయాణాన్ని ప్రారంభించిందని శర్మ అన్నారు. దీనిపై తాను ఉత్సాహంగా ఉన్నానని ఆయన వెల్లడించారు. ఇటీవలి త్రైమాసికాల్లో స్థిరంగా బలమైన ఆపరేటింగ్ పరపతి, ఎబిటా నష్టాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు లాభదాయకమైన కంపెనీగా అవతరించే దశకు చేరుకుందని స్పష్టం చేశారు. వచ్చే యేడాది కంపెనీ ప్రయాణం సానుకూలంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పేటిఎం గతవారం తన రెండవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. ఇందులో తన ఏకీకృత నికర నష్టాన్ని రూ.571 కోట్లుగా వెల్లడించింది. జూన్ త్రైమాసికంలోనూ రూ.644.4 కోట్ల నష్టాన్ని చవిచూసింది. కంపెనీ ఆదాయం గతేడాది కంటే 76శాతం పెరిగి రూ.1914 కోట్లకు చేరుకుంది. ఈక్రమంలో నష్టాలు క్రమంగా తగ్గించుకుంటూ కంపెనీ లాభాల్లోకి వెళుతోంది. పేటిఎం క్రెడిట్ మార్కెట్ల మంచి అభివృద్ధి జరుగుతోందని, దాని భవిష్యత్తుపై తనకు నమ్మకం ఉందని శర్మ వెల్లడించారు.



డిజిటలైజేషన్ వేగం పుంజుకోవడం కంపెనీకి కలిసొచ్చే అంశంగా ఉంది. ప్రస్తుతం క్రమంగా తగ్గుతున్న కంపెనీ నష్టాలు అనేక మంది ఇన్వెస్టర్లలో ఆసక్తి పెరుగుతోంది. రానున్న కాలంలో కంపెనీ లాభాల బాట పడుతుందని పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతోంది. తదనుగుణంగా కంపెనీ తన కార్యకలాపాలను నిరంతరం మెరుగుపరుస్తోందని శర్మ చెప్పారు.

# వాణిజ్యం

## మస్క్‌తో వాదనకు దిగిన ఇంజినీర్ ఔట్


**వాషింగ్టన్, నవంబరు 15:** తాను ఏం చేసినా ట్విట్టర్ ఉద్యోగులు తనను ఎదురు ప్రశ్నించకూడదని ఆ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ భావిస్తున్నారు. తనకు ఎదురు మాట్లాడితే ట్విట్టర్లో ఉద్యోగం కోల్పోవాల్సిందే అని స్పష్టం చేస్తున్నారు. ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్న వెంటనే సంస్థలో పలువురు కీలక వ్యక్తులను తొలగించిన ఆయన తాజాగా ఓ ప్రముఖ ఇంజినీర్‌పై వేటు వేశారు. ట్విట్టర్‌లో తనతో వాదించిన ఇంజినీర్ ఎరిక్ ఫ్రోన్‌హోఫర్‌ను తొలగించినట్లు మస్క్ ప్రకటించారు. ముందుగా పలువురిపై మస్క్ వేటు వేసిన జాబితాలో ఎరిక్ లేడు. కానీ ట్విట్టర్‌లో మస్క్‌తో వాదించినందుకు అతను ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఆదివారం పలు దేశాల్లో ట్విట్టర్ సర్వీసులు నెమ్మదించడంపై క్షమాపణలు చెబుతూ మస్క్ ట్వీట్‌చేశారు. ట్విట్టర్ యాప్ పనితీరు సరిగ్గా లేదని వివరణ ఇచ్చారు. కొద్దిసేపటికే దీన్ని ఎరిక్ రీట్వీట్ చేశాడు. మస్క్ వివరణను తప్పుబట్టాడు. తాను ఆండ్రాయిడ్ కోసం ట్విట్టర్‌లో 6 సంవత్సరాలపైనే పనిచేశానని, మస్క్ దానిపై నిందలు వేయడం తప్పు అని పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ విషయంలో ఇద్దరి మధ్య ట్విట్టర్‌లో గొడవ నడించింది. ట్విట్టర్ ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలపై ఇద్దరూ వాదించుకున్నారు. ఒక సమయంలో ఎరిక్ స్పందనపై కోపోద్రిక్తుడైన మస్క్, ట్విట్టర్ ఆదివారం పనితీరు గురించి అడిగారు. 'ఆండ్రాయిడ్‌లో ట్విట్టర్ చాలా నెమ్మదిగా ఉంది. దాన్ని పరిష్కరించడానికి మీరు ఏం చేశారు?' అని ప్రశ్నించారు. ఈ సంభాషణ మూడు గంటల పాటు కొనసాగింది. వరుస ట్వీట్ల తర్వాత, ఫ్రోన్‌హోఫర్‌ను తొలగించినట్లు మస్క్ ప్రకటించారు. అతను మస్క్ ట్వీట్‌కు సెల్యూటింగ్ ఎమోజీతో రిప్లై ఇచ్చాడు. 41 యేళ్ల ఫ్రోన్‌హోఫర్ ట్విట్టర్‌లో 8 సంవత్సరాలుగా ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. సంస్థతో తన అనుబంధం ఇంత ఆకస్మికంగా ముగిసిందని అంగీకరించడం చాలా కష్టంగా ఉందని చెప్పాడు.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, నవంబరు 15:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం మంగళవారం భారీగా పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.290, 24 క్యారెట్ల బంగారం ధర రూ.320 మేర పెరుగుదల కనిపించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.49,400, 24క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.53,890లకు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110గా నమోదైంది. లక్నోలో 22 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110, కోయంబత్తూరులో 22 క్యారెట్లు రూ.49,400, 24క్యారెట్లు రూ.53,890, మధురైలో 22 క్యారెట్లు రూ.49,400, 24 క్యారెట్లు రూ.53,890, విజయవాడలో 22 క్యారెట్లు

నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్ల ధర రూ.52,960లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,600, 24 క్యారెట్లు రూ.53,010, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్ల ధర రూ.52,960, తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960గా ఉంది. పుణెలో 22క్యారెట్ల బంగారం ధర రూ.48,580, 24 క్యారెట్లు రూ.53,040, వడోదలో 22 క్యారెట్లు రూ.48,580, 24 క్యారెట్లు రూ.53,040, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్లు రూ.48,600, 24 క్యారెట్లు రూ.53,010, జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,700, 24 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110లుగా



రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960 మేర నమోదైంది. విశాఖపట్నంలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.48,500, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.52,960లుగా నమోదయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14